RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 309 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఫిబ్రవరి, 13, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ప్రజలు పని చేయడానికి సిద్ధంగా లేరు

- ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరికాదు
- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



(తెలంగాణ పత్రిక బ్యూరో)
ఢిల్లీ, ఫిబ్రవరి12:
ప్రభుత్వం అందించే ఉచిత సౌకర్యాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచితాలను ప్రకటించే పద్ధతిని కోర్టు ఖండించింది. ప్రభుత్వం నుంచి ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదని కోర్టు పేర్కొంది. ఈ వ్యాఖ్యలను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం చేసింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన వ్యక్తుల ఆశ్రయం కల్పించే కేసును ధర్మాసనం విచారిస్తోంది. దురదృష్టవశాత్తు,ఈ ఉచిత సౌకర్యాల కారణంగా ప్రజలు పని చేయడానికి సిద్ధంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. ఏ పని చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం సరైనదే. కానీ,ఉచితాల ద్వారా వారిని దేశ అభివృద్ధిలో భాగమయ్యేలా చేయగలుగుతున్నారా? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరికాదు, అని బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌ల బెంచ్ పేర్కొంది.

## ప్రధాని మోడి విదేశీ పర్యటన
# ఉగ్రదాడి బెదిరింపు కాల్..!



ముంబయి : ప్రధానమంత్రి మోడీ ప్రయాణించే విమానంలో ఉగ్రదాడి జరగొచ్చని కాల్ వచ్చింది. ఈ బెదిరింపులతో అప్రమత్తమైన ముంబయి పోలీసు సిబ్బంది కాల్ చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. చివరకు అది ఫేక్ కాల్ అని, అతడి మతిస్థిమితం సరిగ్గాలేదని గుర్తించారు. భారత ప్రధానమంత్రి మోడి గత సోమవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయలుదేరారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్న ఆయన నేడు అమెరికాకు బయలుదేరనున్నారు.
అక్కడ రెండు రోజులు పర్యటించనున్నారు. అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఆయన ప్రయాణించే విమానాన్ని లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడి జరగొచ్చని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు తెలిపారు.
ముంబయి పోలీసులు మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీన ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చిందని అన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న మోడీ ప్రయాణించే వి మానంపై ఉగ్రవాదులు దాడి జరగొచ్చునని అవతలి వ్యక్తి బెదిరించారని తెలి పారు, సమాచారంలో ఉన్న తీవ్రత దఅష్యా తాము వెంటనే ఇతర దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేశామన్నారు. కాల్ చేసిన వ్యక్తి ఎవరనే దానిపై దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. దర్యాప్తు అనంతరం ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గుర్తించి వెంటనే అతడిని అరెస్టు చేశామని తెలిపారు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా తెలుస్తోందని చెప్పారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని వివరించారు.



## స్థానిక సంస్థలకు రేవంత్
# కసరత్తు

### సీనియర్లకు ప్రాధాన్యం... వీహెచ్‌కు కీలక పదవి..?

హైదరాబాద్, ఫిబ్రవరి,12,తెలంగాణ పత్రిక : సీఎంరేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది.



# వేసవికి ముందే భానుడి భగభగలు

హైదరాబాద్, ఫిబ్రవరి,12,తెలంగాణ పత్రిక : వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటు న్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు.

## అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

ఆచార్య సత్యేంద్ర కుమార్ మృతి చెందినట్లు ధృవీకరణ...

అయోధ్య,నవంబర్12 : అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్‌ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ డిఎస్పీ గంగాధర్
# ఎమ్మెల్సీ పోటీ నుంచి విరమణ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12: మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన మేడారం
# చిన్నజాతర..
## భారీగా తరలివస్తున్న భక్తులు..!

(తెలంగాణ పత్రిక బ్యూరో ) మేడారం ఫిబ్రవరి12: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మల మినీ జాతర (ఫిబ్రవరి12) ప్రారంభమైంది. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ చిన్నజాతర ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు జరుగుతుంది. సాధారణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం మహాజాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరగా నిర్వహిస్తారు. మినీ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభిస్తారు.
గురువారం మండమెలిగే పూజలు, శుక్రవారం భక్తుల మొక్కుల చెల్లింపు,శనివారం చిన్నజాతర నిర్వహిస్తారు. మినీజాతర కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.5.30కోట్లు కేటాయించింది. నాలుగు రోజులు జరుగనున్న జాతరలో భక్తుల సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



పోలీసులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది వెయ్యి మందికి పైగా విధుల్లో పాల్గొంటున్నారు.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది
# ఒంటరి పోరాటమే

### బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం: మమతా బెనర్జీ

కోల్‌కతా,నవంబర్12: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణ మూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈవిషయం వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు ఢిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటువల్లే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ ఢిల్లీలో విమర్శిం చారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనేఉందని వ్యాఖ్యానించారు.



భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్ట్రాల్లోఅధికారం లోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని,ఇండియా కూటమికిమమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు.

# తపాలా శాఖలో భారీగా ఉద్యోగాలు..!

### ఎలాంటి రాత పరీక్ష లేకుండానే పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలు..!

(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి12: దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి తాజాగా ఇండియా పోస్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 21,413 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఖాళీలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు.ఈ పోస్టుల భర్తీకి ఎలాంటి రాత పరీక్ష లేకుండానే,పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ఈ నియామకాలు చేపడతారు. ఈపోస్టులకు ఎంపికైనవారు బ్రాంచ్‌పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ హెూదాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం ఖాళీల్లో తెలంగాణలో 519 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తే సరిపోతుంది. వీటితో పాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు గానూ ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ఏబీపీఎం/డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరైనా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అయితే మ్యాథ్స్, ఇంగ్లిష్, స్థానిక భాష తప్పని సరిగా సబ్జెక్టులుగా చదివి ఉండాలి. వీరికి కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలి.సైకిల్ తొక్కటం కూడా వచ్చి ఉండాలి. అభ్యర్థుల 18 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో మార్చి 3, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌ఉమెన్‌లకు మాత్రం ఎలాంటి ఫీజు చెల్లింపులు ఉండవు.ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉండదు.కేవలం పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే నియామకాలు చేపడతారు. ఎంపికైన వారికి నెలకు బీపీఎం పోస్టులకైతే రూ. 12000 నుంచి రూ.29,380, ఏబీపీఎం/డాక్ సేవక్ పోస్టులకు రూ.10000 నుంచి రూ. 24,470 వరకు జీతంగా చెల్లిస్తారు.ఎంపికైన వా రిని ఖాళీగా ఉన్న బ్రాంచీలు, హెూదా ఆధారంగా ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.



## ప్రజా సమస్యల పరిష్కార కోసం,ప్రజాస్వామిక హక్కుల కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.సిపిఐ ఎంఎల్

–న్యూడెమోక్రసీ నేత అవునూరి మధు

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 12( తెలంగాణ పత్రిక) ఆరు గ్యారెంటీ రాములు కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజాస్వామిక హక్కుల కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు పిలుపునిచ్చారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కేంద్రంలో రైటర్ బస్తీలోని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ ముఖ్యుల సమావేశం న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం కామ్రేడ్ మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇంటింటా సౌభాగ్యం ఇందిరమ్మ ఇల్లు అంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు పథకం గాని,అర్హులైన పేదవారికి రేషన్ కార్డుల పంపిణి గాని చేయలేదని వారి విమర్శించారు. ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో ప్రశ్నించే వారిని ఉపా కేసులతో అక్రమ అరెస్టుల పేరుతో నిర్బంధిస్తుందని అరెస్టులు చేస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదనివారు విమర్శించారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌలు రైతులకు 15000 ఇస్తామని ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయడం లేదని పండించిన పంటకు గిట్టుబాటు ధర బోనస్ ఇస్తామని చెప్పి వాటిని పట్టించుకున్న ఊసే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రియంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్లు మొత్తం కాలేజీలలోనే యాజమాన్యం పెట్టుకుని విద్యార్థులను వేధిస్తున్నారని, లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంతో అనేకమంది నిరుద్యోగులు లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకుంటే ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం వలన ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మరోపక్క మహిళలకు గ్యాస్ పథకం గృహ లక్ష్మీ పథకం మహాలక్ష్మి లాంటి పథకాలు



పెట్టి ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదని వారు విమర్శించారు. తెలంగాణ కోసం కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారులకు భూమి ఇస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలో ముందు వరుసలో నిలబడ్డ మీడియా మిత్రులకు ఇంటి స్థలము ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని పట్టించుకోవడంలేదని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో నిరంతరం ప్రజల తరఫున నీడమొక్రసి పోరాడుతూనే ఉంటుందని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని కార్మికులు కర్షకులు మేధావులు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కే ఉమర్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ కోశాధికారి మల్లికార్జున్ రావు,ప్రగశీల మహిళా సంఘం( పిఒడబ్ల్యు) జిల్లా నాయకురాలు జె.మంజుల,జిల్లా,డివిజన్‌స్థాయి నాయకులు అలీముద్దీన్,మారుతి రావు,సురేష్,రమేష్,సంధ్య,రాములు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించ డానికి గ్రామస్తులు సహకరించాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన గౌరవరం గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని, ఆన్లైన్ మోసాల బారినకూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.



గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## విచ్చలవిడి మద్యం అమ్మకాలను నియంత్రించాలి

### మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి డిమాండ్



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం బెల్ట్ షాపులు యదేచ్చగా ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు, జోరుగా జరుగుతున్నాయని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి అన్నారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ కొత్త కాలనీలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. మద్యం విచ్చలవిడిగా లభించడం వలన గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు మద్యానికి బానిసై అనేక కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా నష్టం జరుగుతుందని ఆమెఆవేదన చెందారు. గ్యాంగ్ వార్లు అల్లర్లు అనేక అగత్యాలకుమద్యమే ప్రధాన కారణమని కానీ అధికారులు దాన్ని ప్రోత్సహించటం ప్రజల పట్ల ఉన్న నిబద్ధత ఎంతో ప్రజలకు అర్థమవుతుందని ఆమె పేర్కొన్నారు. డబ్బు సంపాదన టార్గెట్ల మోజులో పడి వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నారని యువతను చెడు మార్గం వైపు తీసుకెళ్లడానికి కారణం ఈ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆమె మండిపడ్డారు. మద్యం గల్లి గల్లి లో ఏరులై పారిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక వ్యవస్థను పతనం చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుమీద కూడా వేల రూపాయలు వసూలు చేయడం దారుణమని ఆమె పేర్కొన్నారు . గల్లీ కో బెల్ట్ షాపు పెట్టి యువతను మద్యం మత్తులో ఉంచి మరల డ్రంక్ అండ్ డ్రైవ్ పేరు మీద వసూలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బండ్లను కూడా సీజ్ చేస్తూ కోర్టుకు తరలిస్తున్నారని చిన్నాచితక కుటుంబాలు దీనివలన వీధిన పడుతున్నాయని మద్యం అమ్మే బడ సిండికేట్ వ్యాపారస్తులు మాత్రం కోట్లు కూడా పెట్టుకుంటే అది తాగిన మధ్యతరగతి కుటుంబాలు మాత్రం చిన్నాభిన్నం అవుతున్నాయని ఆమె ఆవేదన చెందారు. పేద మధ్యతరగతి కుటుంబాలతో ఈ ప్రభుత్వాలు ఆటలాడుతున్నాయని ఉపాధి చూపించడం చేతకాక యువతను మద్యం మత్తులో ఉంచి ప్రభుత్వం సొమ్ము చేసుకుంటుందని ఆ మే ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం టెండర్లు గిరిజనుల పేరు మీద ఉంటే అగ్రవర్ణ పెత్తందారి వర్గాలు గిరిజనులకు ఆశపెట్టి బినామీలు రాజ్యమేలుతున్నారని అధికారులు ఉండి కూడా గుడ్డిగా వ్యవహరించడం సరైన విధానం కాదని ఆమె హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి బినామీలు మద్యం వ్యాపారం చేస్తున్నారని వారి పైన తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం బెల్ట్ షాపుల వలన అనేకమంది గిరిజన యువకులు పేద మధ్యతరగతి కుటుంబాల నిమ్న కులాల వారు అనేక యాక్సిడెంట్లకు గురై మృతి చెందుతున్నారని అలాగే కొట్లాటలు దుమ్మిలు మహిళలపై అఘాయిత్యాలు అరాచకాలకు కారణం ఈ మద్యం బెల్ట్ షాప్ లేనని దీనిని అరికట్టే బాధ్యత స్థానిక అధికారులు దేనని వారు కూడా నోరు మెత్తపకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని ఆమె తెలిపారు. వ్యవస్థను సర్వనాశనం చేసేది ఈ ప్రభుత్వం స్థానిక అధికారులేనని తక్షణమే మద్యం బెల్టషాపులను రద్దుచేసి భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో యువకులకు ఉపాధి రంగాల్లో శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని స్థానిక అధికారులను ఆమె కోరారు.

## అంతర్జాతీయ స్థాయిలో కరాటేపోటీలో సత్తా చాటిన బేబీ మూన్ విద్యార్థి






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి12): ఖమ్మం నగరంలోని స్థానిక బేబీ మూన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మోదుగు అభిషేక్ అనే విద్యార్థి ఫిబ్రవరి 9వ తేదీన ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2025 వారు హైదరాబాదులోలాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగోవ అంతర్జాతీయ స్థాయి కరాటే క్యుమిటి విభాగంలో పాల్గొని తన ప్రతిభను చాటి గోల్డ్ మెడల్ సాధించి ప్రపంచ స్థాయిలో ఔరా అనిపించేలా చేశాడు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సభా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ మొక్కై వంగనిదే మానై వంగునా అన్నట్లుగా పువ్వు పుట్టగానే పరిమళించు చందాన బాల్యం నుంచే పిల్లల్లో అంతర్లీనంగా దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికి తీసే విషయంలో ఉపాధ్యాయులు కంటే తల్లిదండ్రుల పాత్ర ప్రముఖంగా ఉంటుందని తెలిపారు గత 46 సంవత్సరాలుగా మా పాఠశాల సుదీర్ఘ విద్యా ప్రయాణంలో ఎందరో ప్రతిభా వంతులైన విద్యార్థులను వివిధ రంగాలలో స్థిరపడేలా బాల్యం నుంచే వారిలో అంతర్లీనంగా దాగివున్న ప్రతిభను వెలికి తీయటంలో మా ఉపాధ్యాయులు ఎంతో ప్రావిణ్యతను కలిగి ఉన్నారని దానికి మేమెంతో గర్విస్తున్నామన్నారు . పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ బేబిమూన్ విద్యా సంస్థలో ప్రాథమిక తరగతుల నుండే అనుభవజ్ఞులైన అపారమైన ప్రతిభా ఈపాఠవాలు కలిగి ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన తో పాటుగా వారిలో నిద్రాణమై ఉన్న శక్తి యుక్తులను వెలికి తీసి వాటిని సానబెట్టే క్రమంలో ఎంతో నైపుణ్యం కలిగి ఉన్నారన్నారు వారిలో ఉన్న కళలు చిత్రలేఖనం సృజనాత్మకత సామాజిక అంశాల పట్ల చక్కని అవగాహన కలిగిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీ అవగాహన మన దేశ సంప్రదాయ ఆచారాలు మానవతా విలువలు సాహిత్య అభిరుచిని కలిగిస్తూ ఇలా పలు అంశాలలో తర్ఫీదునిస్తూ నైతికంగా వారిని బలపరుస్తూ ఈ దేశానికి గొప్ప భావి భారత పౌరులు తయారు చేయడంలో ఎంతో శ్రమిస్తున్నామని తెలిపారు బాల్యం నుంచే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దుతున్న తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న గారు అభినందించారు భవిష్యత్తులో ఇలాంటి విజయాలను మరెన్నో సాధించి పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి ఈ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మనసారా ఆశీర్వదించారు . ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు విద్యార్థిని అభినందించారు .

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్.టి.ఐ చైర్మన్ శ్రీ రాజా రాఘవ రాజు కిరణ్ కుమార్ వర్మ నియామకం

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి.12 ములుగు జిల్లా వెంకటాపురం మండలం జమీందారు వంశస్థులైన కిరణ్ కుమార్ వర్మ కు బుధవారం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్.టి.ఐ చైర్మన్ పదవికి. నియమితులయ్యారు. మాజీ మంత్రివర్యులు సంబాని చంద్రశేఖర్, డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య వారి ఆశీస్సులతో ఏఐసీసీ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మనోజ్ సింగ్, , తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ వారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ వారి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. కిరణ్ కుమార్ వర్మ ఈ యొక్క నియామకాన్ని హర్షిస్తూ భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య అభినందిస్తూ ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవికుమార్, అడబాల వెంకటేశ్వరరావు, తంబళ్ల వెంకటేశ్వరరావు కొమనపల్లి ఆదినారాయణ, భద్రాచలం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నాని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం మరియు భద్రాచలం, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కోయిల మల్లికార్జున్ యాసం. రమేష్, తోకల అంజి, సురేష్, హాయ్ మధు,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.







## లక్ష డబ్బులు వేల గొంతుకుల కార్యక్రమం రాజధాని నడి బొడ్డున ఏ క్షణమైనా జరగొచ్చు

### మాదిగ జాతి నాయకులారా డప్పులతో సన్నద్ధం కావాలి.- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు . మాదిగ పిలుపునిచ్చారు

కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం, లక్ష డప్పుల వేల గొంతు కుల కార్యక్రమం ఏ క్షణమైనా హైదరాబాదు నడ్డి బొడ్డున జరగొచ్చు, అందుగ్గాను భద్రాది జిల్లాలో ఉన్న ప్రతి మాదిగ జాతి బిడ్డ కూడా ఇంటికొక డప్పుకు భుజాన్ని వేసుకొని, బయలుదేరారని పిలుపునిచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల ఎంకన్న మాదిగ, గౌరవ అధ్యక్షులు, కొత్తపెల్లి సోమయ్య మాదిగ, జిల్లా కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ, చంగల గుర్నాథం మాదిగ, దాసరి సారధి మాదిగ, గంగపురి



శీను మాదిగ, ఐక్యవేద నాయకులు వేల్పుల భాస్కర్ మాదిగ, కాకా టి బాబు మాదిగ, కనకం సూరి మాదిగ తదితరులు పాల్గొన్నారు,

## అంగరంగ వైభవంగా విశ్వేశ్వర స్వామి కళ్యాణం



హుజురాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట లో 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికళ్యాణము వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా నిర్వహించారు.ఆలయ ట్రస్టీయులు కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించడం జరిగింది.భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమాన్ని కొండూరు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో కళ్యాణము మరియు మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగింది.అదేవి ధంగా తేదీ 14.02.25 శుక్రవారం రోజున అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి ఊరేగింపు చిన్నరథంలో జమ్మికుంట పురవీధుల మీదుగా తపస్వి డాన్స్ అకాడమీ శ్వేతా బృందం మరియు భవాని భజన మండలి జమ్మికుంట వారిచే కోలాటాలు మరియు నాట్యాలతో ఊరేగింపు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నపూర్ణ సేవాసమితి వారు తెలపడం జరిగింది.

## సిపిఐ పార్టీ 2025 సభ్యత నమోదు కార్యక్రమం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ార్టీ ముఖ్యంగా కార్మికులకు మరియు కర్షకులకు బడుగు బలహీన వర్గాల కోసం 100 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తూ శ్రామికుల కోసం కర్షకుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ ఈ కార్యక్రమమును సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డి.జి సాయిల్ గౌడ్ మరియు జిల్లా సహాయ కార్యదర్శిలు జి దామోదర్ రెడ్డి ఉమా మహేష్ లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీరు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు జరుపుకోవడం భారతదేశంలోనే మొట్టమొదటి పార్టీని అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్యంగా కార్మికులకు మరియు కర్షకులకు బడుగు బలహీన వర్గాల కోసం 100 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తూ శ్రామికుల కోసం కర్షకుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ 100 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కోసం



వారి హక్కుల కోసం పోరాటాలు నిరంతరం చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు వి.బి బాలరాజ్, కే ప్రమీల. సిహెచ్ మాధవి. కే మహాలక్ష్మి, బి ఐలయ్య, బాపరాజు, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, ఉప్పలయ్య,, మహేశ్వరి, జ్యోతి, నీలిమ, , అండాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాలకవర్గ అధ్యక్షుల పదవీకాలం పొడిగించండి



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 12,తెలంగాణ పత్రిక.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ సహకార సంఘముల పాలకవర్గ పదవీ కాలము పొడిగించుటకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల పాలకవర్గము లేఖను రాసి పంపారు. అధ్యక్షులుగా గతఐదు సంవత్సరములు సంఘ ముల ఆర్థిక అభివృద్ధి, రైతుల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి సంక్షేమ మునకు విరివిగా కృషి చేయుచున్నాము ఇట్టి అభివృద్ధి ఇంకను కొనసాగ వలసి ఉన్నది ఈసమయంలోమా పదవి కాలము పూర్తి కావలసి ఉన్నందున శ్రేయస్సును దృష్టి లొ ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ పథకములను వెంటనే చేయుటకు మా పదవి కాలము ను పొడగించవలసిందిగా కోరుచున్నామని రైతుల కోసం అహర్నిశలు మేము కష్టపడి మా యొక్క శక్తి మేరకు కృషిచేసి రాష్ట్ర ప్రభుత్వం అందించే హామీలను రైతులకు అందించే దిశగా పని చేస్తామని,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 57 సహకార సంఘముల అధ్యక్షులుగా హామీ ఇస్తున్నామని లేఖను రాసి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు.

# సంపాదకీయం

## సామ్రాజ్యవాదం, మతతత్వంపై పోరాడిన గాంధీజీ...

సామ్రాజ్యవాదం, మతతత్వంపై జీవిత కాలమంతా పోరాడిన గాంధీజీ ఓ మతోన్మాది చేతిలో 77 సంవత్సరాల క్రితం బలి అయ్యాడు. విదేశీ బంధనాల నుండి దేశాన్ని విముక్తి చేయాలని, మత సామరస్యాన్ని కాపాడుకోవాలని దృఢంగా నిర్ణయించుకున్న మహనీయుడాయన. జాతీయోద్యమంలో మతోన్మాదాన్ని పెంచి పోషించింది సామ్రాజ్యవాదం, ఆ సామ్రాజ్యవాదాన్ని చివరి వరకు బలపరచింది మతోన్మాదం. ఈ రెండూ పరస్పర పోషకాలుగా బలపడుతూ వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టులు, సంఘ సంస్కరణవాదులు, పూలే- అంబేద్కరిస్టులు పోరాడుతూ వచ్చారు. నాడు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో నాటిన మత విద్వేష విష బీజాలు నేడు మహావృక్షాలుగా దేశమంతటా విస్తరించి, సామ్రాజ్యవాద అనుకూల కార్పొరేట్ ఆర్థిక విధానాలతో, మతోన్మాద విచ్ఛిన్నకర చర్యలతో కోట్ల మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. జాతీయోద్యమంలో ప్రజల ఐక్యతను చీల్చడానికి, నేడు ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి మతోన్మాదాన్ని ఒక పదునైన ఆయుధంగా వాడుకుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. నాడు స్వాతంత్ర్యం కోసం, నేడు ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం, నాడు మత సామరస్యం కోసం, నేడు లౌకికతత్వ కోసం%ౌ% కార్పొరేట్ శక్తులకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే గాంధీజీకి నిజమైన నివాళి. గాంధీజీ రాజకీయాల్లో అత్యుత్తమ నైతిక విలువలను పాటించాడు. అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శమూర్తి. రైతు, కార్మిక సమస్యలపై ప్రత్యక్షంగా ఉద్యమాలు నడిపి అనుభవం నుండి నేర్చుకున్న ఆచరణవాది. జాతీయోద్యమంలో ప్రజల పాత్రను గుర్తించి అందుకు అనుగుణంగా పిలుపులను ఇచ్చిన ప్రజా నాయకుడు. తనకు తాను నిత్యం మార్పు చెందుతూ మహాత్ముడిగా ఎదిగాడు. పౌర హక్కుల రక్షణ పట్ల ఆయన అకుంఠిత దీక్షతో కృషి చేశాడు. కుల వివక్షను, మత విద్వేషాలను తనదైన అవగాహనతో నిష్కపటంగా వ్యతిరేకిస్తూ అందులో ప్రజలను భాగస్వాములను చేయగలిగిన భారతీయుడు. మతాన్ని విశ్వసిస్తూనే, సర్వ మత సమానత్వాన్ని చాటి చెప్పిన మానవతా వాది. మతతత్వం ఏ రూపంలో వున్నా అది ప్రజల ఐక్యతకు, దేశ భద్రతకు పెద్ద ప్రమాదం అని గాంధీజీ దేశ ప్రజలను హెచ్చరించాడు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న సామ్రాజ్యవాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్న మతోన్మాదాన్ని గుర్తించి ఈ రెండూ పరస్పర పోషకాలని, మతం రాజకీయాల్లోకి జొరబడకూడదని భావించాడు. ఆయనలో వున్న పరిమితులకు ఆయన వర్గ దృక్పథం కారణమేకానీ వ్యక్తిగా మహోన్నతుడే. 1905 బెంగాల్ విభజన మత విభజనకు తోడ్పడుతుందని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భావించింది. కానీ అందుకు భిన్నంగా బెంగాల్ ఐక్యత కోసం మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పెద్ద ఉద్యమం దేశమంతటా సాగింది. అనేక నిర్బంధ చర్యలు చేపట్టినా బ్రిటీష్ వారు అనుకున్నట్లు బెంగాల్ విభజన చేయలేకపోయారు. పెరుగుతున్న స్వాతంత్ర్య పోరాటాన్ని కేవలం నిర్బంధ చర్యలతోనే అణచివేయలేమని పాలకులు గుర్తించారు. హిందూ, ముస్లింల మధ్య విభజన తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం ముస్లింలకు ఒక రాజకీయ సంస్థ వుండాలని కాంగ్రెస్‌కు పోటీగా 1906 డిసెంబరులో ముస్లిం లీగును ఏర్పాటు చేశారు. మింటో-మార్లే సంస్కరణల పేరుతో మొట్టమొదట సారి ముస్లింలకు మత ప్రాతిపదికన నియోజక వర్గాల ప్రతిపాదన తెచ్చారు. జాతీయ కాంగ్రెస్‌లో మదన్ మోహన్ మాలవీయ, లాలా లజపతిరాయ్, స్వామి శ్రద్ధానంద, డా॥ మూంజే వంటి వారు హిందువులను ప్రత్యేకంగా మత ప్రాతిపదికన సంఘటితపరచాలన్న వైఖరిని చేపట్టారు. ఇది 1913లో హిందూ మహాసభ 1925లో ఆరెస్సెస్ ఏర్పడడానికి కారణమైంది. హిందూ, ముస్లిం మత సంస్థల పట్ల బ్రిటీష్ ప్రభుత్వం అవకాశవాదంతో వ్యవహరించి ప్రజల మధ్య ఐక్యతను చీల్చే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మోతీలాల్ నెహ్రూ హిందూ వ్యతిరేకి అని, ఇస్లాం అభిమాని అని, ఆవు మాంసం తింటాడని హిందూ మహాసభ సభ్యులు ఒకవైపు నిందా ప్రచారం చేయగా, మరోవైపు హిందువుల రాజ్యం స్థాపించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, ముస్లింలను అణచివేస్తుందని ముస్లింలీగు నాయకులు ప్రచారం చేశారు. ఇవి చేసిన దుష్ప్రచారాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, పుకార్లతో 192-27 మధ్య కాలంలో ఉత్తర భారత దేశంలోని 112 పెద్ద మత ఘర్షణలు జరిగాయి. ఈ పరిస్థితుల్లో రష్యాలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పడడం జాతీయోద్యమానికి కొత్త ఊపునిచ్చింది. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల, ప్రజల రోజువారీ సమస్యలు, సామాజిక అణచివేత, వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు మతతత్వాన్ని వెనక్కు నెట్టగలిగాయి. గాంధీ 1869 అక్టోబరు 2వ తేదీన గుజరాత్ లోని పోర్‌బందర్‌లో జన్మించాడు. సముద్ర ప్రయాణం చేయరాదనే కుల కట్టుబాట్లను ధిక్కరించి 1888లో బొంబాయి నుండి ఇంగ్లాండు వెళ్లి చదువుకున్నాడు. టాల్‌స్టాయ్ రచనలతో ప్రేరేపితుడయ్యాడు. బారిష్టరు పూర్తి చేసిన తర్వాత ఓ కేసు వాదించడం కోసం దక్షిణాఫ్రికా వెళ్లి అక్కడి జాతి వివక్షకు గురయి, భారతీయులు, నల్లజాతి పౌరులు పడుతున్న బాధలకు చలించి ఆందోళనల్లో పాల్గొన్నాడు. సత్యాగ్రహం అనే కొత్త తరహా ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. 'దక్షిణాఫ్రికాలో అనేక విషయాలు నేర్చుకున్నాను. సత్యం అనేది మహా వృక్షం. మనం దాన్ని ఎంతగా పోషిస్తే అది అంతగా ఫలాలు అందిస్తుంది' అని 'జనంతో ఏమైనా పని చేయించాలంటే ముందు మనకు ఎంతో ఓర్పు, సహనం ఉండాలి' అనే నాయకత్వ లక్షణాన్ని సంతరించుకున్నాడు. గోపాలకృష్ణ గోఖలే ద్వారా గాంధీ భారత రాజకీయాలను, సమస్యలను అర్థం చేసుకునే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రజల నుండి నేర్చుకోవడానికి ప్రజల దగ్గరకే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. బీహార్‌లోని అత్యంత వెనుకబడిన చంపారన్ జిల్లాలో బ్రిటీష్ వారి ఒత్తిడి కారణంగా నీలిమందు వంటి వాణిజ్య పంటలు పండించే రైతుల పక్షాన 1917లో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యాడు. 1918లో అహమ్మదాబా ద్‌లో మిల్లు కార్మికులకు, యజమానులకు పేరు మారు మూల గ్రామాలలో కూడా ప్రచారం పొందడం ఆశ్చర్యంగా వుంది. ఎవరతడు, ఏం చేస్తాడనేది ఎవరికీ తెలియదు. కానీ అతడొక మహాత్ముడు, సాధువు, ఒక పండితుడు అని ప్రజలు భావిస్తున్నారని' 1921లో అలహాబాద్ జిల్లాలోని రైతు ఉద్యమంపై విచారణ చేసిన బ్రిటీష్ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో పత్రికల ప్రాధాన్యతను గుర్తించి నవ జీవన్, యంగ్ ఇండియా అనే పత్రికలను స్థాపించాడు. ఆయన నిర్వహించిన ఐదు ప్రధానమైన ప్రజా ఉద్యమాల్లో మూడు పౌర హక్కులకు సంబంధించినవే. 1922 జనవరిలో 'యంగ్ ఇండియా' పత్రికలో 'వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు మనకుండాలి. మన ప్రాణాలను పణంగా పెట్టయినా ఈ ప్రాథమిక హక్కులను కాపాడుకోవాలి' అని రాశాడు. గాంధీ ఏ హక్కుల కోసం తన జీవిత కాలం పోరాడాడో వాటికే నేడు ప్రమాదం ఏర్పడింది. స్వాతంత్ర్యం అంటే పరిపూర్ణమైన వ్యక్తి వికాసానికి అవకాశం వుండడమేనన్నారు.

# ప్రభుత్వమే. ఇస్త్రీ షాప్ షెడ్లు నిర్మించాలి ఇస్త్రీస్థలాలకు రక్షణ కల్పించాలి

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 12( తెలంగాణ పత్రిక) భద్రాద్రి జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు. ముదిగొండ రాంబాబు డిమాండ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కమిటీ సమావేశం దురిశెట్టి నాగేశ్వరరావు రజక ఇంటి వద్ద పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నంద్యాల వెంకటేశ్వర్లు యాదగిరి అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాల్వంచ పట్టణంలో సుమారు వెయ్యి రజక కుటుంబాలు పై ఉన్నవని వీటిలో సుమారు 300 కుటుంబాలు ఇస్త్రీ మీద ఆధారపడి ఉంటున్నాయని 200 కుటుంబాలు ఇండ్లలో చాకిరీ చేసుకుంటూ జీవిస్తున్నారని, రజకులు పట్నంలో అనేక రకాల సమస్యలతో సతమవుతవుతున్నారని, సంఘంగా పాల్వంచ కమిటీ వీరి సమస్య మీద పని చేయాలనుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఈ నెల24-2-2025 సోమవారం ఉదయం 10 గంటలకి పాల్వంచ కలెక్టరేట్ హాజరుకావాలని గ్రీవెన్స్ లో డిమాండ్ చేయాలని దరఖాస్తు చేయాలని అన్నారు, 1.ప్రతి ఇస్త్రీ చేసే రజకుడికి ఇస్త్రీ స్థలం క్రమబద్ధీకరణ చేయాలని, 2.ఒక షెడ్డు నిర్మాణం పట్టే స్థలం ఇవ్వాలని ఆ షెడ్ కు ఉచిత కరెంట్ మీటర్ కల్పించాలని, 3.దూరప్రాంతాల నుంచి బట్టలు తీసుకొచ్చుకోవటానికి మోపెడ్ వాహనాన్ని సౌకర్యాన్ని కల్పించాలని, 4. పాల్వంచ ఒక పారిశ్రామిక ప్రాంతమని పరిశ్రమలో పనిచేసే వారికి ప్రభుత్వం ఏ విధంగా అయితే సౌకర్యాలు కల్పిస్తుందో రజకులు చేసే పని కూడా ఆ పారిశ్రామిక లో పనిలో భాగమేనని. ఇక్కడ ఉన్నత అధికారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. 6.అదేవిధంగా పాల్వంచ పట్టణ రజకులపై జరిగే దాడులు,



దౌర్జన్యాలు, అత్యాచారాలను, అకృత్యాలపై,,ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. 7వృత్తి పని చేసే ప్రతి రజకుడికి 6 గ్యారంటీలు పథకాలు ఎటువంటి షరతులు లేకుండా అవకాశం కల్పించాలని. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెలలో జరిగే కలెక్టరేట్ గ్రీవెన్స్ కి.ఇస్త్రీపనిచేసే రజకులు ఇండ్ల పని చేసే మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొని ఇస్త్రీ చేసేస్థలాలను క్రమబద్ధీకరణ చేస్తూషెడ్లునిర్మించాలని,కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని,కోరుకున్నా రు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదాల సంఘం జిల్లా ట్రెజరర్,దురిశెట్టి నాగేశ్వరరావు,రామ తులసి,, శ్రావణి,హరినాద్,రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు పాల్వంచ పట్టణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నంద్యాల వెంకటేశ్వర్లు.

తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ హరీష్ రాజ్

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించినారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల పైన ఆరాధిసినారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు జాతీయ ఆరోగ్య మిషన్ మరియు సమయపాలన పాటించడం వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని గదులను శుభ్రంగా ఉంచాలని వైద్యాధికారి గదిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యుల వివరములు వైద్య సిబ్బంది వివరములు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క మ్యాప్ను ఉంచాలని స్త్రీ పురుషుల వార్డులు వేరువేరుగా ఉంచాలని వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఉపయోగించే వ్యాక్సిన్ క్యారియర్లను సరిగా ఉంచుకోవాలని పాడైన వస్తువులను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో నిర్ణయించి తీసివేయాలని ఆదేశించినారు అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ కోసము తయారు చేయాలని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలం ఉన్నందున పచ్చదనం పరిశుభ్రత ఏర్పాటు చేసుకోవాలని ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలోనే ఉన్న క్వార్టర్లను వారం రోజు లోపల శుభ్రం చేయించాలని ఆదేశించినారు డిప్యూటీ వైద్యాధికారి బెల్లంపల్లి గారితో సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు ప్రతిరోజు ఈ ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలు పైన వివరములు అందజేయాలని మరియు అన్ని కార్యక్రమాలు ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



నిరుపయోగంగా ఉన్న ఆపరేషన్ థియేటర్ ను సందర్శించి ఆగ్రామ్ వ్యక్తం చేసినాడు మూడు రోజుల లోపల ఆపరేషన్ థియేటర్ ను తయారు చేయాలని స్టాఫ్ నర్స్ లో ఉన్నందున డెలివర్లు చేయాలని ఆదేశించినారు వారం రోజుల్లో కల అన్ని శుభ్రతలు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేసినారు అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని వైద్య సిబ్బందిని మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మందమర్రి బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి మరియు వెంకట సాయి స్టాఫ్ నర్సులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

### -టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఇపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్ అధ్యక్షతన బుధవారం నంగునూరు మండలం ఖాతా, ఘణపూర్, కొండంరాజుపల్లి, గట్ల మల్యాల, సంతోష్ నగర్ గ్రామపంచాయతీ లకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయించినా కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం గట్లమల్యాల, నూతన గ్రామపంచాయతి సంతోష్ నగర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, బండారి రాజు, ఇస్కిల్ల అనిల్, మ్యాకల భాస్కర్ యాదవ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్, సాగర్, కరెడ్ల వెంకట్ రెడ్డి, భాను, రవి, రాగుల మైసయ్య, పంగ శేఖర్ రెడ్డి, మహబూబ్, రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గట్ల మల్యాల గ్రామ శాఖ అధ్యక్షునిగా మోటం మల్లేశ్ గౌడ్, ఉపాధ్యక్షునిగా ఎర్ర రమేశ్, సంతోష్ నగర్ గ్రామ అధ్యక్షునిగా దండ్ల కొంరెల్లి, ఉపాధ్యక్షునిగా దండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# బిసి లకు స్థానిక సంస్థల్లో 42 శాతం కేటాయిస్తూ చట్టం చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ

కొత్తగూడెం కురిమెళ్ళ శంకర్ 12 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక) ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకి కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ లో జాతీయ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అవలంబిస్తున్న విధానాలను ఖండిస్తూ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని కనబరచాలని తెలియజేశారు గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తే బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ తప్పించుకోవడానికి అనేక మార్గాలను వెతుకుచున్నట్లుగా ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు సంవత్సన్నారా కాలంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే జనాభా బీసీ కులగనలను చేయలేదు బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ ఓసిల జనాభాను ఎక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు తగ్గించే విధంగా కుట్రపన్నిన విధానాన్ని బీసీ సమాజం చూస్తోందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా కురిమెల్ల శంకర్ ఈ రాష్ట్రంలో ఓసిల జనాభాను పెంచి చూపిస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని రాష్ట్రంలో సగభాగం జనాభా ఉన్న బీసీలకు బీసీ సబ్ ప్లాన్ ప్రకటించాలని రెక్టిఫై చేసి సరి చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కాడని ఇవాళ బీసీలను జనాభా తక్కువ చేసి చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు గండి కొట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఇదే పద్ధతి కొనసాగిస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందని ప్రభుత్వాన్ని పెద్దవా చేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమలాపురం సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్ జిల్లా నాయకులు కాసోజు రామాచారి తదితరులు ప్రసంగించారు

# ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు.. మెదక్ డీఈవో రాధా కిషన్



( తెలంగాణ పత్రిక రేగోడు) ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్ప వని మెదక్ డిఇఓ రాధా కిషన్ అన్నారు . బుధవారం మెదక్ డీఈవో రాధా కిషన్ రేగోడు ఉన్నంత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజర్ రిజిస్టర్ను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలని బడి సమయపాలనను పాటించాలని సూచించారు హాజరు వేసుకుని బయట తిరుగుతు సొంత పనులు చూసుకుంటే చర్యలు తప్పవు అన్నారు, బడి వేళల సమయంలో ఉపాధ్యాయులందరూ బడిలో ఉండాలని అన్నారు . కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సుదర్శన్ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ , సిఆర్పి సంతోష్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 12):బుధవారం నాడు అయ్యప్ప మందిరంలో సదాశివపేట మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ తనయుడు సాయి తేజ స్వామికి మండలం దీక్ష ముగియడంతో అయ్యప్ప మందిరంలో పూజలు నిర్వహించి, గురు స్వామి సుధాకర్ స్వామి ఇరుముడికి పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా దుర్గా మందిరం వరకు చేరుకొని దుర్గా మందిరంలో పూజలు నిర్వహించి శబరిమలైకి అయ్యప్ప స్వాములు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గందిగే రాజు, రేజింతల్ సత్యనారాయణ, అభిలాష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రతాప రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో సమ్మక్క సారాలమ్మ దేవాలయాన్ని బుధవారం గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి సందర్శించారు. సమ్మక్క సారాలమ్మ అమ్మవారి అశీర్వాదం తీస్కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, రాష్ట్ర మైనారిటీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, గ్రామస్తులు ఉన్నారు.

# కాసాని ఐలయ్య సంస్కరణ సభకు దేగల మడుగు ప్రజలు 22 వేల రూపాయలు విరాళాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగరమండలంఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ మండలం దేగలమడుగు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ కాసాని అయిలయ్య సంస్మరణ సభకు దేగలమడుగు ప్రజలు 22200 రూపాయలు విరాళాలు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ కి దేగలమడుగు ప్రజలందరూ అప్పజెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గోసుల గురవయ్య. చేతుల నరేష్. చేతుల పరమయ్య. పరిటాల రామారావు. ముతేష్. నరేష్. నరసింహారావు.సిపిఎం నాయకులు చింతాల శ్రీను. బాలు వెంకటేశ్వర్లు. చల్లా ఏడుకొండలు. పాండవుల సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# న్నుల పండుగ గా పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని, పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని జరిపించినారు.

ఈ కళ్యాణానికి మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు దంపతులు మరియు వనమా రామకృష్ణ గారి దంపతులు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ గారి దంపతులు, ముత్యాల రమణమూర్తి గారి దంపతులు, మరియు భక్తులు మరియు గ్రామ ప్రజలు హాజరై ఈ కళ్యాణాన్ని కన్నుల పండుగ జరిపించినారు.

## చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక):చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానార్చకులు రంగరాజన్ పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమాకుల జంగయ్య, ఆందోజ్ రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రమావత్ అంజయ్య నాయక్, రామస్వామి,ప్రభు లింగం, కన్యగారి నరసింహారెడ్డి, సత్యనారాయణ, సత్తిరెడ్డి, శీను,సుధీర్ తదితరులు పాల్గొన్నారు....

## చింతలచెర్వు కట్టపైన వున్నా కనకదుర్గ విగ్రహా ప్రతిష్ట



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని,పాత పాల్వంచలోని చింతలచెర్వు కట్ట పై వున్నా శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో, విగ్రహా ప్రతిష్ట జరిగి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ పూజలునిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో,పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కోందం వెంకన్న, నిర్వాహకులు చల్లా లక్ష్మీనారాయణ, అక్కల సీతారామయ్య, గండమల్ల రాజయ్య, గంగుల చంద్రశేఖర్, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రానికి చెందిన అమరోజు సోమయ్య గత కొద్దికాలం క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి దయా గుణ హృదయంతో మునగాల మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల నాగరాజు 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్,తంగెళ్ల బుచ్చిబాబు, వల్లోజు జానకి రాములు, సుంకరి సతీష్, మరియు సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపల్ నూతన కమిషనర్ గారికి నమస్కారం

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)గతంలో వెంకటేశ్వర్లు కమిషనర్ ఉన్నప్పుడు తేదీ 24-09-2024 రోజున మార్కెట్ ప్రాంతంలో బడా వ్యాపారులు ప్రభుత్వ కాళీ స్థలాలను ప్రభుత్వ రోడ్లను ప్రభుత్వ కాలువలను అక్రమించుకొని పెద్దపెద్ద భవంతులు కదుతున్నరు అని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తని టౌన్ ప్లానింగ్ విభాగం అమాయకమైన ప్రజల హైడ్రా పేరుతో మార్కెట్ ప్రాంత వెనకాల ఇల్లుల ను కూలగొట్టినారు కానీ కబ్జాలకు పాల్పడిన వ్యాపారుల ఇల్లు లు ఒక్కటి కూడా లేదు కావున నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ కి మా బిఎస్పి పార్టీ తరపున ప్రజల పక్షాన కోరుకుంటున్నది ఏమనగా మార్కెట్ ప్రాంతంలో రామకృష్ణ మెడికల్ షాప్ నుండి అజయ్ క్లాత్ స్టోర్ వరకు ఉన్నటువంటి పాత కాలువను కొత్తగా నిర్మించండి గంప శంకరయ్య దుకాణం దగ్గర కార్మికుల సౌకర్యార్థం కొరకు ఉన్న రోడ్డును అక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసుకున్నారు ఈ యొక్క రోడ్డును బయటకు తీయాలి రాజయోగి షాపింగ్ మాల్ దగ్గర కార్మికుల సౌకర్యార్థం ఒక రోడ్డు ఉండేది దీనిని కూడా ఆక్రమించుకొని నిర్మాణం చేశారు ఈ రోడ్డులో బయటికి తీయండి ఆంధ్ర బ్యాంకు లైన్ లో ఇరువైపులా రెండు కాలువలు ఉన్నాయి టిఫిన్ సెంటర్లు



బహుజన్ సమాజ్ పార్టీ
BAHUJAN SAMAJ PARTY

# చికెన్ ను ఇష్టంగా తింటారా? ముక్క లేకుంటే ముద్ద దిగదా?...
# అయితే మీరు కొద్దిరోజులు జాగ్రత్తగా వుండాలి

### ఎందుకంటే చికెన్ ద్వారా ప్రమాదకర వైరస్ మనుషులకు సోకుతుంది...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 12 చుంచుపల్లి మండల్( తెలంగాణ పత్రిక) ఇది తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తోంది. ఆ వైరస్ ఏంటి? దాని లక్షణాలేంటి? పొరుగురాష్ట్రాల్లో విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రవేశించింది. ఇప్పటికే తెలంగాణలో బర్డ్ ఫ్లూ సోకి కోళ్లు మృత్యువాతపడుతుండగా ఇప్పుడు ఇది ఆంధ్ర ప్రదేశ్ కు కూడా పాకింది. తూర్పు గోదావరి జిల్లాలో ఈ వైరస్ ను గుర్తించారు పశు సంవర్ధన శాఖ అధికారులు... జిల్లాలో ఇప్పటికే లక్షలాది కోళ్లు ఈ వైరస్ బారినపడి చనిపోయాయి. దీంతో ఈ వైరస్ మనుషులకు సోకకుండా వైద్యారోగ్య శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలోని పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు హఠాత్తుగా మరణిస్తుండటంతో పశుసంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తమయ్యాయి. మహారాష్ట్రతో పాటు తెలంగాణలో కూడా బర్డ్ ఫ్లూ కేసులు బైటపడటంతో చనిపోయిన కోళ్లనుండి శాంపిల్స్ సేకరించి టెస్టులు చేపట్టారు. ఈ క్రమంలో పెరవలి మండలం కానూరు గ్రామంలో తీసుకున్న కోళ్ల శాంపిల్స్ లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. దీంతో ప్రభుత్వం పశు సంవర్ధక,వైద్యారోగ్య, పోలీస్ తో పాటు ఇతర శాఖల అధికారులను అలర్ట్ చేసింది. ఈ బర్డ్ ఫ్లూ ఇతర జిల్లాలకు పాకకుండా అధికారులు చర్యలు చేపట్టారు. బర్డ్ ఫ్లూ బైటపడ్డ కానూరుకు 10 కిలోమీటర్ల పరిధిలో సెక్షన్ 144 విధించారు. ప్రజలు కూడా గుంపులు గుంపులుగా వుండకూడదని... ఏదయినా అనారోగ్య సమస్యతో బాధపడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. కొద్దిరోజులు చికెన్ తినకూడదని హెచ్చరిస్తున్నారు... బర్డ్ ఫ్లూ కోళ్ల ద్వారా మనుషులకు సోకే ప్రమాదముంది కాబట్టి అహార నియమాలు పాటించాలని సూచిస్తున్నారు వైద్యారోగ్య శాఖ అధికారులు. ఇక పౌల్ట్రీ రైతులు కోళ్లు చనిపోతుంటే తమకు సమాచారం ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. రాజమండ్రి కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటుచేసారు... బర్డ్ ఫ్లూ లక్షణాలు కోళ్లలోగానీ, మనుషులలో గానీ కనిపిస్తే 95429 08025 కు సమచారం అందించాలని ప్రకటించారు. ఇప్పటికే ఎవరైనా బర్డ్ బ్లూ బారినపడితే వెంటనే సంప్రదించాలని... వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.బర్డ్ ఫ్లూ ఎలా సోకుతుంది? బర్డ్ ఫ్లూ సహజంగా జంతువుల నుండి మనుషులకు సోకుతుంది... ఇది కోళ్ళనుండే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు గడిపితే ఇది సోకే అవకాశం ఎక్కువగా వుంటుంది. ఇక బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను తిన్నా వ్యాపిస్తుంది. అయితే చికెన్ ను బాగా శుభ్రం చేసుకుని ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. అలాకాకుండా ఉడికీఉడకని చికెన్ తినడంద్వారా ఇది మనుషులకు వ్యాప్తి చెందుతుంది. అయితే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా వున్న నేపథ్యంలో చికెన్ తినకుండా వుండటమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ అనేది అంటువ్యాధి కాదు... ఒకరినుండి ఒకరికి వ్యాపించదు. కానీ జంతువులు, పక్షుల నుండి మనుషులకు మాత్రం వ్యాపిస్తుంది. పక్షుల్లో ఇది మరణాలకు దారితీస్తుంది... అలాగే మనుషుల్లో కూడా సమయానికి వైద్యం అందకుంటే ఇది ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించగానే వైద్యసహాయం పొందడం ఉత్తమం.బర్డ్ ఫ్లూ లక్షణాలు : పౌల్ట్రీ ఫారాల్లో ఒకేసారి వందలాదిగా కోళ్లు చనిపోతే అందుకు బర్డ్ ఫ్లూ కారణం కావచ్చు. ఇది పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిలిస్తుంది. ఇది మనుషుల్లో తీవ్ర అనారోగ్యానికి కారణం అవుతుంది. ముఖ్యంగా పౌల్ట్రీ రంగంలో పనిచేసేవారికి ఇది సోకే అవకాశం ఎక్కువగా వుంటుంది. బర్డ్ ఫ్లూ సోకిన 2 నుండి 6 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. ఇది సోకినవారు జలుబు, ముక్కుకారడం, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది వుంటుంది.ముక్కు మూసుకుపోవడం,గొంతునొప్పి, దగ్గు లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో బర్డ్ ఫ్లూ కారణంగా తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. తీవ్రమైన తలనొప్పి, హైఫీవర్, తీవ్ర అలసట, కాళ్లు చేతుల కండరాల నొప్పులు, వికారం, వాంతులు విరేచనాలతో ఇబ్బందిపడతారు. ఒక్కోసారి ఇది అవయవ వైకల్యానికి ,న్యుమోనియాకు దారితీస్తుంది... ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసాయం పొందాలి. అయితే వైరస్ సోకినతర్వాత వైద్యం తీసుకోవడంకంటే సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడం మంచిది. కాబట్టి కొద్దిరోజులు చికెన్ కొద్దిరోజులు చికెన్ కు దూరంగా వుండటం మంచిది.








## ప్రొ.జయశంకర్ అగ్రి స్టూడెంట్ క్షేత్ర సందర్శన జీవామృతం పై సహజ రైతు 'వెంకన్న'తో భేటీ




'అయ్యగారిపల్లి'లో ప్రకృతి సాగు పరిశీలించిన.(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 12:మండలం లోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన ఆర్గానిక్ వ్యవసాయం లో జిల్లా ఆదర్శ రైతు పెండెం వెంకన్న పటేల్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ప్రొ.జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన వరంగల్ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్(హానర్స్) డిగ్రీ ఫైనలియర్ స్టూడెంట్స్ బుధవారం సందర్శించారు. జీవామృతం తయారీ విధానం రైతు వెంకన్న పటేల్ ను అడిగి తెలుసుకొని స్వయంగా తయారు చేశారు.దేశీయ విత్తన సాగులో జీవామృతం ఎలా వాడాలో అవగతం చేసుకున్నారు.కూరగాయలు,పసుపు సాగు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకన్న పటేల్ విద్యార్థులకు వివరిస్తూ..సహజ సాగులో దిగుబడి,సంబంధిత కూరగాయలు,పంటలు మానవాళి ఆరోగ్యానికి ఉపకరించే తీరును చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు ఉష,శైలజ,శ్రీయశ్రీ,వాగ్దేవి తదితర స్టూడెంట్స్ మాట్లాడుతూ తాము రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం లో భాగంగా టీంగా %ఆ%గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రోగ్రాంకు వెళ్లిన చోట రైతులు సహకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇనుగుర్తి,అయ్యగారి పల్లి,అమీనాపురం,కల్వల, బయ్యారం,కంబాలపల్లి టీం ల విద్యార్థులు త్రిష, కిరణ్,శ్రీరాములు,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత సీపీ సుధీర్ బాబు ఐపిఎస్

### రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 14 -15 తేదీల్లో రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్–2025లి క్రికెట్ పోటీలలో భాగంగా ఈ నెల 14 %డ% 15 తేదీల్లో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ సీసీఎల్ నిర్వాహకులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ.. ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల




మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ జి. నరసింహా రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, మల్కాజ్గిరి ఏసిపి చక్రచక్రపాణి, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాభాగ్యం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( )విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమములో మరియు చిల్డ్రన్స్ పార్క్ వద్ద మాఘ పౌర్ణమి సందర్భంగా అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానం కార్యక్రమములో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం, ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, సంకా శ్రీనివాసరావు, రాము, వీరభద్రం, నగేష్, అనంతం, ప్రకాశరావు, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, పల్లపోతు సాయి, ప్రవీణ్, జయప్రకాష్, బొబ్బాల వెంకట్ యాదవ్, గణేష్, చందా పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారు. కార్యక్రమానికి ఆహ్వానం.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (%బ్రా%) రోహిత్ రాజ్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డలో జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారో కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లాలూ నాయక్, జుంకీలాల్ నాయక్ ప్రసాద్ నాయక్, హుస్సేన్ నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్.చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 12( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని మేదర బస్తిలో మురళి గృహంలో కొత్వాల.తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి, ఆయనకు,పుట్టినరోజు సందర్భంగా, బొకే, శాలువాలతో సత్కరించారు, అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోందం వెంకన్న, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సుందర్ లాల్, కోటి, పూర్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన మన కుల దైవం సంతు రవిదాస్ జయంతి వేడుకలు

వేములవాడ, ఫిబ్రవరి 12 తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణం లోని మోచి సంక్షేమ సంఘంలో మన కుల దైవం అయినటువంటి సంతు రవిదాసి 648వజయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ్లకు ముత్యం పూలమాలలు వేశారు అనంతరం పురవీధుల గుండా బైకు ర్యాలీ నిర్వహించారు ఇట్టి ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొండెపు సుధాకర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కావల్ల బిక్షపతి వేములవాడ పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ కొరారి కారి బాలయ్య కార్యదర్శి కొటారికారి లక్ష్మీ రాజ్యాంగం గారు కోశాధికారి శ్రీ కావల్ల మహేష్ రైటర్ కావల్ల శ్రీనివాస్ మోచి సంగం సభ్యులు పాల్గొన్నారు



## చిల్కానగర్ చౌరస్తాను సుందరీకరిస్తాం :కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ చౌరస్తాను సుందరీకరణ చేయుటకు అన్ని చర్యలు చేపడతాం కార్పొరేటర్ బన్నాలచిల్కానగర్ డివిజన్లోని చిలుకానగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహానికి పెయింటింగ్ కూలిపోయిన ప్రహరీ గోడ, నూతన గేట్, మెట్లు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, వివేకానంద యువక్ సంఘం అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి వారి కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు జిహెచ్ఎంసి నుండి 95 వేల రూపాయల వ్యయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు వివేకానంద యువక సంఘ అధ్యక్షులు రవీందర్ రెడ్డి వారి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డి ఈ వినెల్ గౌడ్, ఏఈ వినీత్ రావు, నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, అశోక్ చారి ,సుందర్, చిలువేరు సత్యనారాయణ, ప్రసాద్ చారి, మొదలగువారు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ కు నలుగురు విద్యార్థుల ఎంపిక



నంగునూరు, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్)కు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నుండి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు వి. ఆలేఖ్య, సి.హెచ్. వైష్ణవి, పి. భరత్, వి. కార్తిక్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తెలిపారు, బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకి 9 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ 12 వేల చొప్పున స్కాలర్ షిప్ అందచేయడం జరుగుతుంది అని అన్నారు, విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.

## బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘ పౌర్ణమి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక ) ఉ ప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా విశేష , కుంకుమార్చన పూజలు జరిగాయి, అనంతరం ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వాదలు అందజేశారు, సంతుష్ట గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గౌని శివకుమార్ గౌడ్ ఆడికోపుల సతీష్ మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి మా సంస్థ ద్వారా బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘమాసా పౌర్ణమి ని పురస్కరించుకొని అన్నప్ర సాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, మూడు మాసాల నుండి మైసమ్మ దయ చేత కంటిన్యూ చేస్తున్నావని అన్నారు, ఈ కార్యక్రమంలో వర్కల బుజేందర్ జన్ని మహేష్ వీరబోయిన బాలకృష్ణ గౌడ్ సునీల్ ఆలయ కమిటీ కంచ మీది శివయ్య, కమ్మ లక్ష్మణ్ షామీర్పేట వినోద్ రెడ్డి మరిపెడ రమాకాంత్ రెడ్డి నిదన కవి సుధాకర్ పొట్లూరి ఉ పేందర్ శామీర్పేట రాకేష్ రెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి భక్తులు ఏం చంద్రారెడ్డి లెక్కల అంజిరెడ్డి సురేష్ మహిళ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు

## సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో శిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గజ్వెల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి సాయిబాబా ను దర్శించుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, అత్తిలి రవి పాల్గొన్నారు.



# జవహర్‌నగర్‌లో కూల్చివేతలు

## గుడిసెలను కూల్చి వేయడంతో చిన్న పిల్లలతో బాధితులు

### - మహిళను ఈడ్చుకెళుతున్న పోలీసుల- కొద్దిగా సమయమిస్తే,మేమే ఖాళీ చేస్తాం సారూ!

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )బాధితుల వేడుకోలు.. కనికరించని అధికార యంత్రాంగం.పొట్టకూటి కోసం ఇక్కడకు వచ్చాం. చిన్న గుడిసెలో తల దాచు కుంటున్నాం. కొద్దిగా సమయం ఇస్తే మేమే ఖాళీ చేసేస్తాం సారూ. అని వేడు కొన్నప్పటికీ అధికారులు కనికరించలేదు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దేవేందర్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలు అని ఇళ్లను పోలీసుల బందోబస్తు మధ్యన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. అడ్డు పడ్డ బాధితులను పోలీసులు పక్కకు నెట్టి కూల్చి వేతలను కొనసాగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే తాము ముందుకు వెళు తున్నామని కాప్రా డిప్యూటీతహసీల్దార్ సత్యనారాయణరావు తెలిపారు.టైం ఇస్తే మేమే వెళ్తాం,పొట్ట కూటి కోసం ఇక్కడికి వచ్చి చిన్న గుడిసెలు వేసుకొని కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. మాకు చిన్న పిల్లలు ఉన్నారు. రెండురోజులు సమయం ఇవ్వండి. మేమే వెళ్లి పోతాం. అంటూ కూలీలు అధికారులను వేడుకున్నా కనికరించలేదు. డబ్బున్న పెద్దల ఇళ్లకు రోజుల తరబడి సమయం ఇస్తారు. మాకు కొద్ది సమయం కూడా ఇవ్వ లేరా అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయినా వారు పట్టించుకోలేదు. వారి ఇంటి సామగ్రిని బయటపెట్టి, పోలీసు బందోబస్తు



మధ్య మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇళ్లను కూల్చివేశారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాచారం చేరుకున్న మృత దేహాలకు నివాళులు అర్పించిన మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12( తెలంగాణ పత్రిక ) తీర్థయాత్రకు వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నాచారంలోని పలు కాలనీలకు చెందిన వారి ఇళ్లకు పరమేశ్వర్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బుధవారం నాచారం కు చేరుకున్నసురకంటి మల్లారెడ్డి ,రాంపల్లి రవి కుమార్, బోరం పేట సంతోష్, కల్మారి రాజు, సోమవరం శశి కాంత్ మృతదేహాలకు పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ రెడ్డి,నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,రామ్ రెడ్డి అశ్వద్దామా రెడ్డి ,మహేష్ యాదవ్ ,మామిడాల సంతోష్ రెడ్డి గదా క్రాంతి ,శ్రవణ్ ,చిల్క నరేష్ , శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,బోలెం నరేష్ ,భారతమ్మ ,లీలా పాల్గొన్నారు

## బి సి లకు స్థానిక సంస్థల్లో 42 శాతం కేటాయిస్తూ చట్టం చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని. కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ లో జాతీయ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అవలంబిస్తున్న విధానాలను ఖండిస్తూ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని, ప్రభుత్వం తన చిత్తశుద్ధిని కనబరచాలని తెలియజేశారు,గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తే బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ తప్పించుకోవడానికి అనేక మార్గాలను వెతుకుచున్నట్లుగా ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు, సంవత్సన్నారా కాలంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే, జనాభా బీసీ కులగనలను చేయలేదు బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ ఓసిల జనాభాను ఎక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు తగ్గించే విధంగా కుట్రపన్ని న విధానాన్ని బీసీ సమాజం చూస్తోందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్,ఈ రాష్ట్రంలో ఓసిల జనాభాను పెంచి చూపిస్తూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని,రాష్ట్రంలో సగభాగం జనాభా ఉన్న బీసీలకు బీసీ సబ్



ప్లాన్ ప్రకటించాలని, రెక్టిఫై చేసి సరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కాడని ఇవాళ బీసీలను జనాభా తక్కువ చేసి చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు గండి కొట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని,ఇదే పద్ధతి కొనసాగిస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందని,ప్రభుత్వాన్ని పెద్దవా చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమలాపురం సత్యనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్,జిల్లా నాయకులు కాసోజు రామాచారి, తదితరులు ప్రసంగించారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు ఓటు వేసి గెలిపించాలి

### - బిసిబిడ్డ,ప్రశ్నించే గొంతుక ప్రసన్న హరికృష్ణ..- విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్..



చిగురుమామిడి,ఫిబ్రవరి12 (తెలంగాణ పత్రిక):చట్టసభల్లో ప్రశ్నించే గొంతుక,బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ కు తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అదిలాబాద్, కరీంనగర్,నిజాంబాద్ ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి ప్రసన్న హరికృష్ణ మాజీ ప్రొఫెసర్ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసేందుకు తనకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగాన్ని రాజీనామా చేసి,ఇంకా 19సంవత్సరాలు సర్వీస్ ఉన్న, విద్యారంగంలో ఉన్న సమస్యలపై కొట్లాడేందుకే పోటీ చేయడం జరుగుతుందన్నారు.ప్రసన్న హరికృష్ణ ఉ న్నత విద్యావంతులు,బీసీ సామాజిక వర్గం కు చెందిన వారని,గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతోమంది విద్యార్థులకు తను అందించిన మెటీరియల్ ద్వారా,కోచింగ్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడానికి సహాయం చేశారని తెలిపారు.తెలంగాణ శాసన మండలికి ఎటువంటి సేవ ప్రజలకు చేయని వారు ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రధాన పార్టీలకు సంబంధించి ఎన్ని డబ్బులు ఇచ్చిన పట్టభద్రులు తీసుకుని,సేవ చేసెఅటువంటి సేవ భావం ఉన్న నాయకులను గెలిపించుకోవాల్సిందిగా పట్టభద్రులను కోరారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అరకొర నిధులు కేవలం ఏడు శాతం మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలోవిద్యాలయాలు బాగుపడాలంటే బడ్జెట్లో పదిహేను శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేటు రంగాలలో ఉద్యోగుల భద్రత,ఆరోగ్య భద్రత మెరుగు పడాలంటే ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలని బీసీ సంఘాల పక్షాన కోరడం జరుగుతుందన్నారు. ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ,ఓసి వర్గాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,సంగం రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి మల్లేశం,కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య, బీసీ నాయకులు తాళ్లపల్లి వెంకటేష్, హుస్నాబాద్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు కన్నోజు చొక్కా చారి, హుస్నాబాద్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్,ముంజ నారాయణ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను, ములుగు నియోజకవర్గం మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి పుష్పలత, మాజీ సర్పంచ్ రణధీర్, కొత్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య, సుంకరబోయిన మొగిలి, లావణ్య వెంకన్న, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుప్పి మాంసం స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ శివారు లోనీ అడ్డగుట్ట ప్రాంతంలో 30 కేజీల దుప్పి మాంసంనీ సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్ స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంట కొమురయ్య తెల్లవారు ఝామున అటవీ ప్రాంతంలో పంట పొలాల వద్ద కుక్కలతో వేటాడి దుప్పిని వధించిన వేటగాడు దుప్పి మాంసం ముక్కలుగా చేసి అమ్ముతుండగా అట్టి వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వన్యప్రాణులను ఎవరు వేటాడిన ఉపేక్షించేది లేదని వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్ తెలిపారు

## ఘనంగా స్వపరి పాలనా దినోత్సవం



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(నెంబర్ వన్)లో బుదవారం ఘనంగా స్వప రిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోదించారు.పాఠశాలలో రోజు వారి కార్యక్రమాల గురించి అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా కీర్తన, మండల విద్యాధి కారిణిగా మనుశ్రీ, జిల్లా విద్యాధికారిగా మాధవ్ వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె సక్కుబాయ్, ఉపాధ్యాయులు స్వామయ్య, పద్మ, నర్సింహా రెడ్డి, జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## త్రీ శక్తి మాత ఆలయంలో 12వ వార్షికోత్సవం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. పుణ్యక్షేత్రమైన త్రీ శక్తి మాత ఆలయంలో 12వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించినామని,మీడియా ద్వారా తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు కమలాకర్ శర్మ అనురాధ మనోరమ శ్రీనివాస్ గుప్త వరప్రసాద్ శర్మ దత్తాత్రేయ శర్మ రాకేష్ శర్మ లోకనాథ్ శర్మ పాల్గొని 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినమని వచ్చిన భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేసినామని,ఈసారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం పొంది మొక్కులు తీర్చుకున్నారని, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ట్రస్టు వారు ఏర్పాటు చేసినారని, స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ వార్షికోత్సవంలో పాల్గొన్నారని ఇంకా దాతల ద్వారా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని, మీడియా ద్వారా కోరినారు. ఈ వార్షికోత్సవంలో దేవనక అంజయ్య కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారని అన్నారు.



## ఎన్నికల అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలకు (ఆర్డినరీ ఎన్నికలు -2025) సంబంధించి స్టేజ్ -1, స్టేజ్ -2 కు సంబంధించిన ఎన్నికల అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణ జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి.నాగిరెడ్డి పాల్గొన్ని ఎన్నికల్లో స్టేజ్ -1, స్టేజ్ -2 యొక్క పాత్ర అనేది చాలా కీలకమైనదని అన్ని ఎన్నికలలో చాలా కీలకమైనది స్టేజ్ -1, స్టేజ్ -2 అని వివరించారు. శిక్షణ కార్యక్రమం ఉద్దేశిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %SLMT (MOT%) మాస్టర్ ట్రైనర్స్ కడారీ నర్సిరెడ్డి,హరినాథ్ రెడ్డి, చిత్త రంజన్, అశోక్,నరేందర్ రెడ్డి, తడక రాజు, స్టేజ్-1, స్టేజ్ -2 అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ముఖ్య నాయకుల సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగారెడ్డి జిల్లా ప్రబారి శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని కి ముఖ్యఅతిథి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పటాన్చెరు అసెంబ్లీ ప్రబారి శ్రీనివాస్ సంగారెడ్డి ప్రబారి సుధా, కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు వెంకట్ నరసింహ రెడ్డి ప్రధాన కార్యదర్శి కొల్కుర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడపడుచుకు పుస్తే మట్టెలు అందజేత



వర్గల్, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు, పెండ్లి చీరె అందజేసే వారికి అండగా నిలిచాడు నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్. బుధవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం వేలూరు గ్రామంలో వారి నివాసంలో కుమ్మరి చంద్రం కూతురు రిత్విక కు ఆయన చేతుల మీదుగా పుస్తె మట్టలు, పెండ్లి చీరే అందజేశారు. ఈ వివాహం ఈనెల 14 వ తేదీన జరుగనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామమస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణనా చరిత్రాత్మకం

### పైల్వాన్ పురం మాజీ ఎంపీటీసీ రమేష్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 12. మీడియాతో మాట్లాడుతూ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుం దని.ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటామని మాట్లాడినారు .



# సిరిసిల్ల శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయి చూసుకుందాం ఎవరు గెలుస్తారో?

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ సందర్భంగా వారు ప్రతిపక్ష నేతలపై ఎ మ్మెల్యే పై అయ్యారు. కేటీఆర్ ఎక్కడో సభలు పెట్టి మాట్లాడడం కాదు సిరిసిల్ల నియోజకవర్గానికి మీరు ఇచ్చిన హామీలు ఎన్ని? నెరవేర్చినవి ఎన్ని? మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల ప్రజలను మభ్యపెట్టి గెలిచింది మీరు కాదా? వారానికి రెండు రోజులు ఇక్కడే ఉంటా దయచేసి నన్ను గెలిపించండి అంటూ ఏడ్చి ఓట్లు వేపిచ్చుకున్నది వాస్తవం కాదా? గత పది సంవత్సరాలలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దర్జాగా కబ్జాలు చేసి ప్రభుత్వ భూములు లాక్కున్నది మీ కార్యకర్తలు కాదా? సీఎం కాదు మీరు రాజీనామా చేయండి 50 వేల ఓట్లు కూడా రావు అని అన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఖబర్దార్ ఇష్టారీతిన మాట్లాడితే మేము కూడా మాట్లాడాల్సి వస్తుంది నీ బతుకేందో 2001 నుంచి చూస్తున్నాను నువ్వా మా కె కె మహేందర్ రెడ్డి విమర్శించేది వారంలో మూడు రోజులు నియోజకవర్గం లో ఉంటూ సిరిసిల్ల ప్రజల బాధక సాధకాలలో పాలుపంచుకుంటూ ప్రతి ఒక్కరి సమస్య వింటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తున్న మంచి మనసున్న మహారాజు మా కె కె మహేందర్ రెడ్డి పట్ల మాట్లాడితే బయట తిరగని వ్వం బిడ్డ ఖబర్దార్ నీ స్థాయిని మరిచి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది జాగ్రత్త మేము మాట్లాడగలం కానీ మా నాయకుడు మాకు సంస్కారం నేర్పాడు మీలాగా సంస్కారహీనులం కాదు మేము ఇకనైనా పద్ధతి మార్చుకోండి అని హెచ్చరించారు. పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## - మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

ఏటూరునాగారం ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మాజీ కో ఆప్షన్ ఖలీల్ అమ్మగారిని బట్ట రాములు ఇటీవల మరణిం చిన వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుమారుడు సంజయ్. స్వామి. భార్య లక్ష్మిఅనారోగ్యంతోబాధపడుతున్నహైమద్ పాషా ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిది మహమ్మద్ అబ్దుల్ హదిర్ మృతి చెందగా వారి కుమారుడు షబ్బీర్ జమీర్ లను పరామర్శించడం జరిగింది.బోయిరి నర్సయ్య మరణించగా వారి భార్య లక్ష్మి ని పరామర్శించడం జరిగింది, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని కోరడం జరిగింది వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాజా పాషా, కాకులమర్రి ప్రదీప్ రావు, తాదూరి రఘు వలీ బాబా గండే పేల్లి నరసయ్య, కుమ్మరి చంద్రబాబు,



దన్నపనేని కిరణ్, జాడిభోజారావు,ఆనందు.ఖలీల్ చిప్ప నాగరాజు, శ్రీరాములు వావిలాల పోషాలు, రామ్ నర్సయ్య, ముత్తయ్య సప్పిడి, రాంనర్సయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

## కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం..

### - పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్..

### - హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలి..





హుజురాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజక వర్గంలోని ప్రజలకు మంచి పంటలు పండాలని,ప్రజలందరూ సుఖసం తోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటు న్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన బుధవారం రోజున స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు.ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తుల గోవింద నామస్మరణలు,వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు.అనంతరం వేద పండితుల మంత్ర పఠనం,వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది.కల్యాణోత్స వాన్ని పురస్కరించుకుని,ఉత్సవ విగ్రహాలకు,స్వామివారి,అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు.దేవాలయాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.
వివాహ ఘట్టాలను,మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ,ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వొడితల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఇంటి ఎదుట ధర్నా

చిగురుమామిడి,ఫిబ్రవరి12 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండలో చింత చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి చెంచాల సంపత్(35) అనే యువ రైతు మృతి చెందడం వివాదాస్పదంగా మారింది.రేకొండ గ్రామానికి చెందిన గాదెపాక రాజా లింగయ్య అనే రైతుకు చెందిన చింత చెట్టు చింతకాయను అదే గ్రామానికి చెందిన బిల్లా చిలుకవ్వ అనే మహిళ తెంపడానికి సంపత్ ను పిలిచింది.చింత చెట్టు ఎక్కిన సంపత్ ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు,దళిత సంఘాలు చింత చెట్టు ఎక్కించిన మహిళ ఇంటి ఎదుట న్యాయం ఆందోళన చేపట్టారు.మృతి చెందిన సంపత్ కు భార్య ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారని,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చింత చెట్టు ఎక్కడం రాదని సంపత్ తెలిపిన ఉద్దేశపూర్వకంగానే మహిళ సంపత్ ను చింతచెట్టు ఎక్కించి ఆయన క్రిందపడి చనిపోవడానికి



కారణమైందని కుటుంబ సభ్యులు,దళిత సంఘాల నాయకుల ఆరోపించారు. కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.చివరకు చింత చెట్టు ఎక్కించిన మహిళ, మృతుడి కుటుంబ సభ్యుల మధ్య రాజీ కుదరడంతో ఆందోళన విరమించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన క్రీడోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. స్థానిక శ్రీ రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు, అలాగే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ ఖేల్ ఖో కన్వీనర్ ప్రశాంత్ హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద జాతీయ విద్యార్థి సంస్థ ఏబీవీపీ అలాగే విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసం శారీరక ఎదుగుదల ముఖ్యమని ఇక క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. నేటి యువత మొబైల్ ఫోన్స్ లో తప్ప గ్రౌండ్లో గేమ్స్ ఆడడం ఆపేసారని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మంచిది కాదని తెలియజేశారు. చోడో మొబైల్ చలో మైదాన్ అనే నినాదంతో ఈ యొక్క క్రీడోత్సవాలను నిర్వహించడం జరిగిందని, అలాగే ఈ దేశంలో యువత అంతా మద్యానికి మత్తు పదార్థాలకు బానిసై ఆటలాడడంలో వెనుకంజలో



ఉంటున్నారని అన్నారు. ఒకప్పుడు కేవలం ముసలి తనంలో మాత్రమే గుండెపోటు లాంటి వ్యాధులు వచ్చేవని, కానీ ఇప్పుడు 20 సంవత్సరాలు నిండకముందే అనారోగ్యాలకు పాలై యువత ప్రాణాలు వదిలిపెడుతుందని, ఇది దేశ భవిష్యత్తుకు అడ్డుకట్ట వేస్తుందని వారు తెలియజేశారు. కాబట్టి యువత క్రీడా స్ఫూర్తిని నింపుకొని శారీరక ఎదుగుదలను కూడా పెంచుకోవాలని వారు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ నూతనగ్రామ కమిటీ సమీక్షాసమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 12అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో 31 గ్రామపంచాయతీలకు నూతనంగా నియమితులైన గ్రామకమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీలోని ముఖ్యసభ్యులతో గండుగులపల్లి క్యాంపుకార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించి త్వరగా రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్టు



నేరేడుచర్ల (సూర్యపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 12: ఇటీవల తెలంగాణ జరిగిన కుల గనలలో మున్నూరు కాపుల జనాభాను తక్కువ చేసి చూపించధాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రక్రియలో భాగంగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన జిల్లా మున్నూరు కాపు నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు బాల వెంకటేశ్వర్లు కాలం నాగయ్య అంబటి నాగేశ్వరరావు వెన్న%శీ% సురేష్ లను ముందస్తు అరెస్టు చేసి తెల్లవారుజాము నుంచి పోలీస్ స్టేషన్లో ఉంచినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అరెస్టులు మాకు ఏమీ కొత్త కాదని, అరెస్టులతో ఉద్యమాలను అడగదొక్కాలని చూస్తే మరింత లేస్తాయని జనాభా లెక్కల ప్రక్రియను ప్రజల ముందు ఉంచాలని సిఎస్ శాంతకుమారికి కుల గణన లెక్క ఇవ్వడం సరికాదని తక్షణమే బయటపెట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు.

## వెంకటపతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కత్తి కార్తిక



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన వెంకటపతి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో శంకర్, స్వామి, రాజు, అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు కొత్త దేవిరెడ్డి, వెంకట్ రెడ్డి, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ని సేవాలాల్ మహారాజ్ సెంటర్ లో, ఈనెల 21వ తారీఖున జాతిని జాగృతం చేసినా, బంజారాల ఇలావేల్పు అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు బానోత్ నెహ్రు నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లో జయంతి నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఎంపీడీఓ ను కలిసి, అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. మండల కేంద్రం లోని ఇల్లందు రహదారిలో ఉన్న సేవాలాల్ మహారాజ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 21న జరుగు జయంతి కార్యక్రమానికి ప్రతి తండా నుండి పెద్దలు, జాతి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు యువకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నిర్వహణ కమిటీ నాయకులు రావాజీ నాయక్, హరిలాల్ నాయక్, రూప్ల నాయక్, రవి నాయక్, రాజన్న,పరమేశ్, రమేష్,సంతోష్, యాకస్వామి, సురేష్, గోపీచంద్,నరేష్, అశోక్, మహేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ నిర్మాణంలో తగు జాగ్రత్తలు నీల్ !

- రోడ్డు నిర్మాణం దిశలో లెవెలింగ్ కూడా చేయని కాంట్రాక్టర్లు?
- ఎన్ని వంకర్లు ఉన్న అలాగే నిర్మాణం కొనసాగిస్తున్న వైనం
- లాభదాయ కోసమా! ప్రజా అవసరాల కోసమా! అంటూ హేతువులు
- కనీసం నిబంధనలను పట్టించుకోని బినామీ దారులు
- దుబ్బ కలిగిన ఇసుకతో నిర్మాణాలు కొనసాగిస్తున్న వైనం
- కేవలం ప్రభుత్వ పనులలో అధిక మొత్తాన్ని దండుకునే ప్రయత్నంలో కాంట్రాక్టర్లు
- అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్న కేటుగాళ్లు
- కాలునడక బాట తోవలో దుబ్బ ఇసుకనే వాడకం




అశ్వరావుపేట ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకాల తో గ్రామాల్లోని పలు సిసి రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి నిర్మాణాల్లో కొందరు కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ దిశలో కనీసం లెవెలింగ్ కూడా చేయకుండా నిర్మాణాలను చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు ఇటువంటి సందర్భంలో సిసి రోడ్లు అనేక వంకర్లుగా వచ్చినప్పటికీ అలాగే నిర్మాణాలను కొనసాగిస్తున్నారు దీనిని నిర్మించే సందర్భంలో దుబ్బ కలిగిన ఇసుకతో నిర్మాణాలను యదేచుగా నిర్వహిస్తున్నారు. గ్రామాలలో కాలు బాటలో యదేచుగా దొరికే దుబ్బ ఇసుకతో నిర్మాణాలు కొనసాగించడం వల్ల తక్కువ కాలంలోనే వీటి నాణ్యతలు కోల్పోయి చివరికి గుంతలు ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుంది చివరికి ప్రభుత్వ అధికారులను సైతం కాంట్రాక్టర్లు బురిడీ కొట్టించి నిర్మాణాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తుందంటూ గ్రామాలలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి

## మండలంలోని నారాయణపురం దెబ్బతోగు రోడ్లు అష్ట వంకర్లే!..

ఏజెన్సీ ప్రాంతాలైన నారాయణపురం దెబ్బతోగు వంటి గ్రామాలలో కాలునడక కలిగిన బాటలను ఎంచుకొని అదే బాటల వల్లే సీసీ రోడ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు నిర్మాణాన్ని దిశలలో కనీసం లెవెలింగ్ సైతం పట్టించుకునే పరిస్థితి లేకుండా నచ్చిన రీతిలో నిర్మాణాలు కొనసాగిస్తూ అధికారులకు నిర్మాణం పూర్తయిందని గ్రీన్ సిగ్నల్ సైతం అందించటం సర్వసాధారణం అయింది.




## అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్న కాంట్రాక్టర్ల కేటుగాళ్లు...

గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవటంతో అధికారులు పని అయిపోయిందని క్వాలిటీ కంట్రోల్ నుండి అధికారులు తనిఖీల కే తప్ప ఇంకేం పని ఉండదని గ్రహించిన కాంట్రాక్టర్లు అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. క్యూరింగ్ చేసే విషయంలో మేము చూసుకుంటామని నమ్మించి అంతా మాయ చేస్తున్నారని ఆయా గ్రామంలో కాంట్రాక్టర్లపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు లేకపోవడం లేదు. కొందరైతే నిర్మాణ దిశలో గోదావరి ఇసుకనే వినియోగిస్తున్నామని అధికారులకు నమ్మబలికి కాలుబాటన ఉండే దుబ్బ ఇసుకను సైతం వినియోగించడం వంటి కార్యక్రమాలను చూస్తుంటే నిజంగా అధికారులు సైతం కేటుగాళ్ల ఉచ్చులో పడుతున్నారని మండలంలో యావత్తు ప్రజానీకాన్ని ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అశ్వరావుపేట మండలంలో పోస్తున్న సిసి రోడ్ల బిల్లులను నిలుపుదల చేయాలని పట్టణం ప్రజలు ముక్తకంఠంతో అధికార యంత్రం గాని డిమాండ్ చేస్తున్నారు.

## ఇట్టి విషయంపై పంచాయతీరాజ్ శాఖ డీ.ఈ పి శ్రీధర్ రావు చరవాణి ద్వారా సమాచారం కోరగా..

నిర్మాణం దిశలో దుబ్బ కలిగిన ఇసుకను వాడటం పూర్తిగా నిషేధమని అటువంటి సందర్భంలో క్వాలిటీ పాటించకపోతే నష్టపోయేది కాంట్రాక్టర్ లేనని నిర్మాణం పూర్తయిన కొన్ని రోజులకి క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు కోసం వస్తారని అటువంటి సందర్భంలో ఇసుక కంకరు సిమెంటు క్యూరింగ్ వంటి వాటిని సమపాలల్లో కలిగి ఉన్నాయో లేదో పరిశీలన చేస్తారని దాన్ని బట్టే బిల్లులు అవుతాయని తెలపడం జరిగిందిలి

## నిర్మాణం సరే క్యూరింగ్ సంగతి ఏంటి మరి !




గ్రామాలలో పోస్తున్న సిసి రోడ్ల పరిస్థితి మరింత ధైర్యంగా మారింది అసలే నాశరకంగా నిర్మించడం దుబ్బ ఇసుకతో ఏర్పాటు చేయడమే కాకుండా నిర్మాణం పూర్తయిన తర్వాత కనీసం వాటిని క్యూరింగ్ చేసే నాధుడు కరువయ్యాడని తేటతెలమవుతుంది నిజానికి గ్రామాలలో పంచాయతీ నీరు అందుబాటులో ఉన్నప్పటికీ కూలీల ద్వారా వాటిని క్యూరింగ్ చేసే పరిస్థితి లేకుండా ఓ కొత్త పద్ధతిని కనుక్కున్నామని అధికారులకు నచ్చజెప్పి వాటిపై ఆయిల్ కలిగిన పీస్ (పామాయిల్ ముడి సరుకు) వాడటం వల్ల సీసీ రోడ్లు క్యూరింగ్ తీసుకోలేక అతి తక్కువ కాలంలోనే ఆయిల్ ను గ్రహించి దెబ్బతినే పరిస్థితి ఉందని కొందరు ఇంజనీర్లే చెబుతున్న మాట.

## సీసీ రోడ్ల క్యూరింగ్ లో పామాయిల్ పీస్ వేయటం వల్ల లాభమా ! నష్టమా !

కోట్ల రూపాయల ప్రజాదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో పేరుతో వినియోగించడం కాంట్రాక్టర్లు వాటిపై కన్నేయటం తూతూ మంత్రంగా నిర్మాణాలు చేపట్టడం సర్వసాధారణమే కానీ క్యూరింగ్ చేసే పద్ధతిలో మాత్రం వీరు తీసుకుంటానని నిర్ణయం వల్లనే సిసి రోడ్లు అతి తక్కువ కాలంలోనే నాణ్యతను కోల్పోతున్నాయి అన్నది నగ్నసత్యం నిర్మాణం పూర్తయిన వెంటనే అశ్వరావుపేట పట్టణానికి అతి సమీపంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ నందు ఉచితంగా దొరికే పీస్ ను కొందరు కాంట్రాక్టర్లు సీసీ రోడ్డుపై పరచడంతో నిజానికి కొంత ఉపశమనం కలిగినప్పటికీ దాటిలో ఆయిల్ శాతం కలిగి ఉండటంతో సిమెంటు నీరును గ్రహించే పరిస్థితి లేకుండా పోతుందని అటువంటి సందర్భంలో తక్కువ కాలంలోనే సిసి రోడ్లు నిర్మాణం దెబ్బతినే పరిస్థితి ఉందని కొందరు రిటర్మెంట్ అయినా ప్రభుత్వ ఇంజనీర్లే తమ అనుభవంతోనే చెబుతున్నారు నిజానికి పామాయిల్ పీస్ పరచడం వల్ల సిమెంటు నీరును గ్రహించే శక్తిని కోల్పోతుందని అది వేయటం నూటికి నూరుపాళ్ళు తప్పే అయినప్పటికీ కాంట్రాక్టర్లు దురాశతో కూలీలను పెట్టి క్యూరింగ్ చేసే పరిస్థితి ఏర్పాట్లు చేయకుండా సులభ పద్ధతులను ఎంచుకున్నారే తప్ప సిసి రోడ్లకు పామాయిల్ పీస్ సరైన పద్ధతి కాదని ఆయా గ్రామాల్లో గ్రామస్తులే మండిపడుతున్నారు.





# ఏకగ్రీవాలకు అడ్డంకు తొలగినట్లే..!

## - నోటతో ఎన్నిక నిర్వహించాలని ప్రతిపాదన ఈసారి లేనట్లే..!

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట "నోటా"తో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపాదన ఈ సారి అమలులోకి రావడం లేదని తెలుస్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటాను ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాలని ఈసీ భావిస్తున్న తరుణంలో ఈ అంశంపై బుధవారం తెలంగాణ ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్, ఎంఐఎం, వామపక్షాలు, టిడిపి, జనసేన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఈ తరహా విధానం ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ ఈ విధానం అమలు చేయడంపై పార్టీల నుండి అభిప్రాయాలను ఈసీ సేకరించింది. అయితే ఈసీ మీటింగ్ తో ఈసారి ఈ విధానం అమల్లోకి వస్తుందని విస్తృతంగా చర్చ జరుగుతోంది. కానీ ఈ అంశం ఇంకా చర్చల దశలోనే ఉండటంతో ఈసారి ఎన్నికల్లో ఏకగ్రీవమైన స్థానాల్లో నోటాతో ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాదనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

## నోటాకు కాంగ్రెస్ నో..! బిఆర్ఎస్ ఎస్..!

బుధవారం నిర్వహించిన ఎన్నికల సంఘం సమావేశంలో నోటాపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను ఎన్నికల సంఘం సేకరించింది. నోటాకు కాంగ్రెస్ నో.. చెప్పగా బిఆర్ఎస్ ఎస్ చెప్పేసింది.. పార్టీల అభిప్రాయాలను శుక్రవారం వరకు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సూచించింది. ఈ సమావేశంలో నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహించడం ఖర్చుతో కూడిన అంశం అని అభిప్రాయపడింది. నోటతో ఎన్నిక నిర్వహించినా కానీ సెకండ్ లార్జెస్ట్ పార్టీని విజయంగా ప్రకటించాలని సూచించింది. బిఆర్ఎస్ స్పందిస్తూ ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదిరింపులు బల ప్రదర్శన చేసే అవకాశం ఉందని నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని సమర్థించింది. కొత్త మండలాల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని కోరింది. ఏకగ్రీవమైన ఎన్నికలపై సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున తమ అభిప్రాయం చెప్పలేమని బీజేపీ తెలిపింది. స్టేట్ ఎలక్షన్ కమీషన్ కు ఈ విషయమై నిర్ణయానికి అధికారం లేదని పంచాయతీ ఎన్నికల




నిర్ణయం ప్రభుత్వమే తీసుకోవాలని పేర్కొంది. నోటాతో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పిందని, అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే రీ ఎలక్షన్ కరెక్ట్ కాదని సిపిఎం అభిప్రాయం వ్యక్తం చేసింది. తమ అభిప్రాయాన్ని రెండు మూడు రోజుల్లో చెప్తామని టిటిడిపి చెప్పగా సింగిల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలని జనసేన పార్టీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి




## - జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్.

ఏటూరునాగారం (ములుగు) ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా కలెక్టర్ ములుగు ఆదేశాల మేరకు, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశ లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం , పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం మరియు రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలియజేసిన అంశాలను సంపూర్ణ అవగాహన చేసుకుని నామినేషన్ల స్వీకరణ సందర్భంలో మరియు నామినేషన్ల పరిశీలన సందర్భంలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వహించారని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్,, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్,డిసూర్యనారాయణ ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు.

# కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా. ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నేను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటినుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వచ్చిన మార్పుల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడతల వారీగా లబ్ధిదారులకు అందజేస్తుందని, రైతు భరోసా, రైతు బీమా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్



రెడ్డి , నాయకులు ఎలుగల రాజయ్య, కొమ్మిరి శెట్టి నర్సింలు, శుంకరి సెట్టయ్య, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ ,రాజారాం నాయక్, దేవరుప్పల ఐలయ్య, రామ గౌని వెంకటేష్, సోమోల వెంకటేష్, బాలు యాదవ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీఐ విద్యార్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి

ఏటూరునాగారం ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లాలో గల ఏటునాగారం మరియు వాజేడు మండల కేంద్రంలో నడుస్తున్న ఐటిఐ లో ప్రతిసంవత్సరము ఉత్తీర్లులవుతున్న విద్యార్థులు ఉత్తిర్ణత సర్టిఫికెట్లు వచ్చిన వెంటనే ములుగు జిల్లాలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి టి. తుల రవి ఒక ప్రకటన తెలిపినారు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ విద్యార్థి ఎక్కడ ఉన్న ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని "%షష.వఎజూశ్రీశీఎ-ఎవఞ్.వశ్రీఖఅస్త్రఖు.స్త్రశీజ.అఅ%" అనే %షవఎ జూశీఖ్రీ% లో చేసుకోవాలని ఆయన కోరినారు.ములుగు జిల్లాలోని విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఎంతో లాభం జరుగుతుందని, ఏ ఉద్యోగం పొందడానికైనా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ప్రైవేట్ సంస్థలో అయినా ప్రభుత్వ ఉద్యోగం పొందడంలో కూడా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకోవడంతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఎంప్లాయిమెంట్ అధికారి టి. తులారావి తెలిపినారు.

## మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ గా ఎర్రబచ్చల శ్రీకాంత్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన ఎర్రబచ్చల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మద్దూరు మండలం కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:ఆర్మూర్ పట్టణంలోని చీమన్ పల్లి సాంఘిక సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలను గురువారం మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు. మధ్యాహ్న భోజనం, స్టోర్ రూం, వంట గదులను పరిశీలించి, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి.. పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. వందశాతం మార్కులు వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కష్టపడి చదవాలని సూచించారు.

## యాక్సిడెంట్లో వ్యక్తి మృతి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-12 వర్ని మండలం జాకోరా ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వివరించారు. వ్యక్తిని గుర్తించిన వారు వర్ని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ రమేశ్ పేర్కొన్నారు.


# ములుగు జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**- డి సి ఎస్ ఓసయ్యద్ షా పైసల్ హుస్సేన్.**

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో భాగంగా ములుగు మరియు వెంకటాపూర్ మండలాలలోని పలు మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డుల దరఖాస్తు నమోదు ప్రక్రియను జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్ %�Data% ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ మరియు డిస్టిక్ మేనేజర్ మీసేవ విజయ్ లు తనిఖీ చేశారు.ఆహార భద్రత కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుని నమోదుకు మరియు తొలగించడానికి మరియు కుటుంబ సభ్యుని పేరు, వయస్సు, చిరునామా, ఆధార్ నెంబర్ లను సవరణ చేసుకొనుటకు మీ సేవలో అవకాశం కలదు అని తెలిపారు.ఈ సందర్భంగా ఆహార భద్రత కార్డు దరఖాస్తు సర్వీస్ గురించి మీసేవ కేంద్ర నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు మరియు తప్పులు లేకుండా అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ ద్వారా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు మరల దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మళ్లీ దరఖాస్తు



చేయాలని నిర్ణయం వారి ఇష్టం. ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజన్ చార్టర్, మీసేవ ఫ్లెక్సీస్, ఇంటర్నెట్ , స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరఖాస్తు దారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా రుసుము తీసుకున్నట్లయితే అట్టి మీసేవ కేంద్రం పైన కఠిన చర్యలు తీసుకుంటామని మీసేవ కేంద్ర యజమానులను హెచ్చరించారు.దరఖాస్తుదారునికి తప్పనిసరిగా మీసేవ రశీదు పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. అలాగే లేబర్ కార్డు గురించి ముఖ్య సూచన: రాష్ట్రంలో నిర్మాణ



కార్మికుల ప్రయోజనం కోసం తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ శాఖ ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సర్వీసును అందరూ సద్వినియోగం చేసుకోవాలి.అనధికారిక లొకేషన్లలో మీసేవ లాగిన్ ఉపయోగించి లేబర్ కార్డు దరఖాస్తు చేసినట్లయితే అట్టి మీసేవ కేంద్రాన్ని మరియు లాగిన్ ఐడిని పూర్తిగా డి-ఆక్టివేషన్ చేయబడునని మీసేవ కేంద్ర యజమానులను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు.మరియు మీసేవ రసీదులో ఉన్న నిర్ణీత రుసుమును మాత్రమే తీసుకోవాలని ఎక్కువగా తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాచర్ల కాలేజి దగ్గర ఆర్టీసీ రెక్వెస్టు స్టాపు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నా విద్యార్థులు

తెలంగాణ పత్రిక ఎల్లారెడ్డిపేట మండలం12 ఫిబ్రవరి కరీంనగర్ నుంచి పిట్లం వరకు సాంక్షన్ అయిన 4 వే గత ఆరు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం 500 కోట్లు రిలీజ్ చేయగా ఇప్పటిదాకా గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిధులు పక్క దారికి మళ్ళిస్తూ ఇప్పటికీ పనులు సత్తనడక నడవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు దీనితోపాటు గ్రామంలో సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి కామారెడ్డికి వెళ్లే రహదారిలో రాచర్ల గొల్లపెల్లి 24 గ్రామాల కూడలి ఇందులో రాజన్న గొల్లపల్లి గ్రామం దాదాపు చుట్టుపక్కల 10 కిలోమీటర్ల వరకు దాదాపుగా 10- 12 గ్రామాలు ఉంటాయి రాత్రి వేళలో ఉదయము వేళలో మరియు రాత్రి వేళలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు ఎస్సీ కాలనీ ఆనుకొని అంబేద్కర్ నగర్ కాలనీ అనుకుని ప్రముఖ రాచర్ల జూనియర్ కాలేజీ ఆనుకొని కిష్టం పల్లి మరియు కోరుట్లపేట గ్రామాలకు వెళ్లే మార్గాలు బండ లింగంపల్లి సింగారం ఇతర గ్రామాలు గొల్లపల్లి రాజన్న జూనియర్ కాలేజీ పక్క ఉన్న డాంబర్ రోడ్డు ద్వారానే వెళ్ళవలసి వస్తుంది సదరు ఈ ప్రాంతము బస్టాండుకు ఒక కిలోమీటర్ దూరం పరిధిలో ఉంటుంది ఇందువల్ల ప్రజలు మరియు విద్యార్థులు విద్యార్థినిలు ఎంతో దూరం నుంచి వ్యాయా ప్రయాసలు పడుతూ నడుచుకుంటూ కాలేజీలకు వెళ్లడం దాని ద్వారా ఆలస్యం కావడం వల్ల వాళ్లకున్న అమూల్యమైన సమయము వృధా అవుతుంది దీనితోపాటు ఇదే దారి వెంట వెళ్లే మిగతా మారుమూల ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ అంబేద్కర్ కాలనీ చౌరస్తా అనేది ఎల్లారెడ్డిపేట బస్టాండ్ తర్వాత రెండో ప్రాధాన్యత సంతరించుకొని ఉన్నది కానీ ఇక్కడ ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు కావాలని ఆపకుండా ప్రయాణికులను ఎక్కించుకోకుండా మరియు ప్రయాణికులను దించకుండా ఒక కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది వాళ్లని లిఎక్కించుకోవడం దించడం ద్వారా ప్రజలు విద్యార్థులు కాలనీవాసులు మారుమూల ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ప్రజలు విద్యార్థులు ప్రత్యేకంగా స్త్రీలు విద్యార్థులు విద్యార్థినిలు చాలా భయాందోళనకు గురవుతున్నారు ఇందువల్ల అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అందే బాబు వైస్ ప్రెసిడెంట్ అందె ప్రవీణ్ పైవారు సిరిసిల్ల మరియు కామారెడ్డి ఆర్టీసీ బస్సు యాజమాన్య సంస్థలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు దానితోపాటు ఏ విధంగా అయినా ఇక్కడ ఒక బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల ప్రజలు స్త్రీలు విద్యార్థినిలు చాలా ఇబ్బంది పాలవుతున్నారు పై విషయాన్ని గత పది సంవత్సరాల నుంచి అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షుడు మరియు వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రాచర్ల కాలేజీ విద్యార్థినీలు మరియు మారుమూల ప్రాంత ప్రజల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆర్టీసీ సిరిసిల్ల డిపో కామారెడ్డి డిపో మిగతా ఏ డిపో వాళ్లు పట్టించుకోకపోవడం వల్ల అక్కడ బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల అక్కడ బస్సు షెల్టర్ నిర్మించకపోవడం వల్ల ప్రజలు విద్యార్థినులు ఆర్టీసీ బస్సులకు ఎదురుగా నిలబడి చెయ్యిలిపైకెత్తి ఆపినా కూడా బ్ ఆపకుండా నిర్లక్ష్య ధోరణితో వెళ్లడం గమనించినరాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ చైతన్య యూత్ ప్రెసిడెంట్ అండ్ బాబు మరియు వైస్ ప్రెసిడెంట్ అందే ప్రవీణ్ మరియు సభ్యులు వీ రతోపాటు ఉన్న 25 మంది యూత్ సభ్యులు వారి సొంత ఖర్చులతో కూలీ చేసుకొని కూడగట్టుకున్న డబ్బులతో ప్రజల సౌకర్యార్థం కోసం విద్యార్థినుల సౌకర్యార్థం కోసం మారుమూల ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం ఎక్కడ బస్సు షెల్టర్ నిర్మాణానికి ప్రభుత్వం మరియు తెలంగాణ రవాణా సంస్థ సహకారం అందించకపోవడం వల్ల వీళ్ళు సొంతంగా షెల్టర్ నిర్మించడానికి సంసిద్ధులై కార్యచరణ ప్రణాళిఅంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగ అతి త్వరలోనే ఇక్కడ బస్సు షెల్టర్ మరియు ఇతర వసతులు కల్పించి ప్రజలకు రాజ్యాంగ కాలేజ్ విద్యార్థినులకు మరియు మారుమూల ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతమైన బస్సు షెల్టరు మరియు రిక్వెస్ట్ స్టాపు కోసం పనులు ప్రారంభించినారు ఇందు విషయంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు విద్యార్థినులు రాజకీయ నాయకులు ప్రజలు రాజన్న గొల్లపల్లి అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షులు బాబుకు మరియు వైస్ ప్రెసిడెంట్ అందరూ అందరు ప్రవీణ్ లకు ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి ఉన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చైతన్య యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మరియు సభ్యులందరూ మాట్లాడుతూ అంబేద్కర్




యొక్క ఆశయాలను నెరవేర్చడానికి తమ వంతు ఏ కార్యక్రమం అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు నీతో పాటు గ్రామంలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో నిరుపేద దళిత మరియు అనాథలు వృద్ధులకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ప్రజలు గ్రామస్తులు రాజకీయ నాయకులు ఎంతగానో అభినందనలు తెలియజేయడం విశేషం కొసమరుపు ఏమనగా ఒక ప్రభుత్వం చేయని కార్యక్రమం అంబేద్కర్ చైతన్య యూత్ అనే కష్టపడి పని చేసుకునే ఒక యూత్ వారి రోజువారి కష్టార్జితంతో చేస్తున్న ఈ అద్భుతమైన కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ వివిధ పార్టీల నాయకులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ పర్యటన రద్దు చేసుకున్నారు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:- వరంగల్ వచ్చే ధైర్యం లేక రాహుల్ గాంధీ పారిపోయారని కవిత ఆక్షేపించారు.హామీలపై ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.అదే వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అమలే కాలేదన్నారు.వరంగల్ డిక్లరేషన్ పై రైతులు ప్రశ్నిస్తారని రాహుల్ గాంధీ భయపడ్డారని ఎమ్మెల్సీ కవిత ఆక్షేపించారు.ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని కవిత అన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మడం లేదని ఎన్నికలప్పుడు తీసుకొచ్చారన్నారు. నుంచి నాయకులనుసోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ వచ్చి చిలుక పలుకులు పలికారని ఆమె ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి ముఖం కాదు... సోనియా, ప్రియాంకా, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారన్నారు.తెలుగు దినపత్రికఅధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాకీపడ్డ 35 వేల రూపాయల ను ప్రతీ మహిళా బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా శంఖారావం ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత అన్నారు.రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ రేటు 20 శాతం పెరిగిందన్నారు.ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో



దొంగలు చెలరేగుతున్నారుకేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని ఆరోపించారు.భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సిరావడం బాధాకరమన్నారు.18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇస్తామని రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు.పై అక్కసుతో కేసీఆర్ కిట్ లను నిలిపివేసిన కాంగ్రెస్ప్రభుత్వం,మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్న రేవంత్ రెడ్డిఆస్పత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. తక్షణమే దాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వన దేవత లను దర్శించుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: తాడ్వాయి మండలం లోని బయ్యక్క పేట గ్రామంలో మరియు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల ను దర్శించుకున్న కాకులమర్రి లక్ష్మణ్ బాబుఅనంతరం వారు మాట్లాడుతూ,మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి వారు కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పోరిక గోవింద నాయక్,కాకులమర్రి ప్రదీప్ రావు.మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్. తాదూరి రఘు.వలీ బాబా .వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు. సమ్మక్క సారలమ్మ పూజార్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఉండాలి



**- కాంగ్రెస్ మండల కమిటీ చిటమట రఘు.**

ఏటూరునాగారం ఫిబ్రవరి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరు నాగారం ఓడవాడ అభయాంజనేయ స్వామి హనుమాన్ గుడి మూడుసంవత్సరాలు పూర్తి చేసుకుని ఆంజనేయస్వామి వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పూజలో పాల్గొని ప్రజలు ఎల్లవేళలా ఆయురారో గ్యాలతో వ్యాపార వృద్ధిలో అందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని హెూమం పూజలలో పాల్గొనడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేయడానికి మా వంతు సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, శివాలయం గుడి చైర్మన్ మడుగురి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,, ఉప సర్పంచ్ కార్ల అరుణ, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట్కూరి రాధిక,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కొండకోర్ల పోశాలు, కర్నె సత్యం, దొంగిరీ మధు, చెల వినయ్, మండల ఉపాధ్యక్షులు ఎండి రియాజ్ కుక్కల రాములు, చేన్నం ఎల్లయ్య, కార్ల తరుణ్ ,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగతనం

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 12 నిత్యం రద్దీగా ఉండే సుందరయ్య నగర్ లో పట్టపగలే దొంగతనం జరిగింది. ఒంటరిగా ఉన్న వృద్ధురాలు పై దొంగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు కారులో వచ్చిన నలుగురు యువకులు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకట్రావమ్మను (65)సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఇద్దరు యువకులు ఆమె చేతులు కాళ్లు కట్టేసి అరవకొండ మూతికి స్టిక్కర్ వేసి దొంగలు పది తులాల బంగారం, 15 వేల నగదు దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటన వైరా మున్సిపాలిటీ బుధవారం చోటు చేసుకుంది. ఏసిపి రెహమాన్ సీఐ సాగర్ వివరాల మేరకు. శీలం యుగంధర్ రెడ్డి ఇంట్లో బుధవారం పట్టపగలు దొంగతనం చోటు చేసుకుంది. ఇంట్లో బీరువాలో 15 లక్షల విలువైన 18 తులాల బంగారం నగలు చోరీ అపహరణకు గురైంది అని బాధితురాలు వెంకట రావమ్మ తెలిపింది పట్టపగలు జనసమూహం ఉన్న కాలనీలో దొంగతనం జరగడంతో వైరా పట్టణ ప్రజలు హడలెత్తుతున్నారు. బాధితురాలు కుమారుడు శీలం యుగంధర్ రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్ళాడు కోడలు ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలని ఆసరా చేసుకున్న దొంగలు సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఆమెపై దాడికి పాల్పడ్డారు మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సంఘటన స్థలాన్ని ఏసిపి రహమాన్ సిఐ సాగర్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు

## నేత కార్మికులకు ప్రభుత్వం ఇప్పుడు అండగా ఉంటుంది

**- కాముని వనిత, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు.**



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక). సిరిసిల్ల నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కామన్ వనిత అన్నారు. బుధవారం తెలంగాణ పత్రికతో ఆమె మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. స్వశక్తి సంఘాల మహిళలకు ఇందిరా శక్తి పథకంలో భాగంగా చీరలు అందజేయనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికుల ఉపాధి కోసం 4.24 కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 లోపు చీరలు సిద్ధం చేయాలని కోరారు. చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లకు కు సిరిసిల్ల నేత కార్మిక పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాలో ప్రచారం నిర్వహించారు. బుధవారం సిరిసిల్ల బార్ సోసియేషన్ సభ్యులు కలిసి మొదటి ప్రాధాన్యత ఓట్లు తనకే వేయాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి వెంట రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ అన్నల్ దాస్ వేణు, న్యాయవాదులు వరద మారుతి, కోడి లక్ష్మణ్, సంగీతం సాయిరాం, కైలాస్, నరేష్ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి మొక్కలను సాగుచేస్తు, గంజాయిని తాగుతూ అమ్ముతున్న వ్యక్తుల పై కేసు నమోదు రిమాండు

సిరిసిల్ల, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ మాట్లాడుతు... నిందితులు ఒడిష రాష్ట్రానికి చెందిన దేబ్రట్ ధాలి, మాలే మాలిక్ అనువారు సిరిసిల్లాలో గల పెద్దూరు శివారులోని మెడికల్ కాలేజీ పక్కన గల రేకుల షెడ్డు నందు ఉంటూ నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజీలో సెంట్రింగ్ పని చేసుకుంటూ వుంటూ వారి రేకుల షెడ్డు వద్ద భూమిని తవ్వి గంజాయి విత్తనాలను చల్లి అప్పటి నుండి ప్రతి రోజు నీటిని పెడుతు నిషేదిత గంజాయిని సాగు చేస్తూ గంజాయి తాగుతూ అదే విదంగా వారితోపాటు పని చేసే నిందితులైన ప్రణబ్ సింఘా, సాగర్ సర్కార్, జిబాన్ బిశ్వాస్, రంజీవ్ సింఘా అను. వారు కూడా గంజాయి తగుతున్నారని నమ్మ దగిన సమాచారం మేరకు పెద్దూరు శివారులోని మెడికల్ కాలేజీ పక్కన గల రేకుల షెడ్డు ల వద్దకి వెళ్లి చూడగా నిషేదిత గంజాయి మొక్కలు వున్నాయి. పంచుల సమక్షంలో నిందుతుల ను పట్టుకొని వెంటనే %ూ.జు.ూ% , తహసిల్దార్ గారిని పిలిపించగ %ూ.జు.ూ% గారు అట్టి మొక్కలను నిషేదిత గంజాయి మొక్కలుగా నిర్ధారించగా అందులో నుండి 12 గంజాయి మొక్కలను వేర్ల తో సహా పీకి పంచుల సమక్షంలో సీజ్ చేసి మిగతా 40 మొక్కలను తహసిల్దార్ గారి సమక్షంలో ద్వంసం చేయనైనది. మొత్తం గంజాయి మొక్కల విలువ 5,20,000/-. నిందితులైన 1. ప్రణబ్ సింఘా, 2. సాగర్ సర్కార్, 3. జిబాన్ బిశ్వాస్, 4. రంజీవ్ సింఘా అను వారి వద్ద నుండి 50 గ్రాముల ఎండిన గంజాయి మరియు గంజాయి తగుటకు వాడే పైపులను స్వాదినం చేసుకోనైనది. అని తెలిపినారు.





**నిందుతుల వివరాలు:**

%ూ%1. దేబ్రట్ ధాలి, తండ్రి నకుల్ ధాలి, 45సంవత్సరాలు, కులం: పండిత్, వృత్తి :సెంట్రింగ్ వర్క్, %తీ/శీ% లచ్చిపేట , భూబాన్ పల్లి, మల్కన్ గిరి జిల్లా, ఒడిషా స్టేట్. ప్రస్తుతం పెద్దూర్ మెడికల్ కాలేజీ, సిరిసిల్ల%ూ%2.మాలే మాలిక్ %ం/శీ% విద్యాధర్, 50 సంవత్సరాలు, కులం: హరిజన్, వృత్తి: లేబర్ %=/ూ% బడనొకోన, బ్రహ్మన్సాహి, కేంద్రాపారా జిల్లా, ఒడిశా రాష్ట్రం%ూ%3.ప్రణబ్ సింఘా %ం/శీ% సబల్ సింఘా, 23 సంవత్సరాలు, కులం: థాతి, వృత్తి: లేబర్ %=/శీ% ధబ్లాట్ ప్రసాద్పూర్, ధబ్లాట్, సౌత్ 24 పరగణాలు, పశ్చిమ బెంగాల్, %ూ%4. సాగర్ సర్కార్ %ం/శీ% నిరంజన్ సర్కార్, 19 సంవత్సరాలు, కులం: మాజి, వృత్తి: లేబర్ %=/శీ% తిడాహా, దిన్హాటా, కూచ్ బెహార్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ స్టేట్, %ూ%5.జిబాన్ బిశ్వాస్ %ూ/ూ% బాలు బిశ్వాస్, 26 సంవత్సరాలు, కులం: మాజి, %ూజజ%: లేబర్ %=/ూ% ఖరీజా గిటాల్దాహా, దక్సిన్ ఖార్జియా గిటల్దాహా, కూచ్ బెహార్ జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం. %ూ%6. రంజీవ్ సింఘా %ం/శీ% శంబా సింఘా, 21 సంవత్సరాలు, కులం: కేశవ్ %=/శీ% తిడాహా, దిన్హాటా, కూచ్ బెహార్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ స్టేట్,

**స్వాదినపరుచుకొన్న వాటి వివరాలు:**

**1.నిషేదిత గంజాయి మొక్కలు 12**

**2.50 గ్రాముల గంజాయి**

**3.మొబైల్ ఫోన్స్ 6**

**4.గంజాయి త్రాగే పైపులు 2**

**ఎవరైనా నిషేదిత గంజాయి మరియు ఇతర మదక ద్రవ్యాలను తీసుకొన్న అమ్మిన రవాణా చేసిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు తిసుకోనబాడునని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ హెచ్చరించారు**

## ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి

తెలంగాణ పత్రిక న్యూస్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ భారతీయ బౌద్ధ మహా సభ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాంకిడి కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ) ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ నిరుపేద కుటుంబంలో జన్మించిన నీతి నియమాలు, దైవభక్తి తో పాటు సమాజంలో అంటరానితనాన్ని దూరం చేయడానికి నిరంతరం కృషి చేశారని, అదేవిధంగా అణగారిన కులాలకు విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పారని అన్నారు. అంతకుముందు బుద్ధవంధనతో కార్యక్రమాన్ని ప్రారంభించి శరణతాయ్ తో ముగించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, మతా సైనిక దళ్ జిల్లా ఇంచార్జ్ దుర్గం సందీప్ ,మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు జయరాం ఉప్రే , బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం



హంసరాజ్ బౌద్ధ సమాజ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, సమతా భారతి ఐక్యవేదిక నాయకులు డోంగ్రి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం పెంటు,రోషన్, అరుణ్, ప్రతాప్,రమేష్, మనోజ్, దుర్గం శ్రీనివాస్, బలవంత్, దుర్గం చింటూ, శ్రీధర్, శ్రీకాంత్, కిరణ్, దుర్గం ప్రశాంత్, దిలాజి, ప్రదీప్, బాబురావు రా, శ్యామ్ రావు,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వాములు కావాలి



**- తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి**

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక)మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన యలమంచిలి ఆదిశేష సాయి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు నిర్మించిన గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని గదులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవలో ముందుండాలని ప్రతి తండ్రి తమ పిల్లలను ఆదర్శవంతంగా పెంచి మంచి సత్ప్రవర్తనతో ముందుకు పోయేలాగా, మంచి విద్యాబుద్ధులతో పాటు మంచి నడవడికను అలవాటు చేయాలని నేడు మనం మన తల్లిదండ్రుల పట్ల ఎలా ప్రవర్తిస్తామో మన పిల్లలు భవిష్యత్తులో అలాగే ప్రవర్తిస్తారని అందుకే మన ఎదుగుదలకు మనకోసం ఎన్నో రకాలుగా అహర్నిశలు కృషిచేసి పెంచి పెద్ద చేసిన మన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని సమాజంలో అనాథ శరణాలయాలు ఉండాలి కానీ వృద్ధాశ్రమాలు ఉండకూడదని ఎవరూ లేని అనాథలకు ఆశ్రయం కల్పించేందుకు మాత్రమే ఈ అనాథ శరణాలయాలు ఉపయోగపడాలి కానీ వృద్ధాప్యం వచ్చాక పిల్లలు ఉండి తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలోకి పంపించడం బాధాకరమని అందుకే సమాజంలో ఎవరు లేని అనాథలకు అండగా నిలిచేందుకు ఇలాంటి అనాథ ఆశ్రమాలు ఉండాలి అంతేకానీ అన్ని ఉండి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఇలా అనాథ ఆశ్రమంలో చేర్పించడం బాధాకరమని అలాగే వారి కుమారుడు జ్ఞాపకార్థం యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు ఇలా అనాథ ఆశ్రమంలో వారికోసం నాలుగు రూములు కట్టించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ శ్రీనివాసరావు గారి దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని అలాగే 25 సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుంటున్న నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయమని అన్నారు. డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు కోదాడ డిఎస్పి యం శ్రీధర్ రెడ్డి ముత్తవరపు పాండురంగారావు దాతలు యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ వెంకట నరసయ్య ఓరుగంటి ప్రభాకర్ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ పబ్బాగీత నర్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి






**- నర్సంపేట పట్టణంలో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు.**

**- అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సిపిఐ %ఱ%యు%ఠ% ఆందోళన**

నర్సంపేట ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు.ఎం సి పి ఐ%ఱ% యు%ఠ% పార్టీ. నర్సంపేట పట్టణం నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో , మరియు ద్వారకపేట రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎంసిపిఐ%ఱ% యు%ఠ% రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు . ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని ,సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే నెలల తరబడి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వకుండా , అదే డబ్బున్న బడాబాబులు డబ్బులకు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్ఛగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు .వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎం సి పిఐ%ఱ% యు%ఠ% డివిజన్ నాయకుడు అనుమాల రమేష్ ,విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ,టౌన్ నాయకులు బైరబోయిన నరసయ్య జన్ను విజయ దొమ్మాటి విమల జి లక్ష్మి జే , సమ్మక్క ,అరుణ తదితరులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు పంపిణి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలో బత్తుల మల్లయ్య గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించినారు.అతడికి బిఆర్ఎస్ సభ్యత్వం ఉండటం వలన నామిని అతని కుమారుడు బత్తుల నాగేష్ మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ఆవునూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులందరి సమక్షంలో వారి ఇంటికి వెళ్లి 2 లక్షల రూపాయల చెక్కు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మ రెడ్డి, సీనియర్ నాయకులు కనమెని పద్మ రెడ్డి, నక్క దాసరి రవి, ఫ్యాక్స్ డైరెక్టర్ సతీష్ చందర్ రావు, రామలక్ష్మణ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,నాయకులు కుంబాల మల్లారెడ్డి, బోయిని రవి, గంగడి మల్లారెడ్డి, జక్కుల యాదగిరి, డి ఆర్ . చందు, బోయిని బిక్షపతి, బత్తుల భాస్కర్, రొడ్డ దేవదాసు, పిట్ల చంద్రయ్య , జక్కుల నర్సింలు , ఎండి నజీర్, బత్తుల శ్రవణ్, సోషల్ మీడియా వారియర్స్ దాసరి విశ్వనాథం పరిధిపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**-మాస్టర్ ట్రైనర్లు**

**-ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు శిక్షణ**

సిరిసిల్ల, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక)ఆర్ఓలు, ఏఆర్ఓలు ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగినివృత్తిచేసుకోవాలనిసూచించారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, పార్టీ గుర్తుల కేటాయింపు బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు మోడల్ కూడా కండక్ట్ తదితర అంశాలపై పది మంది మాస్టర్ ట్రేడర్లు వివరించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ



బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మాస్టర్ ట్రైనర్లు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన రైతు జేఏసీ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12తన గోడను గోడును కష్టాలను వినాలని కోరుతూ రాజపేట మండల రైతు జేఏసీ బృందాన్ని బుధవారం పాముకుంట రెవెన్యూ పరిధిలోని కాకర్ల వెంకటమ్మ ఆహ్వానించి రోధిస్తూ పరిస్థితులను వివరించింది. ఎండిన పంట పొలాలను బుధవారం పరిశీలించిన రాజపేట మండల రైతు జేఏసీ బృందం వెంకటమ్మ కష్టాన్ని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ పూర్తి వివరాలు సేకరించారు. 178 నుండి 79 సర్వేనెంబర్ లోని నాలుగు ఎకరాల విస్తీర్ణం వ్యవసాయ భూమిలో మూడున్నర ఎకరాలు తరిపొలం పారుతుండగా, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎకరం భూమి మాత్రమే సాగు చేసినట్లు చెప్పారు. బోరు ఎండిపోగా మరో 600 ఫీట్లు బోరు వేయగా లక్ష రూపాయలు ఖర్చు అయిందని,ఈ కరువు కాలంలో రెండు లక్షల రూపాయలు పెట్టుబడి కాగా పొలం ఎండిపోయింది అన్నారు. కాల్వల ద్వారా సాగునీరే పరిష్కారమని ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత హామీ ఇచ్చిన ప్రభుత్వ బీర్ల ఐలయ్య పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే కాళేశ్వరం 15 ప్రాజెక్టు ద్వారా సాగునీరు రాజపేట మండలానికి అందివ్వాలని ఎర్రగోకుల జస్వంత్ అన్నారు.రాజపేట మండలానికి కాలువల



ద్వారా సాగునీరు రాక గొలుసు కట్టు చెరువులు నిండక భూగర్భ జలాలు అడుగంటి పోవడం, సేద్యం తక్కువ కావడం కష్టపడి సేద్యం చేసిన పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఆలేరు ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జేఏసీ రైతులు కాకల రామచంద్రం,నాగపురి పుల్లయ్య, చిగుళ్ల బీరయ్య సోమలింగం, సంధిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కండ్లముందే ఎండిపోతున్న పంటలను చూసి రోధిస్తున్న రైతు కుటుంబాన్ని వారు ఓదార్చారు.

# మిర్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి...

**- క్విం.రూ.25 వేలు చెల్లించాలి..సిపిఐ ఎంఎల్.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 12: మిర్చి పంటను ప్రభుత్వ సంస్థచే కొనుగోలు చేసి క్విం.రూ.25,000 ధర చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆలేరు సమీపంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతోనే మిర్చి ధర రూ.12 వేలకు పడిపోయి పెట్టుబడి కూడా రాక రైతులు కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మిర్చి ధర పెరిగినా ఇక్కడ పడిపోవడం దారుణమన్నారు.డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ..మిర్చి సాగు ఖర్చు రెండింతలు పెరిగిందని,ధర లేక కర్షకులు అప్పుల పాలయ్యారని ధర పెంచకుంటే రైతులతో కలిసి



ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఈర్ల వెంకన్న, కావటి రమేష్,సుధాకర్,ప్రభాకర్,యాకోబు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి, మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,ఫిబ్రవరి 12(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం (జె) తొర్రురు గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించి, ప్రజల అభివృద్ధి, శాంతి, సమృద్ధి కోసం స్వామి ఆశీర్వాదాలు కోరారు.(జె) తొర్రురు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అద్భుతంగా నిర్వహించబడింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. దైవానుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం అదే గ్రామంలో కొమరవెల్లి మల్లన్న పట్నానికి వెళ్లి, మల్లన్న స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి ఆశీర్వచనం అందజేసి, ప్రసాదం ఇచ్చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..భక్తి, భవితవ్యాన్ని మార్చగల గొప్ప శక్తి. ఇలాంటి పవిత్రమైన వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కొమరవెల్లి మల్లన్న స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆనందంగా ఉండాలి అని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే హాజరుతో భక్తులలో ఆనందం నెలకొంది.



ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యేని గౌరవించి, కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలతో కలిసిమెలిసి ఉండే నాయకురాలు మా ఎమ్మెల్యే , స్వయంగా వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అని భక్తులు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమం ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే ప్రజల మతపరమైన, సాంస్కృతిక విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మరోసారి నిరూపించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస్తామన్న హామీ ప్రజలకు ఇచ్చారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# ఘనంగా వెంకటరావుపేట స్తంభ నరసింహస్వామి జాతర ఉత్సవాలు





మల్లాపూర్ ఫిబ్రవరి 12 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం, పూర్ణాహుతి అత్యంత వైభవంగా జరిగింది. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ స్వామి వారు ఇక్కడ వెలిసినప్పటి నుండి 22 సంవత్సరాల నుండి రాళ్ల వర్షం ఈ గ్రామంలో పడలేదని దానికి కారణం స్తంభం లక్ష్మి నరసింహస్వామి అని పేర్కొన్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామికి పూజలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో చక్రపాణి మాధవాచార్యులు ఆలయ అర్చకులు గోవిందుల విజయ్ గోవిందుల అంజయ్య నిర్వహించారు.అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్గ ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు, బిజెపి సీనియర్ నాయకులు భోగ శ్రావణి మరియు కార్యకర్తలు యువకులు గ్రామ ప్రజలు,మహిళా సంఘాలు మరియు అన్నదాన కార్యక్రమంలో మహిళలు ఎంతో ఉత్సాహంతో సేవ చేశారు. మీరు వెంట గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె పెద్దిరెడ్డి కోశాధికారి మేడారపు మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ తోట తిరుపతి, ఉపాధ్యక్షులు మీనగు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు కొడిమ్యాల రవి,మచ్చర్ల దశ రెడ్డి జోగుల రాజేశం,మరియు కార్యకర్తలు యువకులు గ్రామ ప్రజలు,మహిళా సంఘాలు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్


గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ రెండు రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మృతి చెందిన కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. మృతుని ఆర్థిక బాధలు తట్టుకోలేక మృత్యువాత పడటంతో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోవడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. ఇటీవలే రవీందర్ తండ్రి మల్లయ్య కూడా ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. ఇలాంటి దురదృష్ట సంఘటన జరగడం పట్ల వారి కుటుంబానికి సానుభూతి తెలిపి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి



రమేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, నాయకులు యాదగిరి, బిక్షపతి, నరేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలోనీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 40వ కళ్యాణ(జాతర) మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు..స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు..!ఈ కార్యక్రమంలో అర్చకులు సీతారాం పంతులు, మాజీ సర్పంచ్ గడిల గంగ ప్రసాద్, కిరణ్ రావు, అంజయ్య, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12కథలాపూర్ మండలం పోతారం, గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవాలయంలో ఉదయం వేళ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారి కల్యాణానికి మాజీ సర్పంచ్ జలంధర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాలపు నారాయణ, వైస్ చైర్మన్ పెండెం నరేష్,మాజీ సర్పంచ్ జలంధర్, మల్లేష్, అంజయ్య, మనోజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరి



ప్రసాద్ , నరేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల రూరల్ మండలం అంబారిపేట లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 జహీరాబాద్ పంచముఖ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా గణపతి సరస్వతి గౌరీ గాయత్రి మృత్యుంజయ మహా మంత్రంతోపాటు హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోత్రం భజన హిందూ ధర్మం పై చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జైశ్రీరామ్



# వాగుపై హై లెవెల్ బ్రిడ్జి తక్షణమే నిర్మించాలి







**-నల్లాల బాయి ద్వారా గ్రామ ప్రజలకు తాగునీరు అందించాలి!**
**-న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలోరాస్తారోకో!**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13కొలనుపాక ఆలేరు రహదారిపై గల పెద్దవాగుపై తక్షణమే బ్రిడ్జి పనులు చేపట్టాలని, గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణ పరిష్కారంగా పాత నల్లాల బావిధార గ్రామ ప్రజలకు నీటిని సరఫరా చేయాలని వాటర్ ప్లాంట్,తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొలనుపాక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొలనుపాక మెయిన్ రోడ్డుపై గంటసేపు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు పోసినప్పటికీ చాలీచాలక ఇబ్బందులు పడుతున్నారు అలాగే వాటర్ ప్లాంట్ కు మిషన్ భగీరథ నీరు సరఫరా లేని మూలంగా గ్రామంలో ఫిల్టర్ నీరు లేక ప్రైవేట్ వాటర్ ప్లాంట్ వారు సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపించారు అలాగే సాగునీటి కోసం వాగులో నీటిని వదిలిన మూలంగా అనేక మంది ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు గత నెల రోజులుగా పదిమంది వాగులో పడి గాయాల పాలయ్యారు ఒకరు మరణించారు.కాబట్టి గతంలో మంజూరైన ఐలవలు బ్రిడ్జి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.వెంటనే వాగుపై హై లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.కొలనుపాక చుట్టూ వాగులు ఉన్నందున ప్రతి సంవత్సరంలో ప్రజలు ఉంటున్నారని రాకపోకలను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కావున వెంటనే చుట్టూ ఉన్న వాగులపై వంతెనలను నిర్మించాలని డిమాండ్ చేశారు గ్రామంలో ఉన్న చెరువులను తపస్ పల్లి ద్వారా చెరువులు నింపాలని డిమాండ్ చేశారుకాబట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే గ్రామం పట్ల చొరవ తీసుకోవాలని కోరారు

# మే నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు

**- పదవ తరగతి పరీక్షల తర్వాతే ఎన్నికలను నిర్వహించాలి**
**- సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి వినతి**

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల కాలపాలితి ముగిసి సంవత్సరము కావస్తోంది. అయినా ఎన్నికల నిర్వహణపై ఇంతవరకు స్పష్టత రాలేదు. ఇప్పుడు అప్పుడు అంటూ మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో ఒక తేదీని మాత్రం ప్రభుత్వం ప్రకటించలేదు. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణహణ కోసం అవసరమైన శిక్షణ అధికారులకు కూడా ఇస్తుంది. అయితే ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం సరిఅయిన నిర్ణయం కాదంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం విమర్శిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహారెడ్డికి సర్పంచుల సంఘం వినతి పత్రం అందజేసింది. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రధానమైన పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని సర్పంచుల సంఘం వినతి పత్రంలో కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు



విద్యాభ్యాసంపై ప్రభావం పడుతుందని, ఈ క్రమంలో వారు ఏకాగ్రత కోల్పోయి తీవ్ర ఒత్తిడికి లోన అయ్యే ప్రమాదం ఉన్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని వారు వినతిపత్రంలో కోరారు. అలాగే గత ఐదు సంవత్సరాల లో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి వాటికి సంబంధించిన బిల్లులు అందక పోవడంతో సర్పంచులు ఆర్థికంగా ఇబ్బందుల్లో కూరుకుపోయారని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్కు కోరుతూ వినతి పత్రం అందజేశారు.

# జ్ఞానంతో పాటు సంస్కారం అవసరం






**-టి యూ డబ్ల్యూ జే అధ్యక్షులు కె.విరాహత్ అలీ**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12విద్య అనేది మనిషికి కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుందని,అయితే జ్ఞానంతో పాటు సంస్కారాన్ని అందిస్తేనె ఆ విద్యకు సార్థకత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు.మంగళవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని ఎస్.యం.ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన త్రివేణి హైస్కూల్ 17వ,వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు చదువుల్లో డిగ్రీలు పొందడం ద్వారా సమాజంలో విద్యావంతులుగా మాత్రమే గుర్తింపు పొందగలుగుతారని,అదే సంస్కారంతో కూడిన విద్యను అభ్యసిస్తే సమాజంలో ఉత్తములుగా పేరు ప్రతిష్టలు గడించే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.నేడు రాకెట్ వేగంతో సాంకేతిక రంగం దూసుకెళ్తుండడంతో సమాజం ఎంతో మురిసిపోతుందని, కానీ దాని నుండి సంభవిస్తున్న దుష్పరిణామాలను మాత్రం పసిగట్టక పోవడం విచారకరమన్నారు.సాంకేతిక రంగ అభివృద్ధిని స్వాగతిస్తూనే,అందులో దాగివున్న మంచి, చెడులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్యార్థులు సమయం విలువను మరచిపోకుండా పొదుపుగా దానిని వినియోగిస్తూ గమ్యానికి చేరుకోవాలన్నారు.చదువుతో డబ్బులు సంపాదించాలనో,ఇతరులను అనుకరించాలనో అనే ఆలోచనలతో కాకుండా,జీవితంలో విజయం సాధించాలనే ఆలోచనతో ముందుకెళ్తేనే లక్ష్యం నెరవేరుతుందని విరాహత్ అలీ సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హిస్టరీ ప్రొఫెసర్ శ్రీనివాస్, మండల విద్యాధికారి గురువా రావు,పాఠశాల చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి,ప్రిన్సిపాల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల తీరు హాస్యాస్పదం..

**-చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు.**



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ గురించి బిఆర్ఎస్ నాయకుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులతో కలిసి మాట్లాడారు. బీసీల గురించి కపట ప్రేమ చూపిస్తున్న బిఆర్ఎస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గతంలో సర్వే చేశామని చెప్పుకుంటున్న నాయకులు ఎందుకు ప్రజల ముందు ఉంచలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటే అనవసర విమర్శలు చేయడం తగదని మండిపడ్డారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు. రాగులజగన్ .కల్లూరి చందన. నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్. భీమారపు శ్రీనివాస్. చేన్నమనేనికమలాకర్ రావు. గుండ్లపల్లి గౌతమ్. గడ్డం కిరణ్. తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ క్రాప్ట్ సర్వే నిర్వహించిన వ్యవసాయ అధికారి ప్రణీత

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 12)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని బోయినిపల్లి, నరసింగాపూర్,రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో జరుగుతున్నట్టి డిజిటల్ క్రాప్ సర్వే ని మండల వ్యవసాయ అధికారి కె. ప్రణిత , ఏ ఈ ఓ లు శ్రీదేవి, రవళి, రైతులతో కలిసి పరిశీలించటం జరిగింది.మండలం లో ఇట్టి డిజిటల్ క్రాప్ సర్వే కి బోయినిపల్లి, నరసింగాపూర్, విలసాగర్, స్థంబంపల్లి, గ్రామాలు ఎంపిక కావడం జరిగింది, ఇప్పటి వరకు 2575 ఎకరాల లో పంట నమోదు ఫోటోలతో సహా నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పంటలను పరిశీలిస్తూ రైతులకు ఈ క్రింది సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి లో అగ్గి తెగులు సోకుటకు అనుకూలంగా ఉన్నందున, తెగులు గమనించినట్లయితే నివారణకు ట్రై సైక్లాజోల్ 0.6 గ్రా లేదా ఐసో ప్రోథైయోలిన్ 0.5. %ఎశ్రీ% లేదా కాసుగమైసిన్ 2.5 %ఎశ్రీ% లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి . తెగులు సోకిన పంటలకు యూరియాని వేయకూడదు.సల్ఫైడ్ దుష్ప్రభావం అనగా వరి పిలకలు ఎండిపోయినట్లయి, వేరు గమనిస్తే నల్లగా మారిపోతే, వరి పంటలో మొక్క వేర్లకు గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేసి సన్న నెర్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్ళీ నీరివ్వాలి.వరిలో జింక్ ధాతు లోపం ఎక్కువగా కనిపిస్తుంది, నివారణకూజింక్సల్ఫేట్మందునులీటర్నీటికికలిపివారంవ్యవధిలోరెం



డుసార్లుపిచికారీచేయాలి.అవసరం మేర యూరియా ని వాడండి, ఒక ఎకరం వరి సాగు చేయడానికి దాదాపు 46 కేజీ ల నత్రజని అవసరం, నత్రజనిని అధికంగా యూరియా రూపంలో అందిస్తాము కాబట్టి 2 బస్తాల యూరియా అవసరం పడుతుంది. పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబట్టి దీనిని 3 లేక 4 దఫాలుగా వాడాలి. నాట్లు వేసేప్పుడు, పిలక దశలో, చిరుపొట్ట దశలో నీరు తీసివేసి బురద పదును మీద చల్లి 24-48 గంటల తర్వాత నీరు పెట్టాలి. విచక్షణ రహితంగా యూరియా వాడితే , చీడ పీడలు సులభంగా చేరతాయి. పైరు ఎక్కువగా పెరిగి పడిపోతుంది.

# గూడెం ఎల్లమ్మ గుడిలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

ముస్తాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని గౌడ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ హాజరై.. సీసీ కెమెరాలను ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో గ్రామాలలో ప్రతి ఒక్కరు దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల దొంగతనాలు అరికట్టవచ్చని తెలిపారు. ఇట్టి సీసీ కెమెరా దాతలు లింగంపల్లి దేవ గౌడ్ ,కోలా పరశురాం గౌడ్ 22000 రూపాయలు ఖర్చు పెట్టుకుని ( 4 )సీసీ కెమెరాలకు ఎల్లమ్మ గుడికి ఇవ్వడం జరిగింది. వారికి శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పరకాల అంజగౌడ్ , మాజీ ఎంపీటీసీ ఎల్లగౌడ్ , మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీపతి గౌడ్ , మాజీ సర్పంచ్ బలరాం గౌడ్ , మాజీ అధ్యక్షులు దేవ గౌడ్ , యాదగిరి గౌడ్ , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పద్మల్ పూరి కాకో బాయి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 దండేపల్లి దండేపల్లి మండలం గుడిరేవు గ్రామపంచాయతీ గోదావరి తీరాన పద్మల్ పూరి కాకో బాయి దేవస్థాన ప్రాంగణంలో నూతన విగ్రహానికి గోదావరి నదిలో ఆదివాసీ సంప్రదాయ పద్ధతులతో పూజలు చేసి, అమ్మవారికి ప్రత్యేక నైవేద్యలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి పాల్గొన్నారు, మరియు ఆలయ కమిటీ చైర్మన్ కుడ్మెత సోము, కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ కుల పెద్దలు,ఆదివాసీ నాయకులు, పెట్లేళ్ళు, పూజారులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన వారికి ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# అంబారిపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట లో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్వామి వారిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కరించడానికి ఫిర్యాదు చేయండి

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 12రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలాలు అన్ని గ్రామాల్లో మీ విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు చేయండి ఉత్తర తెలంగాణలో డిస్ట్రిబ్యూషన్ పవర్ సప్లై కంపెనీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణపరిధిలో గల ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సెస్ బోర్డు పరిధిలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి సేవలోపమున్న పై ఫోరంకు ఫిర్యాదు చేయండి మీ ఫిర్యాదును రాతపూర్వకంగా సర్వీసు ఎలక్షన్ నెంబర్ మీటర్ నెంబరు మరియు మీ యొక్క పూర్తి చిరునామాతో రిజిస్టర్ పోస్టు ద్వారా గాని ఈమెయిల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని కింద తెలిపిన అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. పై ఫిర్యాదుకు ఎలాంటి రుసుము లేదు మీ ఫిర్యాదులు తక్షణము పరిశీలించి అవసరమైతే సంబంధిత అధికారులకు ఫోరం సభ్యులు రాష్ట్రస్థాయి ఎలక్ట్రి క్ డిపార్ట్మెంట్ సిబ్బంది మీ ఇంటి వద్దకు మీ పొలం వద్దకు వచ్చి కావలసిన వివరాలు సేకరించి సంబంధించిన అధికారులతో తక్షణమే సమస్యలు పరిష్కారం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం కన్జ్యూమర్ గ్రీ వెన్సెస్ రేషన్ ఫోరం సి హెచ్ ఆర్ ఎఫ్ -%××% ఫిర్యాదు చేయవచ్చును విద్యుత్ సమస్యల వల్ల గృహస్తులు




వ్యాపారస్తులు ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలు ముఖ్యంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సౌకర్యార్థం కోసం పై ఫోరంలో ఏర్పాటు చేశారు కావున విద్యుత్ సమస్యల మీద ఇబ్బంది పడుతున్న వారందరూ ఈ కింది నెంబర్లకు కాంటాక్ట్ చేయగలరు చైర్పర్సన్ నం. 8333. 92 3841టెక్నికల్ సిబ్బంది8333923842/8333923843ఈమెయిల్:%ఫ్లైజాఱ://2 10.2223.83:9070/జు=ఖీ/ జ్యరతీటజువఎరివ.యంజా

# వైభవంగా పాతదామరాజుపల్లి లో లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



మల్లాపూర్ ఫిబ్రవరి 12 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని పాతదాంరాజ్ పల్లి లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణ మహోత్సవంలో లిటీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావులిపాల్గొన్నారు వీరి వెంట మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ నాయకులు ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,గోపిడి నరేష్,వీలాష్,ఎగ్యారపు నరేష్, ఐలయ్య,గాజుల రంజిత్,మామిడి రాజశేఖర్ రెడ్డి,బైండ్ల శ్రీకాంత్,ప్రశాంత్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సేవ ప్రతి వ్యక్తి బాధ్యత గా భావించాలి

**-ఎన్.ఎస్.ఎస్ ఫౌండేషన్ అనిల్ కుమార్**






(తెలంగాణ పత్రిక) నెల్లికుదు ఫిబ్రవరి 12: సేవ ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించాలని ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్,జాతీయ మీడియ జిల్లా అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ అన్నారు.ఫౌండేషన్, జాతీయ మీడియా 2025 సం.క్యాలెండర్ ను తహసిల్దార్ కోనిచింతల రాజు, ఎస్సై చిర్ర రమేష్ ల తో కలిసి వేరు వేరుగా బుధవారం ఆవిష్కరిం చారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ..ఫౌండేషన్ పేదలకు వృద్ధులకు మానసిక వికలాంగులకుఅన్నదానం,అంధ,పేదవిద్యార్థులకు,క్రీడాకారులకు స్టడీ మెటీరియల్, పుస్తకాల పంపిణీ ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. క్యాన్సర్ పెషెంట్లకు వీల్ చైర్స్,గోవులకు ఆహారం, వృద్ధులకు, పేదలకు దుస్తుల పంపిణీ,పేదలకు నిత్యావసర సరుకుల అందజేత, తలసేమియా పిల్లల కోసం ప్రతి 3నెలలకో సారి రక్తదాన,పేదలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో వరిపల్లి అశోక్,ముంజంపల్లి వినయ్ కుమార్ , వరిపల్లి సంతోష్ పాల్గొన్నారు.

# ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి

**-తెలంగాణ పత్రిక న్యూస్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి పొన్నాల రాజేష్**



భారతీయ బౌద్ధ మహా సభ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాంకిడి కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సంత్ గురు రవిదాస్ మహారాజ్ 648వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ) ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ నిరుపేద కుటుంబంలో జన్మించిన నీతి నియమాలు, దైవభక్తి తో పాటు సమాజంలో అంటరానితనాన్ని దూరం చేయడానికి నిరంతరం కృషి చేశారని, అదేవిధంగా అణగారిన కులాలకు విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పారని అన్నారు. అంతకుముందు బుద్ధవంధనతో కార్యక్రమాన్ని ప్రారంభించి శరణతాయ్ తో ముగించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, మతా సైనిక దళ్ జిల్లా ఇంచార్జ్ దుర్గం సందీప్ ,మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు జయరాం ఉప్రే , బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్ బౌద్ధ సమాజ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, సమతా భారతి ఐక్యవేదిక నాయకులు డోంగ్రి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం పెంటు,రోషన్, అరుణ్, ప్రతాప్,రమేష్, మనోజ్, దుర్గం శ్రీనివాస్, బలవంత్, దుర్గం చింటూ, శ్రీధర్, శ్రీకాంత్, కిరణ్, దుర్గం ప్రశాంత్, దిలాజి, ప్రదీప్, బాబురావు రా, శ్యామ్ రావు,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి



తేదీ 12. 02.2025 –ఆసిఫాబద్(కుమురం భీం జిల్లా)కుమురం భీం జిల్లా జనరల్(ఏరియా)ఆస్పత్రి శానిటేషన్,పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి %ఞూ×ఖజ% జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్
వెంటనే జీతాలు చెల్లించనిచో నిరవధిక సమ్మెకు వెళ్తాం కుమరం భీమ్ జిల్లాలో %ణవీజు% జిల్లా ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ ,పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఈనెల 17వ తేదీ నుంచి విధులు బహిష్కరించి నిరసన చేస్తామని %ఞూ×ఖజ% జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.బుధవారం రోజున హాస్పిటల్ ఇంచార్జి %ూబజూస్% శుభాష్ గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(%ణవీజు%) జిల్లా ఆసుపత్రిలో పని చేస్తున్న సానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ కార్మికుల గత నాలుగు నెలల నుండి చెల్లించడం వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు ఉపవాసాలు ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.జనవరి 20వ తేదీన హాస్పిటల్ సూపర్నెంట్ గారికి వేతనాలు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చామని,ఇప్పటివరకు దాని ఊసే లేదని అన్నారు. కాంట్రాక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన,కాంట్రాక్టర్ గారు బిల్స్ రావడం లేదని చెప్పుతున్నారని, దీంతో కార్మికులు సతమతమవుతూ కుటుంబాన్ని పోషించుకోలేక రోడ్డు మీద పడే అవకాశం ఉందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలను/కాంట్రాక్టర్లను రద్దుచేసి గ్రీన్ ఛానల్ ద్వారా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని,అలాగే గత రెండు సంవత్సరాల నుండి కార్మికుల యొక్క ఈపీఎఫ్,ఈఎస్ఐ పూర్తి వివరాలు తెలియజేయడం లేదని అడిగినప్పుడల్లా రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా కార్మికులకు రావలసిన నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించి వారి యొక్క ఈపీఎఫ్ ఈఎస్ఐ పూర్తి వివరాలుతెలియజేయాలనిలేనిపక్షంలోఈనెల17నుంచిధులుబహిష్కరిoచినిరసనకార్యక్రమాలుచేస్తామనిహెచ్చరించారు.ఈకార్యక్రమంలోసిబ్బదగుణవంతురావ్,మమత,మల్లేష్,మురళి,ప్రేమలత,జ్ఞానేశ్వర్,శ్రీశైలం,కిష్టయ్య, హైమద్, రాజయ్య,తో పాటు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు, ఏఆర్వోలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పిటిసి ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్వోలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్వోలది కీలకపాత్ర ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివరాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు.

# సాగునీటి కాలువను సందర్శించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి ,ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలు అందించాలని తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామం నుండి బొమ్మలరామారం మండలం తిమ్మాపూర్ మధ్య ఉన్నటువంటి కెనాల్ ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం నుండి తుర్కపల్లి మండలానికి కెనాల్ ద్వారా నీళ్లు వచ్చే మార్గం ఉంది కానీ బొమ్మలరామారం మండలానికి నీరు వెళ్లే మార్గం ఉన్న అక్కడ కొన్ని సమస్యలు ఉన్నాయని వాటికి మరమ్మత్తులు చేస్తే నీరు ప్రవహించడం జరుగుతుందని కాలువను సందర్శించినట్లు తెలిపారు .అక్కడ ఉన్న గేట్లు చిన్నగా ఉండడం వలన ఎక్కువ ప్రవాహం లేదని బొమ్మలరామారం మండల రైతులు తెలపగా వారి కోరిక మేరకు వెంటనే కాలువను సందర్శించి మరమ్మత్తులు చేయించి మరికొద్ది రోజుల్లో బొమ్మలరామారం మండలానికి నీరు అందిస్తామని అన్నారు. తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మాపురం, మాదాపురం, గోపాలపురం తో పాటు బొమ్మలరామారం మండలం చీకటిమామిడి, తిమ్మాపురం, ప్యారారం, సోలిపేట, కాజీపేట, మేడిపల్లి, పకీరు గూడెం కూడా గ్రామాలకు మరికొద్ది రోజుల్లో సాగునీరు అందిస్తామని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, మందకృష్ణలకు ఆహ్వానం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణలను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్పల్లి చంద్రం బుధవారం హైదరాబాద్ లో కలిశారు. ఈ సందర్భంగా దర్పల్లి చంద్రం తన కూతురు వివాహానికి హాజరుకావాలని కోరుతూ పెండ్లి పత్రికలను మైనంపల్లి హనుమంతరావు, మందకృష్ణ మాదిగలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకి ఆనంద్, కొమ్ము ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ కాల్స్ వస్తున్నాయా జాగ్రత్త...

**-సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య.**



సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక) ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటూ వస్తున్న ఫేక్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటూ వస్తున్న ఫేక్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ప్రజలకు సూచించారు. అధికారిక వెబ్సైట్లో మాత్రమే చెల్లింపులు చేయాలని కోరారు.

# ఘనంగా వెంకటరావుపేట నరసాపురం హనుమాను జాతర మహోత్సవం





మల్లాపూర్ ఫిబ్రవరి 12 2025 (తెలంగాణ పత్రిక) వెంకటరావుపేట గొర్రెపల్లి మధ్యలో కొలువుతీరిన నరసాపురం శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించారు. ఒకానొక కాలంలో హనుమాన్ స్వామిని దొంగలు ఎత్తుకుపోయి ఇక్కడికి 150 కిలోమీటర్ల దూరంలో తీసుకెళ్తే స్వామి యొక్క ముఖము ఎత్తుకెళ్లిన చోటు వైపే ఉండటం గమనించిన దొంగలు మళ్ళీ పున: స్థానానికి చేర్చారు. రైతులు ఈ ఆలయ దారి మార్గమున వెళ్లేటప్పుడు స్వామిని దర్శించుకోవడం శుభసూచకమని భావిస్తారు పాడిపంటలు పశువులను చల్లగా చూస్తాడని ఈ ఆలయానికి ప్రతీతి. వచ్చిన భక్తులకు అర్చకులు అర్చన చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, భోగ శ్రీనివాస్, మిట్టపల్లి లక్ష్మారెడ్డి, ఎల్లాల కృష్ణారెడ్డి,సార్ల రాజేష్ జోగుల రాజేశం, బాలసాని రాములు మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుల ముఠా కీలక నిందితుడి పట్టివేత

**- రూ,4 లక్షల నగదు, 6 సెల్ పోన్లు స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన కావలి శివుడు,శివ 5/0 భీమయ్య వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం సొంత బావమరిది పొలికిపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ 3/0 శాంతయ్య, తన ఫోన్ నెంబర్: కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అనే ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి నీకు ధధని లోన్ సర్వీసెస్లో లోన్ పొందేందుకు అర్హత సాధించివారు మీకు లోన్ అవసరం ఉందా అని అడగగా, అప్పుడు ఫిర్యాది బామ్మర్ద్ అవసరం ఉంది అని చెప్పాగా, వారు ఫిర్యాది బామ్మర్ది వెంకటేష్ వివరాలు అన్నీ తీసుకుని లోనే మంజూరు అయినది. లోన్ డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ మరియు ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుంది అని చెప్పినారు, వారు చెప్పేది నిజమేనని అతని బావమరిది నమ్మి, అతని బ్యాంక్ అకౌంట్ పనిచేయందున ఫిర్యాది వద్దకు వచ్చి నాకు లోన్ మంజూరు అయింది, అందుకు కొన్ని డబ్బులు కట్టవలసి ఉంది. లోన్ డబ్బులు వచ్చాక నీకు తిరిగి చెల్లిస్తానని చెప్పి, ఫిర్యాది ఎస్బిఐఅకౌంట్ నంబర్: నుంచి తేదీ: 29.11.2024 నాడు మధ్యాహ్నం అందాజ ఒంటిగంట సమయంలో విడతల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు ఫోన్ పే ద్వారా 5250/-, 5000/-, 2250/-, 9435/-, 5000/-, 5200/-, : 32,135/-పంపించినాడు, అయినా గాని నిందితులు ఇంకా డబ్బులు పంపమని ఆడుగుచుండగా ఫిర్యాది కి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా, వారు గుర్తు తెలియని సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియజేయాగా గోపాలపేట పోలీస్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారు , పోలీస్టేషన్లో క్రైమ్ నెంబర్ – 12/2025 యు ఎస్ 318 (4) బిఎన్ఎస్, సెక్షన్ 66 (డి)ఐటీ సెక్షన్ కేసు నమోదు చేశారుసదరు, ధని లోని యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి, షిఖా గోయల్, ఐపీఎస్ డిజిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ ., ఆధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వి. రత్నం వనపర్తి సీఐ, కృష్ణయ్య , గోపాలపేట ఎస్సై నరేష్ , సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి తేదీ 20-1-2025 నాడు 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి ఆత్మహత్యాయత్నం



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి-:12 విచారణనిమిత్తం పోలీసులు తీసుకెళ్లిన వ్యక్తి పురుగుల మందు తాగినట్లు అతని భార్య ఆరోపించింది. బాధితురాలి కథనం ప్రకారం.. బోధన్ మండలం కల్దుర్కికి చెందిన రాజు తన భార్య లక్ష్మితో కలిసి నగరానికి వలస వచ్చాడు. గూపన్పల్లిలోని ఓ డాక్టర్ షెడ్లో దంపతులు ఇద్దరు ఐదేళ్లుగా పని చేస్తున్నారు. అయితే ఇటీవల వీరు తమ బంధువుల పెళ్లికి హాజరయ్యారు. అక్కడ చోరీ జరగడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వీరు పని చేసే షెడ్ వద్దకు వచ్చిన ముగ్గురు రాజును తీసుకెళ్లారు. ఎందుకు తీసుకెళ్తున్నారని అడిగితే విచారణ కోసమని చెప్పారని ఆమె తెలిపారు. కాగా వారు పని చేసే డాక్టర్ ఆమెకు ఫోన్ చేసి రాజు ఆస్పత్రిలో ఉన్నాడని చెప్పారన్నారు. తీరా అక్కడికి వెళ్లాక తన భర్త గడ్డి మందు తాగాడని వైద్యులు చెప్పారని లక్ష్మి వాపోయింది. పోలీసులు తీసుకెళ్లిన వ్యక్తి గడ్డి మందు ఎలా తాగుతాడని ప్రశ్నించింది. తనకు న్యాయం చేయాలని వేడుకుంటోంది. కాగా ప్రస్తుతం రాజు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే సీసీఎస్ పోలీసులు మాత్రం ఈ విషయమై తమక సంబంధం లేదని చెప్పడం ఆస్పతిలోఅడ్మిట్ చేసే సమయంలో ఎలాంటి వివరాలు రాయించకుండా జాగ్రత్త పడడం అనుమానాలకు తావిస్తోంది.

# సాలూరు చెక్ పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి-:12 సాలూర మండలం మహారాష్ట్ర సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకి మృత్యువాత చెందిన విషయం తెలిసింది. మహారాష్ట్ర నుంచి కోళ్లు తెలంగాణ రాష్ట్రంలోకి దిగుమతి కాకుండా పశు సంవర్ధక శాఖ, పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# అంగరంగ వైభవంగాగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర



జగిత్యాల ఫిబ్రవరి 12(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం మాఘ పౌర్ణమి పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.దాతల సహాయంతో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఇటిక్యాల, రేగుంట, రామారావు పల్లె, సాతారం వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఖయ్యూం, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుదేలైన గ్రామాలు

పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ, నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ఉంటే ప్రజలు ఇంత ఇబ్బందులు పడేవారు కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

# ఘనంగా మినీ యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర

**-భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా గద్దెల వద్దకు అమ్మవారి పసుపు కుంకుమ**

**-మండమెలిగే జాతరకు అధిక సంఖ్యలో భక్త జనులు హాజరు**

**-నేడు అమ్మవార్లకు మొక్కులు, ప్రత్యేక పూజలు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12రాజాపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని యాదాద్రి చల్లూరు మినీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఉదయం నుండి రాత్రి వరకు చల్లూరు సమీప ఇబ్రహీంపురం, గౌరాయపల్లి,కాల్వపల్లి, రఘునాథపురం,దత్తాయపల్లి గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం స్థానిక శివాలయం వద్ద బోనాలకు ప్రత్యేక పూజలు చేసి పసుపు కుంకుమతో ఊరేగింపుగా శివసత్తుల శిగాలతో డప్పు చప్పుల మధ్య సమ్మక్క సారలమ్మ గద్దె వద్దకు బయలుదేరారు.బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించగా పూజారులు ఉచింతల భూపాల్,ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు చేశారు.భక్తులు మొక్కులు



సమర్పించుకున్నారు.ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకోసారి వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర మధ్యలో మినీ జాతరను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.నాలుగు రోజుల ఘట్టం బుధవారంతో మొదలైందని వివరించారు.గురువారం రోజు మొక్కులు ప్రత్యేక పూజలు నిలువెత్తు బంగారం సమర్పణ అమ్మవార్లకు భక్తులు నిర్వహించనున్నట్లు చెప్పారు.అధిక సంఖ్యలో చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.తాగునీటి వసతి,పార్కింగ్ ఏర్పాటు గుడారాలు ఇతర వసతులు కల్పించినట్లు వివరించారు.అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.



బుధవారం సార్లమ్మ పండుగ గురువారం సమ్మక్క పండుగ శుక్రవారం మొక్కులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు,భీమగాని బాలనరసయ్య, గణపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్,మునిగడప కనకయ్య, బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు, గునుగుల గోవర్ధన్, దిడిగ రమేష్,మాటూరి శ్రీనివాసులు, ఆర్కాల జనార్దన్ రెడ్డి,ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు.సమ్మక సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# గ్రేడ్ 2 మున్సిపాలిటీగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్

**- ఏడు పంచాయతీల డీనోటిఫైతో తొలగిన అడ్డంకులు..!**

**- త్వరలో వార్డుల పునర్విభజన..!**

**- 30 నుంచి 32 వరకు వార్డులు పెరిగే అవకాశం..!?**

**-ప్రభుత్వ ఉత్తర్వులు రావడమే తరువాయి..!**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానుంది. మల్లన్న సాగర్ ముంపునకు గురైన ఏడు గ్రామపంచాయతీలను పంచాయతీరాజ్ శాఖ డినోటిఫైడ్ చేయడంలో మున్సిపాలిటీ పరిధి పెంపు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెలువడే ఉత్తర్వులే తరువాయి వార్డుల పునర్విభజన, మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు ఇక లాంచనేమే కానుంది. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో మున్సిపాలిటీగా ఏర్పడింది. ప్రజ్ఞాపూర్ ముట్రాజ్ పల్లి, క్యాసారం గ్రామ పంచాయతీలు, రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి, సంగాపూర్, లింగరాజుపేట, గుండన్నపల్లి చిన్న గ్రామాలను కలిపి 18 వార్డులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30 883 మంది ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హోదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు, రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని, పన్నుల భారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 అప్ గ్రేడ్ గా మరే అంశంపై తెలంగాణ పత్రిక పాఠకులకోసం అందిస్తున్న ప్రత్యేక కథనం..గ్రేడ్ 2 మున్సిపాలిటీగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్..! ఏడు పంచాయతీల డీనోటిఫైతో తొలగిన అడ్డంకులు..! త్వరలో వార్డుల పునర్విభజన..!30 నుంచి 32 వరకు వార్డులు పెరిగే అవకాశం..!? ప్రభుత్వ ఉత్తర్వులు రావడమే తరువాయి..!ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ గా మారనుంది. మల్లన్న సాగర్ ముంపుకు గురైన ఏడు గ్రామపంచాయతీలను పంచాయతీరాజ్ శాఖ డీనోటిఫైడ్ చేయడంతో మున్సిపాలిటీ పరిధి పెంపుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అధికారికంగా వెలువడమే తరువాయి వార్డుల పునర్విభజన, మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు ఇక లాంచనమే అవనుంది. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో పురపాలక సంఘంగా ఏర్పడింది. ప్రజ్ఞాపూర్, ముట్రాజుపల్లి, క్యాసారం, గ్రామ పంచాయతీలు రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి, సంగాపూర్, లింగరాజుపేట, గుండన్నపల్లి చిన్న గ్రామాలు కలిపి 18 వార్డులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30, 883 వేల మంది ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హోదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.




మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు, సేవలు అందరూ బాటలోకి రావడమే కాకుండా, రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇది ఇలా ఉంటే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని పన్నుల భారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. అనాడు 08..! ఈనాడు 07.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అంచెలంచలుగా ఎదుగుతూ వస్తుంది నగర పంచాయతీ గా ఉన్న గజ్వేల్ లో ఆనాడు ఎనిమిది గ్రామపంచాయతీలను వినీలం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. తాజాగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుకునూరుపల్లి మండలం ఎర్రవెల్లి, తిప్పారం గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన సింగారం, తొగుట మండలంలోని బ్రాహ్మణ బంజేరుపల్లి, లక్ష్మాపూర్, పల్లె పహాడ్, వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ పంచాయతీలను విలీనం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ గ్రేడ్ 2 మునిసిపాలిటీగా అప్గ్రేడ్ చేసే అవకాశం ఉంది. వార్డుల పునర్విభజన..!?గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో ప్రస్తుతం 30,883 ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. మల్లన్న సాగర్ భూనిర్వాసిత ఏడు గ్రామాలలో గల గ్రామాల పరిధిలో 12 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ఈ క్రమంలో మొత్తంగా చూస్తే విలీన గ్రామాలతో కలుపుకొని మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో 42 వేల పైచిలుకు ఓట్లు పెరిగే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ప్రతి వార్డు పరిధిలో 1400 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే గజ్వేల్ మునిసిపాలిటీ పరిధిలో 10 నుంచి 12 వార్డులు పెరిగే అవకాశం ఉండనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వార్డుల సంఖ్య 30 నుంచి 32 వరకు పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కొందరికి మోదం..!? మరికొందరికి ఖేదం..!?గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హోదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉంది. అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలు, మెరుగైన సౌకర్యాలు సమకూరడంతో పాటు రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇదిలా ఉండగా ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని, పన్నుల భారం పెరిగే అవకాశం ఉందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇప్పటికే అన్ని విధాలుగా సెటిల్ అయిన ప్రజలు ఈ ప్రక్రియకు ఆమోదం తెలుపుతుండగా.. ప్లాట్లు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునేవారు, ఇండ్ల నిర్మాణం చేసుకునేవారు, ఇక్కడ పూర్తిగా సెటిల్ కాకుండా ఉన్నవారు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ఏది ఏమైనా అధిక శాతం ప్రజలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ గ్రేడ్ 2 గా అప్గ్రేడ్ చెందితే అభివృద్ధిలో దూసుకుపోయే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ గా మారనుంది. మల్లన్న సాగర్ ముంపుకు గురైన ఏడు గ్రామపంచాయతీలను పంచాయతీరాజ్ శాఖ డీనోటిఫైడ్ చేయడంతో మున్సిపాలిటీ పరిధి పెంపుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అధికారికంగా వెలువడమే తరువాయి వార్డుల పునర్విభజన, మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు ఇక లాంచనమే అవనుంది. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో పురపాలక సంఘంగా ఏర్పడింది. ప్రజ్ఞాపూర్, ముట్రాజుపల్లి, క్యాసారం, గ్రామ పంచాయతీలు రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి, సంగాపూర్, లింగరాజుపేట, గుండన్నపల్లి చిన్న గ్రామాలు కలిపి 18 వార్డులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30, 883 వేల మంది ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హోదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు, సేవలు అందరూ బాటలోకి రావడమే కాకుండా, రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇది ఇలా ఉంటే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని పన్నుల భారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు.అనాడు 08..! ఈనాడు 07..!గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అంచెలంచలుగా ఎదుగుతూ వస్తుంది నగర పంచాయతీ గా ఉన్న గజ్వేల్ లో ఆనాడు ఎనిమిది గ్రామపంచాయతీలను వినీలం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. తాజాగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుకునూరుపల్లి మండలం ఎర్రవెల్లి, తిప్పారం గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన సింగారం, తొగుట మండలంలోని బ్రాహ్మణ బంజేరుపల్లి, లక్ష్మాపూర్, పల్లె పహాడ్, వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ పంచాయతీలను విలీనం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ గ్రేడ్ 2 మునిసిపాలిటీగా అప్గ్రేడ్ చేసే అవకాశం ఉంది.వార్డుల పునర్విభజన..!?గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో ప్రస్తుతం 30,883 ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. మల్లన్న సాగర్ భూనిర్వాసిత ఏడు గ్రామాలలో గల గ్రామాల పరిధిలో 12 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ఈ క్రమంలో మొత్తంగా చూస్తే విలీన గ్రామాలతో కలుపుకొని మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో 42 వేల పైచిలుకు ఓట్లు పెరిగే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ప్రతి వార్డు పరిధిలో 1400 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే గజ్వేల్ మునిసిపాలిటీ పరిధిలో 10 నుంచి 12 వార్డులు పెరిగే అవకాశం ఉండనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వార్డుల సంఖ్య 30 నుంచి 32 వరకు పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పట్టభద్రులందరు బీజేపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం**

**- బీజేపీ సీనియర్ నాయకులు సదానందగౌడ్**

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక):ప్రశ్నించే గొంతుకలనే పట్టభద్రులు గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకులు సదానందగౌడ్ అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. బుధవారం ఆయన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతూ పట్టభద్రతలను అభ్యర్థిస్తు మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని, వారు ఏ విధంగా పనిచేసారో పట్టభద్రులకు తెలుసునన్నారు. ఎన్నికల్లో మాత్రమే పట్టభద్రుల సమస్యలు మాట్లాడే అభ్యర్థులు గెలిచాక నిరుద్యోగ సమస్య, ఉద్యోగుల సమస్యలపై ఏనాడూ కూడా శాసనమండలిలో ప్రశ్నించిన పాపానికి పోలేదన్నారు. గెలిచే వరకే పట్టభద్రుల సమస్యలపై మాట్లాడి, గెలిచాక పట్టభద్రుల సమస్యలకంటే వాళ్ళ వ్యక్తిగత పనులే ముక్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీల వ్యవహారం ఉంటదని ఆయన విమర్శించారు. ఎన్నికలు అనగానే వచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థులు కావాలా.!? ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించే బీజేపీ బలపరిచిన అభ్యర్థులు కావాలో పట్టభద్రులు బాగా ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల అనగానే ప్యారాచూట్ లీడర్లు అందరు పోటీ చేయడానికి వాలిపోతున్నారని అన్నారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న బీజేపీకి మాత్రమే పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉందని సదానందగౌడ్ అన్నారు. రెండు దశబ్దాలకుపైగా ప్రజాసేవలో ముందుండి అన్ని వర్గాల ఆధారాభిమానాలు సంపాదించిన మల్కా కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలకే పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సదానంద గౌడ్ కోరారు. ఎస్ఆర్ట్రస్ట్ స్థాపించి పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫార్మ్, స్కాలర్షిప్ లు అందించారన్నారు. చిన్న మైల్ అంజిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు విరాళాలు అందించి, లక్షల రూపాయలతో ల్యాబ్స్ ఏర్పాటు చేసారన్నారు. పేద ప్రజలకు దాహార్తి తీర్చడం కోసం పటాన్చెరు లాంటి కాలుష్య ప్రాంతాలలో ఆర్ఓ ప్లాంట్ ను స్థాపించి 24గంటల పాటు మంచి నీరు అందించారన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అంజిరెడ్డి ముందున్నారని అన్నారు. ఆటో డ్రైవర్లకు,



పేద ప్రజలకు ఆరోగ్య బీమా కల్పించారన్నారు. దేశంలో యువత బీజేపీ పార్టీవైపే ఉందన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువత తలుచుకుంటే కానిది ఏది లేదని ఆయన అన్నారు. ఉమ్మడి కరీంనగర్ -నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గంల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యలను గెలిపించవలసిందిగా బీజేపీ సీనియర్ నాయకులు సదానందగౌడ్ పిలుపునిచ్చారు.

## బోయినిపల్లి పి హెచ్ సి తనిఖీ చేసిన వైద్యాధికారులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,12)రాజన్న సిరిసిల్ల బోయినిపల్లి మండలం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, అవుట్ పేషంట్ విభాగం, ల్యాబ్, డెలివరీ రూములను పరిశీలించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100% పురోగతి సాధించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్లు శశి కుమార్, హేమలత ఉన్నారు.

## బయోమాస్ ప్లాంట్ రైతులకు ప్రయోజకరం

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ పత్రిక ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 12 తల్లాడలో మండల కేంద్రంలో కొత్తగూడెం రోడ్ లో గల బయోమాస్ ప్లాంట్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏపీ గుడివాడ ఎమ్మెల్యే రాముతో కలిసి బుధవారం ప్రారంభించిన అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బయోమాస్ ప్లాంట్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, రైతులు ఆదరించి సహకరించి మేలు పొందాలని ఆయన అన్నారు.దీంతో రైతులు తమ పొలాల్లో వేస్ట్ తొలగించేందుకు కూలీలు ఖర్చు తగ్గుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్, నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, గణేష్ రవి సామినేని రామప్పరావు, కటికి కిరణ్, ఆడపా అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : మల్లయ్య యాదవ్



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మిట్టగడుపుల వీరబాబు నాయనమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరైయ్యారు. కొద్ది రోజుల క్రితం వీరబాబు నాయనమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆ కుటుంబానికి అన్ని విధాలుగా టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసనసభ సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోగారు రమేష్, అజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, గడ్డం లక్ష్మీనారాయణ, సోమిరెడ్డి వీరారెడ్డి, నాగిరెడ్డి లింగయ్య పుల్లయ్య మంగయ్య రాంబాబు శ్రీనివాస్ రెడ్డి లచ్చిరెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం




దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన మల్యాల రాజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)రూపాయలు 60.000/- చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూఅనారోగ్యం బారిన పడిన పేదలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిది ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మర శ్రీధర్, బాల్తే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు అర్చకులు

# రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్

### -అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):-చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు సీపీ రంగరాజన్పై దాడి అమానవీయ చర్య అని దాడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్ తీవ్రంగా ఖండించారు.ఇటీవల కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడిన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను బుధవారం ఆయన పరామర్శించారు.అనంతరం బర్రె రాజకుమార్ మాట్లాడుతూ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందని చెప్పారు.ఉన్నతస్థాయి పదవులను వదులుకొని సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని అన్నారు.భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని చెప్పారు.అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి దురదృష్టకరమని అన్నారు.యువతకు,విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న ఆయన దేవాలయాలను,భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారన్నారు.ఈ దాడిని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు.ప్రభుత్వం నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని,ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల జగన్ మోహన్,మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు,జోర్క ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వెల్దుర్తి మండల నిరుపేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ సీఎం రిలీఫ్ ఫండ్ రెండు లక్షల 9 వేల రూపాయల విలువ గల చెక్కులను అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు వెల్దుర్తి మండల పరిధిలోనిఏదులపల్లి గ్రామానికి చెందిన అర్తుల నరసింహులు 33 వేల రూపాయలు, జయమ్మ 27,500 రూపాయలు, మానేపల్లి గ్రామానికి చెందిన గొల్ల అశోక్ 60 వేల రూపాయలు, చేరిలా గ్రామానికి చెందిన పర్వతాలు 28,500 రూపాయలు, దామరంచ గ్రామానికి చెందిన రాములు కు 60 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందని ఆయన అన్నారు ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా ఉంటుందని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎద్దులపల్లి మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, నరసింహారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12 రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు.బుధవారం రోజు తుర్కపల్లి మండలం కేంద్రంలో మండల నాయకులు,కార్యకర్తలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ,నేను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల,గ్రామస్థాయి నాయకులు సమ న్వయంతో ముందుకు సాగాలని సూచించారు.పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు ఇటీవల పలు పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తూ.. పాత, కొత్త అనే తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు, వచ్చిన మార్పుల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,500కె గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యమత్యంగా ఉంటే ప్రజాప్రతినిధులుగా అవుతారని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.



## గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ నాయకుల ప్రచారం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం బీజేపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి అంజి రెడ్డికి మద్దతుగా గోదావరి అంజిరెడ్డి బుధవారం కోర్టు బార్ అసోసియేషన్, ఆర్మీ అకాడమీలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గోదావరి అంజిరెడ్డి వెంట గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి, బీజేపీ నాయకులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో అందరి ఆదరాభిమానాలను అంజిరెడ్డి సంపాదించారని పేర్కొన్నారు. తన వ్యాపారంలో భాగంగా వందల మందికి ఉపాధి కల్పించారని, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం, స్కాలర్షిపులు అందించారని, ప్రభుత్వ బడులు, కళాశాలల్లో మౌలిక వసతుల కోసం విరాళాలు అందించారని తెలిపారు. ఆయా ప్రభుత్వ బడుల్లో, కళాశాలల్లో రూ. 60 లక్షల రూపాయల విలువైన ల్యాబ్స్ సౌకర్యం కల్పించారని,ఎస్ఆర్ ట్రస్ట్ స్థాపించి ఉచిత నీటి వసతి కల్పించారని, చాలా ప్రాంతాల్లో ఆర్ఓ ప్లాంట్లను స్థాపించి 24 గంటలు ఉచితంగా నీటి పంపిణీ చేశారని పేర్కొన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రూ.40 లక్షలకు పైగా నష్ట పరిహారం అందజేశారని, ఆటోడ్రైవర్లకు, పేదలకు ఉచితంగా ఆరోగ్య బీమా సదుపాయం కల్పించారని, సి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు అభ్యర్థించారు శాసనమండలిలో పట్టభద్రుల తరపున మాట్లాడే గొంతుకను నిలబెట్టండని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, నీల చంద్రం, నాయిని సందీప్ కుమార్, తిరుపతి రెడ్డి, మంద వెంకట్, భాస్కర్ రెడ్డి, నరసింహాచారి, కొన్ని రాజశేఖర్ రెడ్డి, గణేష్, కుమార్ గౌడ్, భీం కుమార్, హరి కుమార్, సురేష్, దుబ్బకుంట భక్త మాల, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వేణు,కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని బుదవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 5000/-ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడోద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, నాయకులు పడాల మల్లేశం, నీరుడి కిషోర్, దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓ..లింగ బసవా.! కాపాడు దేవా..ఎమ్మెల్యే మురళి నాయక్



(తెలంగాణ పత్రిక),ఇనుగుర్తి ఫిబ్రవరి 12: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి లో యాదవులఆదాధ్యదైవం లింగమంతుల జాతర బుధవారం యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. యాదవుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డా.భూక్య జాతరకు హాజరై పాల్గొన్నారు.యాదవులు,పార్టీ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకొని పూజలుచేశారు.పజలను,పశు,పక్ష్యాదులను కాపాడుతూ,పాడి పంటలను సమృద్ధిగా ఇవ్వాలని స్వామివారిని కోరుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి కేసముద్రం మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, అల్లం నాగేశ్వర్ రావు,రావుల మల్లేశం గౌడ్,దయాకర్ యాదవులు పాల్గొన్నారు.

## అధికారులను అడ్డుకున్న రైతులు



కొండపాక, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): కొండపాక మండలం దుద్దెడ, జప్తి నాచారం, మర్పడగ, ఖమ్మం పల్లి గ్రామలలో నేషనల్ హైవే కి సంబంధించిన సర్వే పనులను బుధవారం అధికారులు చేపట్టారు. ఇదిలా ఉండగా మండలంలోని జప్తినాచారం గ్రామ రైతులు సర్వేను అడ్డుకున్నారు. అధికారులతో వాగ్వాదానికి దిగి మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సర్వే ఎలా చేస్తారని వారు అధికారులను ప్రశ్నించారు. సర్వే పనులను రైతులు అడ్డుకోవడంతో అధికారులు వినతిరిగి వెళ్ళారు.

## అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్ పట్టివేత




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:- నగరంలోని ఐదోటౌన్ పరిధిలో మొరం అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్. హెచ్. ఓ తెలిపారు. డ్రైవర్ చిన్న కొండయ్య, యజమాని నర్సయ్యపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గతంలో మొరం అక్రమ రవాణా చేసిన పలువురిని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.

## బండారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మరణించడం తో బుధవారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి ని, కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్, బి ఆర్ ఎస్ యువ నాయకులు జయసింహ,ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

# 45 వ వార్డులో గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## ప్రారంభించిన లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ):లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లానాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మరియు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరిక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశి, వెంపటి శభరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య, భావ్ సింగ్, నూక వెంకటేశం గుప్త, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, బొమ్మగాని సైదులు, ముద్ద భిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్టమాలజిస్ట్, బాణాల వీరేంద్ర చారి, సందీప్, కార్తిక్, కళ్యాణ్, వేణు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేస్తా..!

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ..!




ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): నిరుద్యోగులకు అండగా ఉంటానని, గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్ ను అధిక నిధులతో ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే చిన్న చిన్న కంపెనీలకు ప్రోత్సాహాలు అందించి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులలో సబ్జెక్టుల వారిగా మేధావులను గుర్తించి ప్రభుత్వ కోచింగ్ సెంటర్లలో వారికి అవకాశం కలిపిస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి నియామకం అయ్యే ఉద్యోగాలలో ఎలాంటి అవినీతి జరగకుండా చర్యలు చేపడతానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం నిరుద్యోగులు ఏ విధంగా కష్టపడుతున్నారో తనకు తెలుసునని, రెండు పూటలు కూడా సరిగా తినకుండా చదువుతున్నారని, వారికి న్యాయం జరిగే విధంగా తనవంతుగా సహకరిస్తానని అన్నారు. ఈనెల 27న జరిగే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశా నిర్దేశం

## మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్టాస్ మల్లేష్ గౌడ్



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. వచ్చే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రాడ్యుయేట్ అభ్యర్థుల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరించి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షుడు ఏ శ్రీనివాస్ గౌడ్ జిల్లా కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి , మండల అధ్యక్షుడు పడిగే దాసు, మాజీ అధ్యక్షులు చెంది నర్సింలు, వెల్దుర్తి మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు నవీన్, కర్రీ వెంకటేశం, శేఖర్ గౌడ్, బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పలు గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 బుధవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మరియు మల్లారెడ్డిపేట ముచ్చర్ల ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.తనిఖీలలో రికార్డులను జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లోని రికార్డులను పరిశీలించి, వాక్సినేషన్ లో పిల్లలకు అందించే టీకాలు వారి వయసును బట్టి 0–5పిల్లలకు క్రమ పద్ధతిలో, సరియైన రీతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా టీకాలు వేయించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, రికార్డులను పరిశీలించారు లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులు, కుక్క కాటు రేబిస్ వ్యాక్సిన్ ను, పాము కాటు వ్యాక్సిన్ ను అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులకు సూచించినారు. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనం రహదారి లోపాలను, అంబులెన్స్ వచ్చే విధంగా రహదారి మరమ్మత్తుల గురించి మండల ప్రజాపరిషత్ అధికారికి నివేదిక అందించవలసిందిగా వైద్యాధికారికి సూచించారు ఈ కార్యక్రమంలో లింగన్నపేట్ వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సి హెచ్ ఓ రమేష్ ,కార్తీక్ ,మాధవి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన మల్యాల రాజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)రూపాయలు 60.000/– చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూఅనారోగ్యం బారిన పడిన పేదలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిది ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మర శ్రీధర్, బాల్తే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు తాత్కాలికముగా నిలిపివేయడమైనది

## - రైతులు ఎవరు సిసిఐకి పత్తి తీసుకురావద్దు



హుజురాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా జమ్మికుంటసమస్త పత్తి రైతు సోదరులకు తెలుయజేయునది ఏమనగా! తేది 10.02.2025 సోమవారం రోజున ఉదయము నుండి ఆధార్ సర్వర్ డౌన్ ఉండటము వలన సీ.సీ.ఐ (భారాతీయ పత్తి సంస్థ) వారిచే పత్తి కొనుగోలు చేయు సమయములో పత్తి రైతుకు ఆధార్ ప్రామాణికరణ కావడము లేదు.(ఆధార్ అతంటికేషన్) వ్యవసాయ మార్కెట్ యార్డ్ జమ్మికుంట నందు సీ.సీ.ఐ (భారతీయ పత్తి సంస్థ) వారిచే పత్తి కొనుగోళ్ళను తాత్కాలికముగా నిలిపివేయడమైనది. కావున ఇట్టి విషయమును రైతు సోదరులు గమనించి పత్తిని మార్కెట్ యార్డునకు మరియు జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుక రావద్దని విజ్ఞప్తి చేయడమైనది. తిరిగి ఆధార్ సర్వర్ పునరుద్ధరణ అయిన తరువాత ఎప్పుడు పత్తి కొనుగోళ్ళు చేయబడునో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయబడును. ఇట్టి విషయమును రైతు సోదరులు అందరు గమనించి వ్యవసాయ మార్కెట్ కమిటికి సహకరించ వలసినదిగా మార్కెట్ చైర్మన్ తెలపడం జరిగింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## - చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వేణు,కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 5000/–ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడోద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, నాయకులు పడాల మల్లేశం, నీరుడి కిషోర్, దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12 :యాదగిరిగుట్టకు అతి చెరువలో ఉన్న వెంకటాపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామీ వారి ఆలయ ప్రాంగణంలో బుధవారం (పౌర్ణమి) సందర్భంగా హరే రామ హరే కృష్ణ భక్తబృందం ఆధ్వర్యంలో పూణే నుండి వచ్చిన చిలివేరు లక్ష్మి – చక్రపాణి దంపతులు కుటుంబ సమేతంగా 6వ, శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ముందుగా గణపతి పూజ,పుణ్యాహవచనం నవగ్రహ పూజ, లక్ష్మీ నరసింహ స్వామి పూజ నిర్వహించి తర్వాత శ్రీమద్ భగవద్గీత లోని 18 అధ్యాయాలలోని ప్రతి శ్లోకానికి ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా అని మంత్రాన్ని పఠిస్తూ జ్ఞాన మహా యజ్ఞాన్ని నిర్వహించి పూర్ణాహుతితో ముగించారు.హరే రామ హరే కృష్ణ భక్త బృందం చేస్తున్న కార్యక్రమాలను గమనించి, అన్నదానాలు చేయుటకు అవసరమగు వంట పాత్రలను పండిత్ చిలువేరు చక్రపాణి బహుకరించారు.ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ, కార్యదర్శి భోగ నిర్మల, బృంద సభ్యులు సిద్దు,ఇంద్రా రెడ్డి, బాలరాజు,నాగరాజు, రామచంద్రం, కావ్య, కవిత, భారతమ్మ, ఉమ,మాజీ సర్పంచ్ భోగ ఋషి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్,పురోహితులు చెడదీపు కృష్ణ,విష్ణు,పాండు రంగం, బంధుమిత్రులు, భక్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## ఆదివాసి సాంప్రదాయ నుత్యాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు ఆదివాసులు



పినపాక, పిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తోగ్గుడెం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయంఅనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు పాయం మాట్లాడుతూ తోగ్గుడెం లో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని అమ్మ వారులను దర్శించుకోవడం చాలా సంతోషకరమని సమ్మక్క సారలమ్మల దీవెనలు ఈ పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సుఖ సంతోషాలు కలిగి ఉండాలని సమ్మక్క సారలమ్మలను కోరుకున్నానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, తోగ్గుడెం సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు



# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:– బోధన్ మండలంలో తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య అన్నారు. బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రక్రమంలో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లాల బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు జీతాలు, పీఆర్సీ, డిఎలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా, వారి హక్కులను కాలరాశాయన్నారు. అంతేకాకుండా మోడల్ స్కూల్స్ టీచర్స్ కి హెల్త్ కార్డ్ ఇవ్వకుండా, పార్ట్ టైమ్ కాంట్రాక్టు టీచర్స్ కి ప్రతి నెల జీతాలుఇవ్వకుండా, కేజీబీవీ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే సాధారణ సెలవులు, అనారోగ్య సెలవులు, సంపాదిత సెలవులు మంజూరు చేయకుండా, ప్యానల్ గ్రేడ్ హెచ్. ఎం.లకు జీరో సర్వీస్ బదిలీలు పదోన్నతులు కల్పించకుండా గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టుల మంజూరుకు చర్యలు తీసుకోకుండా, జీఓ 317 బాధితులకు న్యాయం చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరిని మనం చూస్తూనే ఉన్నామన్నారు. అలాగే జీతాలు ఇవ్వకుండా, పీఆర్సీలు, డీఏ లు ఇవ్వకుండా టీచర్స్ ని అరిగోసలపాలు చేసిన కేసీఆర్ పాలనను కూడా అనుభవించామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం వల్లనే అనేది సుస్పష్టం అన్నారు. గత పది సంవత్సరాలలో కేంద్రం నుండి తొమ్మిది లక్షల కోట్లు మన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం మోదీ ఖర్చు చేశారని తెలిపారు. కేంద్రం నిధులతో736 కేజీబీవీ స్కూల్స్, 44 కేంద్రీయ విద్యాలయాలు, 9 నవోదయ స్కూల్స్ ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. కొత్తగా మరో 7 నవోదయ విద్యాలయాలు కేటాయించి, వేలాదిమంది టీచర్లకు ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, జిల్లా, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీబి రహిత భారత్ లో
# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

– డిటిసిఓ రవీందర్ రెడ్డి

హుజురాబాద్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీబి ముక్త్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో నిక్షయ్ శివర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో టిబి లక్షణాలు ఉన్నవారికి ఆధునిక యంత్రం ట్రూనాట్ మిషన్ ద్వారా టిబి పరీక్షలు నిర్వహించినారు. అవసరమయిన వారికి ఎక్రే లు కూడా తీసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలలో ఎక్కువగా దుమ్ము, ధూళి, పొగ ఉన్న ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుంది కనుక టిబి వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు చేయించుకోవాలని టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాజి రెడ్డి,వావివాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ కార్తిక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్,మెప్మా ఎడిఎంసీ మానస, పిపిఎం కో ఆర్డినేటర్ అశోక్ ఆరోగ్యశాఖ సిబ్బంది రాధా,నరేందర్ మరియు ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజున నిర్వహించే వృక్షార్చన కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12ఫిబ్రవరి 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌ.శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే వృక్షార్చన కార్యక్రమ పోస్టర్ ను నాయకులతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యేమెచ్చానాగేశ్వరరావుదమ్మపేట(మండలం), తాటిసుబ్బన్నగూడెం (గ్రామం) లోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ గారి పుట్టినరోజున గౌ.రాష్ట్ర మాజీ మంత్రి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త గౌ.రాష్ట్ర మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే వృక్షార్చన కార్యక్రమంలో ప్రతి ఒకరు పాల్గొని 3మొక్కలను నాటి సెల్ఫీలు దిగి 9000365000 నెంబర్ కి వాట్సప్ చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడమే మనం కెసిఆర్ కి ఇచ్చే పుట్టినరోజు కానుకని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,మాజీ ఎంపీటీసీ తూటా నాగమణి,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,శ్రీరాముల చక్రధర్ రావు,పర్వతనేని ప్రభాకర్ రావు,సోడెం గంగరాజు,దొడ్డ శ్రీను,పర్వతనేని అప్పారావు,యార్లగడ్డ శ్రీను,పాకనాటి శ్రీను, కోర్స వెంకటేశ్,వాడపల్లి ఏసు,వాడపల్లి నాని,నాగబాబు, తట్టుకోళ్ల వినోద్,పిట్టల లాలు,హరి కృష్ణ,నాగేశ్వరరావు, గండికోట లక్ష్మయ్య,చరణ్,సతీష్,హరిత సేన నియోజకవర్గ అధ్యక్షులు చపా భాను ప్రకాష్,మరియు 5మండలాల హరిత సేన అధ్యక్షులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్
# జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11: నిజామాబాద్ జిల్లా బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. భారతదేశంలో కోట్ల జనాభాతో ఉన్న బంజారా గిరిజనుల ఆరద్య దైవం సంతు శ్రీ సేవలాల్ మహారాజ్ 256వ జయంతి నాడు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు సెలవదినంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజాభివృద్ధికి చైతన్యానికి బంజారా బిడ్డలకు భక్తి మార్గంలో నడిపించే విధంగా ఆయన సూచించారన్నారు. బంజారాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా బిడ్డలను గుర్తించి సేవలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయ మని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కులాలకు వారిని గుర్తించి మహనీయుల జయంతిలను పండగలను జరుపుకునేటప్పుడు సెలవు దినాలుగా ప్రకటించినట్లే సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజా రా బిడ్డలను సెలవు దినముగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. బంజారా ఉద్యోగులు బంజారా కుటుంబాలు సతి సమేతంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకుంనుటకు కుటుంబ సమేతంగా ఉద్యోగులందరూ బంజారాలు జయంతి నాడు ఉన్నచో పండగ వాతావరణం ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.



## బండ్లగూడ జాగిర్ లో వీధి కుక్కల స్వైర విహారం

### - చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 12,తెలంగాణ పత్రిక..బిఆర్ఎస్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లొ కొన్ని కాలనీలలో దోమల బెడద తీవ్రంగా ఉన్నా వారానికి రెండుసార్లు దోమల నివారణకు కాలనీలలో దోమల మందు పిచికారి చేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ కోరారు. బుధవారం వారానికి రెండు రోజులు ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అయన తెలిపారు. అంతేకాకుండా మలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు. అదేవిధంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మొత్తంలో కుక్కల బెడద విపరీతంగా ఉన్న అధికారులు సమస్యను పరిష్కరించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రతి కాలనీలలో కుక్కల సమస్య తీవ్రంగా వేధిస్తుందని,నడు చుకుంటూ వెళ్తుంటే కుక్కలు వెంట పడుతున్నాయని అన్నారు. అంతేకాకుం డా విద్యార్థులు స్కూలుకు నడుచుకుంటూ వెళ్తుంటే విద్యార్థుల పైకి కుక్కలు దాడి చేస్తున్నాయని, ఈ కాలనీ ఆ కాలనీ అనే తేడా లేకుండా,గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు,మహిళలు, వృద్ధులు,సైకిల్, ద్విచక్ర, వాహనదారులపై వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయని హెచ్చరించారు. రాత్రి వేళల్లో గుంపులు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వచ్చే వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. కుక్కలు కనపడితే చాలు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య తీవ్రతను గమనించి తక్షణమే కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు. కొన్ని కాలనీలలో ఐమాస్ట్ లైట్స్ పనిచేయడం లేదని,అదేవిధంగా వీధిలైట్లు కూడా పనిచేయడం లేదని తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరడమైనదన్నారు. ప్రభుత్వ స్థలాలను,పార్కు స్థలాలను కాపాడాలని కమిషనర్ ను కోరడమైనదన్నారు. మేము ఇచ్చిన కంప్లైంట్ పై కమిషనర్ తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్,బీసీ సంఘం నాయకులు చందు గౌడు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్,చంద్రావు,శాంతి నాయక్,మల్లీశ్వరి,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని స్వాధీనం
# చేసుకున్న టాస్కోర్స్ పోలీసులు..!



చిన్నకోడూరు, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో పంతం లక్ష్మీనారాయణ తన ఇంటిలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుచున్నాడని నమ్మదగిన సమాచారంతో బుధవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నకోడూర్ పోలీసులు వెళ్లి ఇంటిలో తనిఖీలు నిర్వహించగా బీర్లు, విస్కీ బాటిల్ లు, లిక్కర్ బాటిల్ సుమారు మొత్తం 205.45 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో మైలార్ దేవ్ పల్లి నుంచి దుర్గా నగర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణంకు ఆరంఘర్ దగ్గర రెండు ఆర్ యుబిల నిర్మాణానికి గత ప్రభుత్వం 259 కోట్ల కోట్లతో ఈ రెండు పనులు మంజూరు చేసింది. కానీ నిధులు విడుదల చేయలేదు. మైలార్దేవరపల్లి నుంచి దుర్గా నగర్ వరకు ప్రయాణించే వాహనదారులు,మైలార్దేవపల్లి నివాసులు తీవ్ర ట్రాఫిక్ తో ఇక్కట్లు పడుతున్నారని ట్రాఫిక్ సమస్య చాలా జటిలంగా ఉందని,పారచారులు రోడ్డు దాటుట కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని ఉన్న కొద్ది దూరంలోనే ప్రయాణం అర్థగంట సమయం పడుతుందని సమస్య తీవ్రతను తమ దృష్టిలో ఉంచుకొని నిధుల విడుదల



తొందరగా చేయగలరని సీఎంను కోరినట్లు చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించారని త్వరలో నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## విశ్వహిందూ కార్యకర్తలపై క్రిస్టియన్ పాస్టర్లు కంప్లైంట్

### - అన్యమత ప్రచారం చేస్తుండగా అడ్డుకున్నందుకు విశ్వహిందూ పరిషత్ వారిపై దాడి

పినపాక, ఫిబ్రవరి 12(తెలంగాణ పత్రిక ) రాజ్యాంగం ఏ మతాన్ని అయిన వ్యాప్తి చేసుకునే హక్కును మాత్రమే ఇచ్చింది, వేరొక వ్యక్తిని తన మతంలోకి మార్పించే హక్కును కాదు... పినపాక మండలం అమరారం గ్రామంలో క్రైస్తవ మత ప్రచారణ చేస్తుండగా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అడ్డుకున్నారు. పేరు, కులము, కులధృవీకరణ పత్రాలు అన్ని హిందువులవి పెట్టుకోని మేము క్రిస్టియన్ లము అని తిరుగుతున్నారు అని విశ్వహిందూ పరిషత్ కార్యయకర్తలు ప్రశ్నించడం జరిగింది. ఒకవేళ ఇతరుల విశ్వాసాలను కూడా తమ విశ్వాసాల మాదిరే ఆమోదించినట్లయితే మత విశ్వాసాన్ని ప్రచారం చేసుకోవాల్సిన అవసరమేమిటి అని విశ్వహిందూ పరిషత్ అడిగితే వారిపై తగువుకి దిగడం జరిగింది అని అన్నారు. వారిపై ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు అని చెప్పడం జరిగింది. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజకుమార్ ఇరువురి సంఘాలను పిలిచి సామరస్యంతో ఇరువురిని మందలించి ప్రచారాలను చేసుకునేటప్పుడు పై అధికారుల పర్మిషన్ తీసుకొని ప్రచారం చేసుకోవాలి మీ సొంత నిర్ణయములు తీసుకోరాదు



అని వారు అన్నారు. అలా చేసినచో మీ సంఘాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కమిటీ లక్ష్మణ్, బాబ్జి, రామకృష్ణ, శ్రీరామ్, రామారావు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రోహిబిటెడ్ సమస్య కొరకు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని12డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సం గా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్ మరియు పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఈరోజు రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

## మానాన్న కొన్న స్థలాన్ని కొందరూ వ్యక్తులు కబ్జాకు యత్నం :రాచమల్ల దయానంద్




రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక..మానాన్న కొన్న స్థలాన్ని కొందరూ వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని,తమ స్థలంలో గతంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాచమల్ల దయానంద్ అన్నారు. అయితే నను భయభ్రాంతులకు గురి చేసి భూకబ్జాదారులు దానిపై ప్రీకాస్ట్ నిర్మాణం చేస్తున్నారని భూ యజమని రాచమల్ల దయానంద్ ఆరోపించారు. శంషాబాదు మున్సిపాలిటీ పరిధిలోని సంపత్ నగర్ సర్వే నంబర్ 7025/34/2అ కి చెందిన సుమారు 1.27 గుంటల స్థలం కోర్టు కేసుల్లో ఉంది. ఈ స్థలం తమది అంటూ ఇరు వర్గాల మధ్య పోరాటం గత కొంత కాలంగా సాగుతోంది. తాజాగా విజయ్ కుమార్,పంకజ్,రామ్ రెడ్డి,రోహిత్ అనే వ్యక్తులు 1.27 గుంటల స్థలంలో ప్రీకాస్ట్ నిర్మిస్తున్నాడు. ఈ విషయాన్ని గమనించిన భూ యజమాని రాచమల్ల దయానంద్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసుల నుండి ఎలాంటి స్పందన రాలేదని దయానంద్ తెలిపారు. వాస్తవానికి ఈ స్థలానికి సంబంధించిన ఇష్యు కోర్టులో ఉన్నదని,కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో కొందరు భూకబ్జాదారులు పోలీసుల సహకారంతో ప్రికాస్ట్,ఏర్పాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కబ్జాదారులకు పోలీసులు కూడా సహకరిస్తున్నారని రాచమల్ల దయానంద్ ఆరోపించారు. వెంటనే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని రాచమల్ల దయానంద్ కోరారు.

## యువత తాత్కాలిక ఆనందం
# కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు..

### సిద్దిపేట టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక):యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ అన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో బుధవారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరాణా షాపులు, పాన్ షాప్స్, హోటల్స్ ఇతర అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా




సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు విజయ్ కుమార్, రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై ప్రేమ ఉంటే హరీష్ రావు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ.. కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అపనిందలు వేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అదే పది సంవత్సరాలు మీ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రాంతాన్ని పాలించి రైతులను మోసం చేసింది మీరు కాదా, సిరిసిల్లలో బతుకమ్మ చీరల పేరుతో మీ అనుచరులకు కట్టబెట్టింది నిజమా కాదా వెంకటాపూర్ గ్రామంలో చిన్న పాప నీటి సంపులో చనిపోతే అక్కడ ఏం చేశావు అందరికీ తెలుసు దేశ చరిత్రలో బీసీ కుల గణన చేపట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం నుండి మొదలు చేస్తున్నమని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నాడని దీనిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా అధికారంలో ఉండి ఎన్నో పదవులు అనుభవించి పద్మశాలిలకు మీరు చేసింది ఏమీ లేదని బతుకమ్మ చీరలతో ఒక్క చేనేత కార్మికుడైన బాగుపడ్డాడా మేము చేస్తున్న అభివృద్ధిని చూడలేక మాపై ఆరోపణలు చేయడం సరికాదని అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అన్యాయం చేసింది మీరు కాదా రాష్ట్రంలో ప్రజలను దోచుకున్నోళ్ళు ప్రెస్ మీట్ లు పెట్టి రైతులకు అండగా ఉంటామని చెప్పడం దయ్యాల వేదాలు చెప్పినట్టుగా ఉందని అలాగే కేటీఆర్ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో మీ పరిపాలన ఎంత ఘనంగా ఉందో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అనిమీరు అన్యాయం దౌర్జన్యం దోపిడి పాలను చేసింది మర్చిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై అనేక అబండాలువేస్తున్నారని మీలాగా గుట్టలకు పుట్టలకు రైతుబంధు ఇవ్వలేదని అర్హులుగా ఉన్న రైతులకు రైతుబంధు ఇస్తున్నామని, మీ జిల్లెల్ల గ్రామంలో అగ్రికల్చర్ కాలేజీకి 30 ఎకరాల భూమిని రైతులు కోల్పోతే రైతులకు రాణిది ఒక గుంట భూమి కోల్పోలేనిమీ కుటుంబాలకు తల ఎకరం ఏలా వచ్చిందని మీ హయాంలో జరిగిన అవివేకం మాటలతో కాంగ్రెస్ పార్టీపై కే కే మహేందర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే మీ బావతో మాట్లాడి యాసంగి పంటకు నీళ్లు ఇవ్వాలని ఆలోచనలేదు రంగనాయక సాగర్ నుండి ఈ ప్రాంతానికి రావాల్సిన నీళ్ళను పక్క నియోజకవర్గానికి తరలిస్తున్నారు అదే మన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి ఇక్కడి రైతులకు అండగా ఉంటున్నారని తెలియజేశారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మాజీ ఎంపీటీసీ లింగాల భూపతి, డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు మోర లక్ష్మీరాజం బిసి సెల్ అధ్యక్షులు మల్లేశం యాదవ్, నాయకులు జూపల్లి రాజేశ్వరరావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మునిగిలరాజు, గుగ్గిళ్ళ భరత్, అభినయ్, చంద్రారెడ్డి, బండి పరుశురాం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:- చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సౌత్ రూరల్ సీఐ సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అర్సపల్లిలో బుధవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. స్కూటీపై అనుమానాస్పదంగా వెళ్తున్న షేక్ అఫ్తాబ్ ను పోలీసులు పట్టుకున్నారు. అతడి వాహనం తనిఖీ చేయగా అందులో బంగారు ఆభరణాలతో పాటు చోరీలకు ఉపయోగించే వస్తువులు కనిపించాయి. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని తొమ్మిదిన్నర తులాల బంగారు ఆభరణాలు, రెండు వాచ్లు, ఒక సెల్ఫోన్, స్కూటీ, రూ.15వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మూడు ఇళ్లలో చోరీకి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. కేసును ఛేదించిన ఎస్సై వెంకటరావును ఆయన అభినందించారు

# రెండు రోడ్డు మార్గాలను తొలగించాలి

## -ఎమ్మెల్యే రాందాస్ నాయక్




తెలంగాణ పత్రిక ఖమ్మం /వైరా ఫిబ్రవరి 12 :వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో బస్టాండ్ ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు. వైరా బస్టాండ్ రాష్ట్రీయ రహదారి పక్కనే ఉండటంతో బస్టాండ్కు నాలుగు వైపులా దారులు ఉన్నాయి. ఆర్టీసీ అధికారులు తూర్పు రెండు గేట్లు మూసివేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సులో వాహనాలు తిరగటానికి తీవ్ర సౌకర్యంగా ఉందని, స్థానికులు అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్టాండ్ లో ధర్నాలు చేశారు. అయినప్పటికీ దారులు తీయకపోవడంతో స్వయంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుధవారం బస్టాండ్ ని పరిశీలించి ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి మూసివేసిన దారులు తీసివేయాలని, ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు బస్టాండు సౌకర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్లరంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:- నిజామాబాద్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్: వినయ్ ధన్ పాల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్: వినయ్ ధన్ పాల్ మాట్లాడుతు కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా , శారీరక,మానసిన దృఢత్వం కోసం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే విదంగా ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే స్వాతంత్రం వచ్చాక జాతీయవాదం కోసం ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత ఏబీవీపీకి దక్కుతుందన్నారు అలాంటి మహనీయులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాడు కాశ్మీర్ లోని లాల్ చౌక్ లో త్రివర్ణ పథకానికి అవమానం జరిగితే దేశ నలు మూలల నుండి లక్షలాది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి జాతీయ పథకాన్ని ఎగురావేసిన సంఘటనను గుర్తు చేసారు.. జాతీయవాద సిద్ధాంతం కోసం నరహంతక నక్సలైట్ల చేతిలో చనిపోయిన వారిలో మెట్ పల్లి మధుసూదన్ అన్న , జగిత్యాల రామ్ అన్న, గోపన్న, జితేందర్ రెడ్డి లాంటి వీరులు ఎందరో భారత మాత ఒడిలో ఒరిగారని అన్నారు. ప్రపంచ దేశాలకు జ్ఞాన బిక్ష పెట్టిన భారత్, సకల వజ్ర వైడుర్యలు, ఖనిజా సంపద కలిగిన భారత్ దేశ పునర్ వైభవన్నీ తిరిగి తీసుకురావాలనే సంకల్పంతొ వ్యక్తి నిర్మాణం, జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా ఏబీవీపీ సంఘ పనిచేస్తుందన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతులు నిర్వహించడానికే పరిమితం కాకుండా మహనీయులు చూపిన బాటలో వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువతగా ఎదగాలి అన్నారు. అనంతరం వివిధ కళాశాల నుండి ఖేలో భారత్ లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి లావణ్ జీ, ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ , విభాగ్ సంఘటన మంత్రి రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన... రెవెన్యూ చేప..?

## - లక్ష లంచం తీసుకుంటూ సిద్దిపేటలో పట్టుబడ్డ దుబ్బాక ఆర్ఐ లక్ష్మారెడ్డి..!



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలో లక్ష రూపాయల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో దుబ్బాకలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాన్యం నర్సింహారెడ్డి బుధవారం రాత్రి చిక్కారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఈలాంటి తతంగం తరచు జరుగుతూనే ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘటనకు సంబంధించి ఏసిబి అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో 257, 259, 266, 275, 287 సర్వే నెంబర్లలో గల పట్టా భూమిని వారసత్వంగా పేరు మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు నుండి నుండి సదరు ఆర్ఐ రూ. 10 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో లంచం ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్న రెవెన్యూ అధికారులపై అసహనం వ్యక్తం చేయలేక అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించారు. ఎట్టకేలకు బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల బాబు జగ్జీవన్ రామ్ (బిజేఆర్) చౌరస్తాలో డీల్ కుదుర్చుకున్న ప్రకారం లంచం డబ్బులు తీసుకునేందుకు వచ్చిన ఆర్ఐ నర్సింహారెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుడు నర్సింహారెడ్డిని హైదరాబాద్ నాంపల్లి లోని ఏసిబి కోర్టులో హాజరు పరచనున్నట్లు అధికారులు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : దయా అరుణ



ధర్మారం, : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. ఈ మేరకు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లిలో రెండు అంగన్వాడీ కేంద్రాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భిణిలు అనేక జాగ్రతలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆడపిల్లల సంరక్షణ, ఉన్నత విద్య, మహిళల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని అని ఆమె అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సేవలు, పీసీ, పీఎన్డీటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సేవలు, పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, సైబర్ నేరాలపై ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బ్లాండిన, అంగన్వాడీ టీచర్లు బుచ్చమ్మ, కవిత, ఆశ వర్కర్ ఆర్.లలిత, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరానగర్(ఏ) పోచమ్మ దేవి 9వ వార్షికోత్సవం నల్లగుట్ట శివాలయం 24వ శివ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరానగర్(ఏ) పోచమ్మ తల్లి 9వ వార్షికోత్సవం, నల్లగుట్ట శివాలయంలో 24వ శివ మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి, నల్లగుట్ట శివాలయంలో శివాధారణ చేశారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు సుమారు 50 మంది శివ స్వాములు నల్లగుట్ట శివాలయం నుండి శ్రీశైలం వరకు కాలినడకన పాదయాత్రగా వెళ్ళడం చాలా సంతోషంగా ఉందన్నారు. శివస్వాములు 41 రోజులు ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని కాలినడకన శ్రీశైలం బయలుదేరడం మంచి శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ,యాదగిరి, రమేష్,నారాయణ, మహేష్,సుధాకర్, దూదిమెట్ల సోమేష్ యాదవ్, యాదిలాల్,పెంటయ్య, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి,శివ స్వాములు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# పట్టపగలేవృద్ధురాలు మెడలో నుంచి బంగారం లాక్కెళ్ళిన దొంగలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12:కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో గజెల్లి లక్ష్మి అనే వృద్ధురాలు మెడలో నుంచి ఏడు తులాల బంగారు అభరణాలను బుధవారం మధ్యాహ్నం ఇద్దరు మహిళా దొంగలు లాకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు లక్ష్మీ అనే వృద్ధిరాలు ఇంట్లో ఉండగా ఆధార్ కార్డ్ పరిశీలిస్తామని చెప్పి ఇద్దరు మహిళలు మాట్లాడుతూ వెంటనే వృద్ధురాలు మెడలో నుంచి బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి వివరాలు సేకరిస్తున్నారు

# రాయికల్‌లో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు



జగిత్యాలఫిబ్రవరి 12(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణం లో ఎక్సైజ్ శాఖ అధికారులు రెగ్యులర్ చెకప్‌లో భాగంగా పలు బార్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమతులు, నిబంధనల అమలు, అలాగే అక్రమంగా మద్యం నిల్వలు ఉన్నాయా అనే అం శాలను పరిశీలించారు. అధికారులు ఎలాంటి మినహాయింపులకు తావు లేకుండా తనిఖీలు కొనసాగించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికార ప్రతినిధులు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని వారు తెలిపారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):ఈ రోజు రాజీవ్ గాంధీ నగర్, నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్,చిన్నచౌదరి, బద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక.ఫిబ్రవరి 12.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని బుధవారం చందుర్తి మండల కేంద్రంలో మీడియా సమావేశంలో చందుర్తి మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింతకుంట సాగర్ అన్నారు. అలాగే బీసీలను తక్కువ చేసి చూపించే విధంగా కులగణన ఉందని తెలిపారు. ముస్లింలను చేర్చడం ద్వారా నిజమైన బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బీసీలకు 42శాతం రిజ్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని ఎడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సంఘాలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న 10 సెల్ఫోన్ల అప్పగింత



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12:- బోధన్: పట్టణ పోలీస్ స్టేషన్‌పరిధిలో సెల్ఫోన్లు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు పోలీసులు తిరిగి అప్పగించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి అప్పజెప్పినట్లు ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ తెలిపారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఏసిబి వలలో దుబ్బాక ఆర్ఐ నరసింహారెడ్డి..?

- లక్ష రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- నిందితున్ని నాంపల్లి కోర్టుకు తరలింపు - ఏసిబి, డిఎస్పి సుదర్శన్ వెల్లడి





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక): భర్త చనిపోయిన బాధలో బాధితురాలు బాధపడుతూ తన భర్త రాజిరెడ్డికి చెందిన భూమిని తన పేరు మీద పౌతి చేయాలని దుబ్బాక ఆర్ఐ నరసింహారెడ్డిని సంప్రదించింది. దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన తన భర్త రాజిరెడ్డికి చెందిన సర్వేనెంబర్ 257,259,266,275,287లో మూడు ఎకరాల 25 గుంటలను మార్పిడి చేయాలని బాధితురాలు కుంభం సుజాత దుబ్బాక తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న నరసింహారెడ్డిని మార్పిడి చేయాలని కోరగా అతను లక్ష రూపాయలు లంచం అడిగాడు. దానికి బాధితురాలు ఒప్పుకొని ఏసీబిని ఆశ్రయించింది. దీంతో లక్ష రూపాయల ఒప్పుకున్న మహిళ బుధవారం రోజున దుబ్బాక తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకురాగా ఆర్ఐ నరసింహారెడ్డి, ఇక్కడ వద్దు సిద్దిపేటకు రమ్మని వారికి చెప్పడం జరిగింది. ఇట్టి విషయాన్ని బాధితురాలు సుజాత ఏసీబీకి సమాచారం అందించింది. ఆర్ఐ చెప్పిన ప్రకారం బాధితురాలు సిద్దిపేటలోని జగ్జీవన్ రాం చౌరస్తా వద్ద ఒక టీ స్టాల్ పక్కన ఉన్న సానిటరీ షాపులో లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. వెంటనే అవినీతి నిరోధకులు నరసింహారెడ్డిని దుబ్బాక తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఏసీబీ డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ బాధితురాలు ఫిర్యాదు మేరకు లంచం తీసుకుంటున్న దుబ్బాక ఆర్ఐ నరసింహారెడ్డిని రెడ్ హ్యాండ్ గా పట్టుకుని విచారిస్తున్నట్లు వారు తెలిపారు. విచారణ అనంతరం నిందితుణ్ణి నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

# చెత్తకుప్పలు ఇలా.. పారిశుధ్యమెలా?



పెద్దతిప్పసముద్రం :పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోయి పరిశుభ్రత ప్రశ్నార్థకం గా మారింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా తయారై పారిశుధ్యమెరుగునకు పెనుసవాలుగా నిలి చింది. గ్రామాల్లో పడిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి సంపదను సృష్టించే విదానాన్ని 2014-19 సంవత్సరాల మధ్యకా లంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పటిష్టంగా అమలు చేసింది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా పంచా యతీలకు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మాణాలు చేపట్టి వాటి నిర్వహణల కోసం గ్రీన అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిచే పని చేయించాల్సిన బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించింది. అయితే 2019 సంవత్సరంలో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న డంపింగ్ యార్డులను పట్టించుకోక పోవడంతో డంపింగ్ యార్డులు నిర్వీర్యమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెత్తాచెదారంతోపాటు మురుగు కాలువల్లో సైతం చెత్తతో పేరుకుపోయాయి. కాగా గ్రీన అంబా సిడర్లకు జీతాలు చెల్లించకపోవ డంతో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలు నిరుపయోగంగా మారి పోయాయి. మండల కేంద్రమైన పీటీ ఎంలో ఉన్న డంపింగ్ యార్డు ఉన్నా పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోసి చెత్తకు నిప్పు పెడుతుండడంతో కాలు ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అదే విధంగా బూర్లపల్లె గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికి చెత్తను అందులో వేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇకనైనా ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగవుపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయా గ్రామా ల్లో ఉన్న డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకుని చెత్తనుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పెద్దమండ్యం గ్రామ పంచాయతీలో చెత్త సేక రణ వాహనం మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మూలనప డింది. వివరాల్లోకి వెలితే గత వైసీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ భారత పథ కం ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద పెద్దమండ్యం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనం కేటాయించారు. ఆ వాహనాన్ని ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అయితే గత ఒకటన్నర ఏడాది క్రితం ఆ వాహనం మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వాహనాన్ని పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం కదలేదని పరిస్థితి లో ఉంది.

# ఉపాధిహామీ పథకం అంతా సక్రమమే..!



తిరుపతి :జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గత వైకాపా పాలనలో ఇంట్లో ఉన్నా ఎంచక్కా వారి ఖాతాల్లోకి ఉపాధి నిధులు జమయిన దుస్థితి. నేతల ఒత్తిడి తోడు అధికారుల అవినీతితో ప్రజాధనం రూ.కోట్లలో పక్కదారి పట్టింది. సామాజిక తనిఖీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకొనే అధికారులు.. పథకంలో జరిగిన తప్పిదాలు అరకొరగా బయట పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారడం, ప్రజల నుంచి ఫిర్యాదులు అందడం, కూటమి నేతలు గట్టిగా పట్టుబడుతున్న చోటే అవినీతి, అక్రమాలు స్పష్టంగా వెలుగు చూస్తున్నాయి. వారంరోజుల కిందట కేవీబీపురం మండలం కాట్రపల్లి సచివాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో కుమారస్వామి విచారణ చేపట్టారు. వైకాపా మండల కన్వీనర్, వైకాపా ఎంపీపీ స్వగ్రామం కావడంతో ఐదేళ్లలో భారీ అవినీతి చోటుచేసుకుందంటూ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలతోపాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలు, 20 సంవత్సరాల కిందట గ్రామం విడిచిపెట్టి వెళ్లినవారు ఉపాధిహామీ పనులు చేసినట్లు చూపించి ఎంచక్కా నిధులు పక్కదోవ పట్టించారు. ఏడాది కిందట ఇక్కడ సామాజిక తనిఖీలు చేపట్టినా వారికి ఈ అవినీతి బాగోతం కనిపించలేదా అంటూ విచారణకు వెళ్లిన అధికారులను స్థానికులు నిలదీశారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో మరెన్నో..! కేవీబీపురం మండలం ఓళ్లూరు గ్రామంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తున్న లీలావతి అవకతవకులకు పాల్పడినట్లు స్థానిక సర్పంచి సురేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో ఈనెల 7వ తేదీన ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో కుమారస్వామి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి పీడీకి త్వరలో నివేదిక అందజేయనున్నారు. యర్రావారిపాలెంలో డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ అక్రమాలకే పరాకాష్ఠ. 2023-24లో చేసిన పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు వెల్లడి కావడంతో ఏపీవో ఆశారాణి సహా క్షేత్ర సహాయకులు, కార్యాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ ప్రకటించారు. సామాజిక తనిఖీలు.. మమ.. ఉపాధిహామీ పనుల్లో జరిగిన తప్పిదాలపై నిర్వహించే సామాజిక తనిఖీలుమమ అనిపిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో పలుమండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు ఇదే విషయం స్పష్టం చేస్తున్నాయి. స్థానిక వైకాపా నేతల కనుసన్నల్లో నిధులు పక్కదారి పట్టినట్లు నెలరోజులవ్యవధిలో వచ్చిన ఫిర్యాదులే చెబుతున్నాయి. ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవోవంటి అధికారులు సైతం అయిదేళ్లలో వంతపాడినట్లు స్పష్టమవుతోంది. రికవరీలు ఎంత చూపాలో ముందే నిర్దేశించుకోవడం, ఆవెంటనే చెల్లించడం వంటి చర్యలతో పక్కదోవ పట్టించారు. సామాజిక తనిఖీల్లో ఎక్కడఅవినీతి జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పలు మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నివేదికలు ఇంకా అందలేదు. అవినీతి జరిగినట్లు ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.

# ఏనుగుల సంచారంతో భయాందోళన



వంగర: మండలం లోని వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఏనుగుల గుంపు సంచరించింది. ఈ గుంపులో ఆరు ఏనుగుల తో పాటు చిన్న ఏనుగు పిల్ల కూడా ఉంది. ఈ ఏనుగులు ఆయా గ్రామాల్లోని మొక్కజొన్న, వరి, కూరగాయ పంటలను నేలమట్టం చేశాయి. దీంతో ఆయా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగర మండలంలోగల వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే తరలించేలా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు గ్రామాల్లో ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాటిని మండలం నుంచి తక్షణమే తరలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా శ్రీహరిపురం, దేవకివాడ, మద్దువలస, మగ్గూరు, సంగాం, ఓనె అగ్రహారం గ్రామాల్లో కూడా పంటలను నాసనం చేశాయని ప్రస్తుతం ఆ పరిస్థితి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోండ్రు ఆదేశించారు. ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# చెత్త వాహనాల్లోనూ నొక్కుడే?

భీమవరం:పట్టణాల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న వాహనాలు మున్సిపాలిటీవి కావు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఏజన్సీ ద్వారా వాహనాలు కేటాయించింది. మున్సిపాలిటీలకు వాహ నాలతో సంబంధం లేదు. ప్రతినెలా ఏజన్సీకి వాయిదా రూపంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఈ విధానాన్ని అమలు చేశారు. అవే వాహనాలు ఇప్పటికీ మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నారు. గతంలో ప్రజా?ధనాన్ని దుర్వినియోగం చేశారు. చెత్త పన్ను వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసేవారు. అక్కడ నుంచి నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోయేవి. ప్రభుత్వమే ఏజన్సీకి సొమ్ములు చెల్లించేది. ఇలా ప్రతినెలా వాయిదాలు చెల్లించేలా ఏజన్సీతో గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని వెనుక పెద్ద కుంభ కోణమే జరిగిందంటూ ఇప్పుడు కూటమి నేతలు అనుమాని స్తున్నారు. లేదంటే త క్కువ ఖరీదుతో లభ్యమయ్యే వాహనాలకు పెద్ద మొత్తంలో ప్రతినెలా వాయిదాలు చెల్లించడమేమిటని కూటమి ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చెత్తపన్ను వసూళ్లను నిలిపివేసింది. దాంతో వాయిదాలు మొత్తం మున్సి పాలిటీలే చెల్లించే పరిస్థితి నెలకొంది. ప్రతినెలా లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడచిన ఆరు నెలల నుంచి బకాయిలు పేరుకు పోయాయి. భీమవరం మున్సిపాలిటీలోనే రూ. 1.20 కోట్లు బకాయి పడ్డారు.

అంత పెద్దమొత్తంలో చెల్లించేందుకు మున్సి పాలిటీ వద్ద నిధులు లేవు. ఎలా చెల్లిస్తామంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. భీమవరం పురపాలక సంఘమే ఇలా ఆలోచిస్తోందంటే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది.

# గ్రామ పంచాయతీలకు జవసత్వాలు



అమలాపురం :గ్రామ పంచాయతీల అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి, నిధులను దారి మళ్లించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయించనుండటంతో జవసత్వాలు రానున్నాయి. పంచాయతీల్లో తాగునీటి వనరులకు సంబంధించిన పథకాలు, చెరువులు, పైపులైన్లు, కుళాయిలు ఎక్కడెక్కడ ఎన్ని, ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలన, జియో ట్యాగింగ్ ఇప్పటికే మొదలైంది. గ్రామాల్లో వివిధ రకాల కొళాయి కనెక్షన్లపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ నెల 12 వరకు పల్స్ సర్వే నిర్వహించనున్నారు. నీటి నాణ్యత, పరిశుభ్రత, భూగర్భ జలాలు, నీటి వనరులను పరిశీలించి లబ్ధిదారు పేరిట యాప్‌లో నమోదు చేస్తారు. పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తొమ్మిది అంశాల్లో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. మురుగు కాలువల నిర్వహణ, చెత్త, వ్యర్థాల నిర్మూలన, మురుగు గుంతల పూడ్చివేత, రహదారుల వెంట గడ్డి, తుప్పల తొలగింపు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ వంటివి చేపడతారు. ఎస్‌బీఎం నిధుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన ట్రాక్టర్లు, రిక్షాలు, డస్ట్ బ్లోయర్లు, హైప్రెజర్ క్లీనర్లు, బుష్ కట్టర్లు, ఇన్‌సినరేటర్లు, చెత్త డబ్బాలు ఉన్నాయా, ఏవిధంగా వినియోగిస్తున్నారనే సమాచారం సేకరిస్తారు. ముగ్గు, బ్లీచింగ్ నిల్వలు, వినియోగంపైనా వివరాలు తీసుకుంటారు. ఏదైనా సామగ్రి కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలపైనా ఆరా తీస్తారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తారు. తడి పొడి చెత్తను వేరుచేసేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమిస్తారు. వీరికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు విడుదల చేస్తారు. వెక్టరు బోరన్ యాప్ ద్వారా వ్యాధులకు కారణమైన వాటిపై సర్వే నిర్వహిస్తారు. మురుగు, చెత్తకుప్పలున్న ప్రాంతాలను ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతి శుక్రవారం డ్రైడే రోజు కార్యక్రమం చేపడతారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం డ్రెయిన్లు, తాగునీటి సరఫరాకు వెచ్చించాలి. గతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ట్రెజరీకి వచ్చేవి. ఇప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేస్తే పంచాయతీలకు బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు ప్లాను (జీపీడీపీ) ప్రకారం నిధులు వెచ్చించాలి. అక్టోబరు 2వ తేదీ నాటికి ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తాం. అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి, మిగిలిన వాటితో వర్మీకంపోస్టు తయారు చేస్తాం.

# ధాన్యంలో దళారుల దందా?



తడ:ఒకప్పుడు నెల్లూరు మొలగొలుకులు ఫేమస్. ఆరు నెలల పాటు రైతు శ్రమించి దిగుబడి చేసే ధాన్యం రకమది. దీనిపై అన్నివర్గాల వారు మక్కువ చూపేవారు. తర్వాత సన్నరకాలకు గిరాకి వచ్చింది. అందులో ముఖ్యమైంది బీపీటీ 5224 (బాపట్ల జిలకర) ధాన్యం. ఈ పంట కేవలం 90 రోజుల నుంచి వంద రోజుల్లోపు రైతు చేతికి వస్తుంది. తినేందుకు తియ్యగా.. తృప్తిగా అనిపించే రకం ధాన్యం. ప్రస్తుతం ఈ రకం ధాన్యం ధర పుట్టి రూ.26,450. ఈ రకానికి మార్కెట్లో గిరాకి ఏర్పడింది. ఇటీవల బీపీటీలను పోలిన ఎన్ఎల్ఆర్ 3449 (నెల్లూరు జిలకర) రకం ధాన్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ధాన్యం 80 రోజుల్లోనే చేతికొస్తుంది. పైగా ఎటువంటి తెగుళ్లకు ఆస్కారం లేకుండా రైతు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుంది. నాణ్యత అంతంత మాత్రమే. రుచి ఉండక పోవడంతో ఎవరూ ఇష్టపడడం లేదు. ధరల్లో సైతం భారీ వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 5224 పుట్టి ధర రూ.14,950గా ఉంది. అంటే బీపీటీ రకాలకు, ఎన్ఎల్ఆర్ 5224 రకం ధాన్యానికి మధ్య వ్యత్యాసం సుమారు రూ.11,500గా ఉంది. ఇదే దళారులకు, మిల్లర్లకు అవకాశంగా మారింది. బీపీటీ, ఎన్ఎల్ఆర్ రకాలు చూసేందుకు ఒకేలా ఉంటాయి. రైతులకు, మిల్లర్లకు తప్ప అందులో వ్యత్యాసం గుర్తించడం కష్టం. దీనికితోడు ఈ రెండు రకాల ధాన్యాలను ఆడించి బియ్యం చేస్తే ఇక ఎవ్వరూ కనిపెట్టలేరు. ఇదే దళారులకు అనుకూలమైంది. రైతుల నుంచి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసే దళారులు, మిల్లర్లు కొన్ని ప్రదేశాల్లో ఈ రెండు రకాల ధాన్యాలను కలబోస్తారు. మూడు వంతుల బీజీటీ రకం ధాన్యంలో ఓ వంతు ఎన్ఎల్ఆర్ రకాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఎన్ఎల్ఆర్ రకానికి కూడా బీపీటీ ధాన్యం ధరనే దళారులు వసూలు చేస్తున్నారు. ఈ దందా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో భారీ ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

# సహకార సంఘాలకు బకాయిల భారం!




గుంటూరు: గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీ ఎంఎస్), ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్) సేకరిం చాయి. అయితే వైకాపా ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఆయా ఏజెన్సీలకు కమీషన్ చెల్లించకుండా బకాయి పెట్టింది. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి రెండూ రైతుల సంక్షేమ కోసం పనిచేసే సంస్థలు కావడంతో బకాయిలు ఆ సంస్థలకు భారంగా మారాయి.

# నగరపాలక అధికారులపై 'విజిలెన్స్'!




తిరుపతి, : తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ మంత్రి నారాయణ ఆదేశించారు. ఆమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి విభాగపు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజాదర్బార్ (ఆర్టీజీ)లో భాగంగా మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. ఈక్రమంలో మంత్రి నారాయణకు తిరుపతి కార్పొరేషన్లోని అవినీతి అధికారుల గుట్టు విప్పాలని మంత్రి లోకేశ్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నారాయణ నిర్ణయం తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో గుబులు పట్టుకుంది. తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవల్‌పమెట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. రూ.4వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్టు అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో తుడా వేయాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పక్కా ప్రణాళికతో తెరపైకి తీసుకొచ్చి స్థలాలు కోల్పోయిన వారి పేర్లతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. అగ్రికల్చర్, రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధి పొందారు.

వైసీపీ నేతల జేబుల్లోకి దాదాపు రూ.400 కోట్ల వరకు వెళ్లినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగంలో ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలూ ఉన్నాయి. ఇక గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన అధికారులపై కూడా విచారణ జరగనున్నట్టు తెలుస్తోంది.